# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

*Hundred and Thirteenth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 17th July, 1968.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### REMOVAL OF RAILINGS FROM HUSSAINSAGAR

2726—

*5637 Q.—Sri Ahmed Hussain (Sitarambagh) :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether it is a fact that hundreds of tonnes of railing removed from Hussainsagar tank has disappeared from Himayatsagar;

(b) the reasons for transferring of the said railing from Hussain sagar to Himayatsagar •

(c) whether the police has been informed regarding the disappearance of the railing ; and

(d) whether the police have recovered that railing ?

The Minister for Communications (Sri J. V. Narasinga Rao):— (a) 23 Nos. (115 running feet) of cast iron railings weighing about 1 tonne 3 Cwt;, out of 42 Nos. (240 running feet) were stolen from Himayatsagar :

(b) The cast iron railings which were removed while lowering the crest of the surplus weir of the Hussainsagar tank were shifted to Himayatsagar for fencing the security room on the tank bund for protection of the sluice valves,

(c) Yes, Sir.

(d) No, Sir. But the entire cost has been recovered from the Watchman.

శ్రీ అహ్మద్ హుస్సేన్:—దొరికిన వాళ్ళమీద కేసు పెట్టారండి ?

శ్రీ జె. వి. నరసింగరావు :—Watchman దగ్గర recover చేశామండి. Police వారు detect చేయలేక పోయినారు. అయినా watchman యొక్క responsibility గనుక ఆ cost అతని దగ్గర collect చేశారు.

శ్రీ అహ్మద్ హుస్సేన్ :—Collect చేశారు. వాస్తవమే. కాని వా: మీద కేసు పెట్టి వారిని suspend చేశారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—లేదండి.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—వాచ్ మన్ దగ్గర recover చేశాము అన్నారు. దాని cost ఎంత? అతని జీతం ఎంత? అతని దగ్గర ఎంత recover చేశారు? అట్లా recover చేసే దానికి ప్రభుత్వానికి ఏమైనా ఆధారాలు దొరికినవా?

శ్రీ జె. వి. నరసింగరావు :—దాని cost 115 రూపాయలండి. Watchman custody లో వుండగా పోయింది గనుక అతని దగ్గర recover చేశారు. పోలీసులు యింత వరకు ఏమీ చర్య తీసుకోలేదు. గనుక మేము immediate గా చేయగలిగింది అదే. చేశాం.

Sri D. Venkatesham :—What is the total loss, Sir ?

శ్రీ జె. వి. నరసింగరావు :—Total loss Rs 115 అది అతని దగ్గర recover చేశాం.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—115 రూపాయలు loss అన్నారు. అది watchman దగ్గర recover చేశామన్నారు. అంటె ప్రభుత్వ దృష్టిలో ఆ వాచ్ మన్ నేరస్తుడనా? అతని నేరం ఋజువు అయిందా?

శ్రీ జె. వి. నరసింగరావు :—అతని కస్టడీలో వున్నప్పుడు ఎవరో దొంగతనం చేశారు. పోలీసులు నేరస్తులను పట్టుకోలేక పోయినారు. Watchman యొక్క responsibility గనుక వాచ్ మన్ దగ్గర recover చేశాము.

### Development of Machilipatnam Port

2727—

*6408 Q.—Sri B. Niranjana Rao (Malleswaram) :—Will the hon. Minister for Communications be pleased te state :

(a) whether it is a fact that the experts committee appointed on the Development of Machilipatnam Port, submitted a report to the Government ; and

(b) the steps taken by the Government to raise funds to implement the suggestions of the Committee ?

Sri J. V. Narasinga Rgo :—(a) Yes; Sir.

(b) The Government of India have been requested to release a sum of Rs. 125 lakhs (as additional assistance over and above the State Plan) in three equal instalments for the immediate execution of the scheme for the development of Machilipatnam Port as recommended by the Expert Committee. Their reply is awaited. Further in the Second Conference inor Ports held at Mysore on 26-6-1968, need for the immediate allotment of funds was stressed.

శ్రీ బి. నిరంజనరావు :—ప్రతి మంత్రిగారు కూడా మా బందరు వచ్చినప్పుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. కనీసం ఈ మంత్రిగారి హయాంలోనైనా యిది పూర్తి చేస్తే మా బందరు పట్టణానికి నరసింగపురం అని పేరు మార్చుకుంటాం అది పూర్తి చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—అంత దయ అక్కర లేదండి. ఇచ్చే సహకారం యిస్తే చాలు. అక్కడ boats లేవు. Clearing agents కూడా Government of India లో చేసిన agreement ప్రకారం కూడా వారు పని చేయలేము కనుకనే ఈ సంవత్సరము కొంత fertiser అయినా ఆ రేవు మార్గంలో తీసుక రావాలని ప్రయత్నం చేసినా అది సాగలేదు. సభ్యులు సహకరిస్తే ఏదైనా పని చేయగలుతాము.

డాక్టర్ టి.వి యస్. చలపతిరావు (విజయవాడ, ఈస్ట్) :—అది మత్స్యపురం కానివ్వండి నరసింగాపురం కానివ్వండి. ఏమైనప్పటికినీ రెండో ప్రణాళికలోను, మొదటి ప్రణాళికలోనూ గూడా దానికి కేటాయించిన డబ్బుఖర్చు చేయలేక పోయినాము. ఎ. సి. సుబ్బారెడ్డిగారుండగా Russian dredger వచ్చింది. కాకినాడలో assemble అయివస్తున్నది అన్నారు. అది వచ్చిందా? Dredger పని ప్రారంభించారా? ఏ స్టేజిలో వుంది? డబ్బు మాట అలాయుంచి ఇంతవరకు చేసిన పని ఏమిటి.

శ్రీ జె. వి. నరసింగరావు :—బహుశః వారు అసెంబ్లీలో లేరనుకుంటాను. మూడో ప్రణాళికలో 42 లక్షలు కేటాయిస్తే 5 లక్షలు ఖర్చు పెట్టబడింది. ఇప్పుడు కూడా Expert Committee వారు రిపోర్టు యిచ్చారు. 125 లక్షలు ఖర్చు పెట్టితే తప్ప మచిలీపట్నం రేవు అభివృద్ధి చేసే అవకాశం లేదని చెప్పారు. ఆ డబ్బు గురించే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ టి. నాగేశ్వరరావు ( మంగళగిరి ); —Expert Committee అంటే బహుశా Srinivasan Committee అనుకుంటాను. ఆ Expert Committee ఒక్క మచిలీపట్నం development వరకేనా, లేక Kakinada విషయం కూడా వుందా ? అది చేసిన recommendations ఏమిటి ? వాటిని Table మీద పెట్టిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—మచిలీపట్నం post వరకే వారు report చేశారు. వారు చాలా పనులు చేయాలని చెప్పారు. కావాలంటే వారు చేసిన main recommendations Table మీద పెట్టిస్తాను.

శ్రీ బి. నిరంజనరావు :—వారు సహకారం కావాలన్నారు. ఆ సహకారం ఏమిటో చెప్పితే తప్పక చేస్తాం? అది ఏమిటో సెలవిస్తారా?

శ్రీ జె, వి, నరసింగరావు :—Boats కావాలి. అక్కడ వుండే clearing agents Government of India తో చేసిన అగ్రిమెంటును పాటించాలి.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—మంత్రిగారు నేను అసెంబ్లీలో లేనని సెలవిచ్చారు. కాని నేను 62 అసెంబ్లీలో వున్నాను. అప్పుడు వారు మంత్రిగా లేరు. ఏ. సి. సుబ్బారెడ్డిగారు వున్నారు. నేను ఇచ్చిన call attention మీద వారు ఏమి చెప్పారంటే Russian dredger వచ్చింది; అది కాకినాడలో assemble అవుతుంది. Assemble కాగానే బందరు చేరుస్తాము అని చెప్పారు. డబ్బు ఖర్చు కావడం, కాకపోవడము అట్లా వుంచి వారు assurance ఇచ్చిన తరువాత ఇంతవరకు జరిగిన పని ఏమిటి ? అసలు dredger బందరు చేరిందా ? ఏమైనా పూడిక తీసిందా? రోడ్లు పడ్డాయా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—చాలా పని జరిగింది. ఇంతవరకు రు. 18.84 లక్షలు ఖర్చుపెట్టారు.

PURCHASE OF CONCRETE MIXERS BY C. E. (R&B)

2728—

*6287Q.—Sarvasri R. Mahananda (Darsi) :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether the Chief Engineer (R & B) purchased 12 concrete mixers from a Private firm at Bombay, in January, 1965; if so, whether this firm is on rate contract with the Government ; if not. why this was placed with that firm ;

(b) what is the difference in the rates of the rate contract and the private firms ; and

(c) who is responsible for this ?

Sri J. V. Narasinga Rao :—(a) Yes, Sir, 112 Concrete Mixers were purchased from M/S Millers Timber & Trading Ce., Ltd., Bombay which is a rate contract firm.

(b) The difference in the rates of the rate contract rate and the Private firm is Rs. 131-80 Paise per concrete mixer which was subsequently recovered from the firm.

(c) Does not arise.

శ్రీ ఆర్. మహానంద :—ముందుగా హెచ్చుగా ఇవ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఆ period కు ఆ rate contract lapse అయిపోయింది. Renew కాకముందు వారు ఎక్కువ quote చేసినారు. అంతా ఆ rate చొప్పున కొంటూవుంటే Roads and Buildings శాఖ వారు కూడా అదే చొప్పున order ఇచ్చారు. తరువాత ఇది తెలియగానే తాత్కాలికంగా మార్చిన rate contract ప్రకారం డబ్బులు అయినా కాకున్నా refund చేయాలని అడగడం వల్ల refund కూడా యిచ్చారు.

శ్రీ ఆర్. మహానంద :—Rate contract lapse అయినప్పుడు why should the order be placed on that firm ?

Sri J. V. Narsinga Rao :— It was a rate contract firm, but again it took some time and there was a gap. We recover the loss from them.

IMPROVEMENT OF DRY IRRIGATION

2729—

*6315 Q.—Sri P.O. Satyanarayana Raju (Yemmiganur):—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that the France Government has come with a proposal to improve the Dry Irrigation in famine affected areas in our State ; and

(b) if so, whether the Details of the same will be placed on the Table of the House ?

The Minister for Irrigation, (Sri S. Siddha Reddy) :—(a) Yes, Sir.

(b) The details of the proposed project are awaited from the French Government.

Sri P. O. Satyanarayana Raju :—When can we expect committee report, Sir ?

Sri S. Sidda Reddy :—The Expert Committee has submitted its report to the French Government and as soon as it is received it will be placed on the Table.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :—French Government కు ఎప్పుడు వ్రాశారు ? Reminder ఇచ్చి persue చేస్తున్నారా ? చేస్తే ఏ విధంగా persue చేస్తున్నారు ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—మనం వ్రాసే ప్రశ్న ఉదయించదు. వారి experts వచ్చారు. Examine చేశారు. Report ఇచ్చారు. ఆ report ఇక్కడకు వస్తే అప్పుడు ఆలోచించవచ్చు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :— Nature of improvement ఏమిటి ? వాళ్లు ఏ విధంగా ఈ famine affected areas ను develop చేయాలని ఉద్దేశ్యపడ్డారు ? ఆ భోగట్టా తెలియజేస్తారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—Dry farming కు అనంతపురం జిల్లాలో famine affected area లో ఒక పద్ధతి ఆలోచిస్తే మంచిదని—వారికి African countries లో కొంత అనుభవం వుందట. దాన్ని ఇక్కడకూడా చేస్తే బాగుంటుందని ఆలోచన వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— Sprinkling irrigation జరుపుతారా ? Farming అంటున్నారు. అక్కడ నీళ్లు లేవు. నీళ్లు గొట్టాలతో తీసుకవచ్చి sprinkling పద్ధతి ఇజ్రాయిల్ దేశంలో జరుగుతుంది ఇది. అట్లా చేస్తారా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—ఇజ్రాయిల్ సంగతి తెలియదు. వారు Africa లో dry farming experiment చేసారట. ఆ వివరాలు అంతగా నా దగ్గర లేవు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— ఈ experts ఆ ప్రాంతాలు వెళ్ళి పరిస్థితులు పరిశీలన చేసినప్పుడు మన అధికారులు ఎవరైనా వెంట ఉన్నారా ? ఉంటే వారి ఆలోచనకు అనుగుణ్యంగా అక్కడ జరిగిన విషయాలను మన అధికారులు మన ప్రభుత్వానికి ఏదైనా నివేదిక యిచ్చారా ? అలాంటిది ఏదైనా యిస్తే దాని వివరాలను గురించి మన ప్రభుత్వం ఏమైనా చెప్పగలదా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— నాకు ఆ విషయం అంతగా తెలియదు. చెప్పలేను. కాని మన అధికారులు కొంతమంది ఉన్నారు. General గా cotton, groundnut irrigation. వాటిని గురించి ప్రయత్నం చేయాలని ఆలోచన చేస్తున్నారు అని ఉన్నది.

శ్రీ సి. వి. కె. రావు :— ప్రపంచంలో అన్ని ప్రభుత్వాలను విడిచిపెట్టి ఫ్రెంచి ప్రభుత్వం సహాయం కోరుతున్నాము మనం. కోరవచ్చు అనుకోండి. డిగాల్‌కు మన బ్రహ్మానందరెడ్డి గారికి ఏమైనా బంధుత్వం ఉన్నదా ?

శ్రీ ఎస్. సిదారెడి :— దీనిలో వారికి అనుభవం ఉన్నది.

శ్రీ డి. వెంకటేశం :—Expert Committees మామూలుగా రావడంతోనే అనంతపూర్ జిల్లాకు గవర్నమెంటు direction చేసే పోతారా ? లేకపోతే వాళ్ళు స్వతహాగా అనంతపూర్ మాత్రమే చూస్తారా? ఎందుకంటే మన State లో యింతకంటె worst places ఎక్కువగా ఉన్నాయి. అక్కడ కూడ ప్రభుత్వ పర్యవేక్షణ క్రింద tour చేస్తారా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— Famine affected area అన్నాము. అన్నిటికన్న ఎక్కువగా affect అయ్యేది అనంతపూర్ జిల్లా కాబట్టి సాధారణంగా ఆలోచనముందు దానికే పోతుంది.

Sri D. Venkatesam :— Is that the opinion of the Government you say?

(No answer)

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—Expert team వారు ఎప్పుడువచ్చారు? వారు ఎన్ని మాసములు యిక్కడ పర్యటన చేశారు ? కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఎప్పుడు వెళ్ళిందో తెలవివ్వగలరా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— First week of May, 1968 లో వచ్చారు ? 5th June నుంచి 10th June 1968 వరకు అక్కడ study చేశారు. వారు French Government కు report యిచ్చారు. మనకు యివ్వలేదు.

శ్రీ వి. సి. కేశవరావు (సంతమాగులపాడు) :— మన ఆఫీసర్స్ కూడ ఈ expert committee లో ఉన్నట్లు చెప్పారు మంత్రిగారు. వారు ఊరికే site seeing కు వెళ్ళారా ? లేక సేకరించిన దానిని గురించి report చేయడానికి వెళ్ళారా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— ఆ కమిటీలో లేరు. వాళ్ళకు తోడుగా అవసరం వస్తే ఏదైన information యివ్వడానికి, సహాయం చేయడానికి పోయారు తప్ప వాళ్ళలో భాగంగా members గా లేరు.

శ్రీ జి. శివయ్య (పుట్టూరు) :— ఇటువంటి committees వచ్చినప్పుడు చిత్తూరు కూడా famine affected area అని దృష్టిలో పెట్టుకొని అక్కడికి కూడ యికమీద పంపుతారా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— చిత్తూరుకు అవసరమైన కార్యక్రమంవస్తే తప్పకుండా ఆలోచనలో ఉంచుకుంటాము.

శ్రీ బి. నిరంజనరావు :— ఇప్పుడు dry irrigation కూడ minor irrigation క్రిందకు వస్తుందా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :— Minor irrigation అంటే 15 లక్షల రూపాయలు ఖర్చుపెడితే అయ్యే కార్యక్రమం. ఇది ఎన్ని లక్షలు అవుతుందో, ఎన్నికోట్లు అవుతుందో తెలియదు.

## EXPORTS FROM THE STATE

2730—

*6063 Q. Sri S. Vemayya :—Will the hon. Minister for Planning and Law be pleased to state :

(a) the names of the Commodities exported from our State during 1967-68 ;

(b) its value in rupees; and

(c) whether it was increased or decreased when compared to the previous year;

The Minister for Planning and Law (Sri K.V. Narayan Reddy):- (a) (b) and (c):—The particulars are furnished in the statement placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

Vide Answer to Clauses (a) (b) and (c) of L. A. Q. No. 6063.
[ *2730 ]

(a) The following are the important commodities exported from the State during 1957-68:

1. Tobacco.
2. Solvent extracted cakes (Groundnut & Cotton
3. Deoiled Rice Bran.
4 Chillies.
5. Turmeric.
6. Palm Fibre.
7. Mica.
8. Polished Granite.
9. Handloom fabrics (Cotton & Silk)
10. Leather.
11. Human Hair.
12. Asbestos Cement Plant and Machinery and Asbestos cement products.

(b) & (c)

Statement Showing Estimated Value of Exports of Selected Commodities from the State of Andhra Pradesh During

1966 67 & 1967-68.

(Value in Rs. Lakhs)

| Sl. No. | Commodity | Estimated 1966 67. | Exports during 1967-68 | Increase or deerease |
|---|---|---|---|---|
| 1. | Tobacco | 16,21 | 27,33 | +11,1[illegible] |
| 2. | Solvent extracted Oil cakes. | 2.94 | 6.65 | +3,71 |
| 3. | Deoiled Rice Bran | 57 | 5 | 4 |
| 4. | Chillies | 1,06 | 82 | 24 |
| 5. | Turmeric | 48 | 44 | —4 |
| 6. | Palm fibre | 86 | 47 | +11 |
| 7. | Mica | 2,21 | 2,07 | —14 |
| 8. | Madras Hand-kerchiefs | 1,71 | 1,36 | 35 |
| 9. | Polished Granite | 23 | 38 | +15 |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 10. | Silk fabrics | 54 | 98 | +44 |
| 11· | Leather | 6,17 | 5,45 | —72 |
| 12. | Human Hair | 1,52 | 1,22 | —30 |
| 13· | Asbestos cement plants & Machinery & Asbestos cement products | 27 | 20 | —7 |
| | Total | 34,27 | 47,90 | --13,63 |

శ్రీ ఎస్. వేమయ్య :—Table మీద పెట్టినదానిని చూస్తే మద్రాస్ hand kerchiefs 35 లక్షల వరకు తగ్గిపోయింది. Leather 72 లక్షల వరకు తగ్గిపోయింది. Hand kerchiefs, leather goods, human hair యివి మరీ ఎక్కువగా export తగ్గిపోయింది. దానికి reasons చెప్పడానికి వీలుఅవుతుందా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Exports మొత్తంచూస్తే 1966-67 లో రూ. 34 కోట్ల 27 లక్షలు ఉంటే 1967-68 లో రూ. 47 కోట్లు 90 లక్షలు. మొత్తంపైన ఎక్కువయింది. కాని కొన్ని items మాత్రం తగ్గిపోయినాయి. ఇతర దేశాలలో Japanese competition వున్నది. కాస్త తగ్గింది.

శ్రీ పి. సుబ్బయ్య :—ప్రధానంగా chillies, turmeric తగ్గిపోయింది. Human hair తిరుపతిలో చాల లభిస్తుంది. Foreign exchange వస్తుంది. దాని విషయంలో ఎట్లా ఆలోచనచేశారు? Export ఎందుకు తగ్గింది?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Human hair వరకు అంబత్తూరు Industrial Estate, Madras లో S. T. C. వారు పెద్ద factory పెట్టారు. కాని ఈ మధ్యనే వారి demands పడిపోయినాయని హాంగ్‌కాంగ్ నుంచి competetion వచ్చినదని అనుకుంటున్నారు. మళ్ళీ దానిని export బాగాచేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. Chillies కు Cylone లో మార్కెట్ వుండేది. గాని Chinese, Japanese, Pakistan competetion వల్ల ఈ సంవత్సరం తగ్గిపోయింది.

శ్రీ ప్రగడ కోటయ్య :—Madras hand kerchiefs export పడిపోవడానికి వున్న కారణాలను వివరిస్తూ, గత సెప్టెంబరునుండి exports కు మిల్లుబట్టలమీద cash incentives యిస్తున్నారు. అది Madras hand kerchiefs కు గాని, other handlooms కు గాని యివ్వడంలేదు. అదేగాక నైజీరియా గవర్నమెంటు, వాళ్ళ imports ను కొంత తగ్గించాలనే నియమాలను ప్రవేశపెట్టడంవల్లకూడ తగ్గిపోయినాయి. ఈ రెండు విషయాలను గురించి మనప్రభుత్వం తీసుకొన్నచర్యలు ఏమిటి? అవి ఏదశకు వచ్చినవో చెప్పగలరా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—నైజీరియా పెద్ద మార్కెట్ మనకు. నైజీరియాలో import restrictions వున్నాయి. అక్కడేకాకుండా import చేసుకొనేటటువంటి దేశాలన్నిటిలో యిటువంటి restrictions పెట్టడంవల్ల తగ్గిపోయింది. కేంద్ర ప్రభుత్వం యొక్క Commerce Ministry కి కొన్ని incentives యిచ్చి వాటిని ఏమిచేయాలనే ఆలోచన జరుగుతున్నది. State Government వాళ్ళతో సంప్రదింపులు జరుపుతున్నది.

శ్రీ వి. సి. కేశవరావు :— Statement ప్రకారం 13 items export లో 7 downward trendచూపిస్తున్నాయి. వీటికి alternative markets, export చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—ప్రయత్నం చేస్తుంది.

శ్రీ టి. నాగేశ్వరరావు :—Leather ఎగుమతులు తగ్గిపోవడానికి కారణం ఏమిటి ? 72 లక్షలు తగ్గినట్లుగా స్టేట్ మెంట్‌లో ఉన్నది.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Leather exports అన్నీ మన దగ్గరనుండే అవుతున్నాయి. కాని leather finish processing అంతా మద్రాసులో జరుగుతున్నది. మన రాష్ట్రంలో finish processing plant పెట్టాలని ఆలోచనలో ఉన్నది.

డాక్టర్ టి. వి.ఎస్. చలపతిరావు :—Item No. 12 human hair—30 అని చూపించారు. తిరుపతి దేవస్థానానికి యాత్రికుల సంఖ్య చాల పెరిగిపోతున్నది. అక్కడ కళ్యాణకట్ట ఒకటే కాకుండా unauthorised కళ్యాణకట్టలు అనేకం వస్తున్నాయి. Human hair తగ్గడానికి కారణాలు ఏమిటో తెలవిస్తారా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి ;—Human hair export మన దగ్గరనుంచి జరగడం లేదు. అంతా మద్రాస్‌నుంచి జరుగుతున్నది. మన దగ్గరనుంచి human hair పోతుంది గాని processing unit మద్రాసులో ఉన్నది.

శ్రీ ఆర్. మహానంద :— కర్నూలు జిల్లాలో states బ్రహ్మాండంగా exportable commodity. దానిని exportable commodity క్రిందచేర్చలేదు. కారణం ఏమిటి ? అవి మన రాష్ట్రంలోనే సరిపోతున్నాయనా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Domestic consumption చాల ఎక్కువ అయిపోయింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Tobacco, chillies విషయం కాగితాలు చూసుకుంటున్నాము గాని ఉపయోగం అవుపడడం లేదు. తరువాత wig hair మన state నుంచి చాల export అవుతున్నది. చాల costly commodity. అది ఎందువల్ల గవర్నమెంటు లెక్కలోకి రాలేదు ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :— ఒక సంస్థ ఉన్నది. కలకత్తాలో Director of Commercial Intellingence and Statistics అని. వాళ్ళు ప్రోగు చేస్తారు. వాళ్ళకే అధికారం ఉన్నది, Statistics compile చేయడానికి. మనం exports ఎంత అని అంచనా వేసిన figures యివి.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) —ఈ Commodities అన్నీ Central Government export చేస్తుంది. దీనికి సంబంధించి వచ్చే ఆదాయంలో State Government percentage ఎంత ? తక్కువ అయ్యేటట్లయితే ఎక్కువ రావడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Export promotion అంతా Government of India దే. ఇప్పుడు foreign exchange nation కొరకు earn చేస్తున్నాము.

కాబట్టి Government of India లెక్కలలో ఉంటుంది. Central Assistance వచ్చేటప్పుడు మాత్రం యిది కూడ ఒక factory గా consider చేస్తారు.

శ్రీ ఆర్. బుచ్చిరామ శేషయ్యశ్రేష్ఠి :—మన State నుంచి human hair ఎగుమతి ఉన్నదా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—M.M.T.s A అని Government of India సంస్థ ఉన్నది. వాళ్ళే ఆ లెక్కలు చూస్తారు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—List లో ground nut లేదు. దానికి ఏమి అవకాశాలు లేనట్లా? మన చుట్టు ప్రక్కల దేశాలలో కొంత అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. విపరీతంగా rate పడిపోయిందనే విషయం ప్రభుత్వానికి కూడ తెలుసు. కొంత export కు బైట పంపిస్తే rate కు ఏమైనా రక్షణ కలిగించే దానికి వీలు ఉంటుందని పరిశీలించారా? లేకపోతే పరిశీలన జరుపుతారా? ఆ విషయాలు చెపుతారా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Ground nut export చేయడం లేదు. Ground nut deoiled cake export చేస్తాము.

శ్రీ ఎస్. వేమయ్య :—Table మీద పెట్టిన భోగట్టా ప్రకారం ఎక్కువ భాగం బాగా తగ్గిపోయింది. దానివల్ల మనకు foreign exchange నష్టం అయింది. తగ్గిపోయిన items గురించి ఏదైనా contemplate చేశారా? Chillies గాని, handkerchiefs గాని. Mica వల్ల కూడ ఎక్కువ foreign exchange వస్తుంది. Mica కూడ బాగా తగ్గిపోయినట్లు ఉన్నది. దానికి ఏదైన steps తీసుకుంటున్నారా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Export ఎక్కువ చేయాలని Export Promotion Department కూడ directorate లో స్థాపించబడింది. ఇతర రాష్ట్రాలలో లేదు. మనమే ముందంజ వేశాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :—ఇందులో ఆముదాలను పేర్కొన లేదు. ఆముదాల ఎగుమతి కావడం లేదా? మన రాష్ట్రంనుంచి.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—ఆముదము నూనె యితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది గాని యితర దేశాలకు కాదు.

## CHITTOOR – TIRUPATHY ROAD

2731—

*6492 Q. Sri A. Easwara Reddy (Tirupathi) :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether there is any proposal with the Government to make the Chittoor – Tirupathi road an all-weather road by constructing high level causeways and bridges ; and

(b) the cost of the venture ?

Sri J. V. Narasing Rao :—(a) Yes ; Sir.

(b) Rs. 17 50 lakhs.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—తిరుపతి నుంచి చిత్తూరు రోడ్డు చాల బిజీ రోడ్డు. అక్కడ వంక వస్తుంది. రవాణా సౌకర్యాలు స్తంభించి పోతున్నవి. ఈ work take up చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఒకటి కాదు, 5 వంకలు ఉన్నవి—5/3, 13/3, 18/5 మైల్సువద్ద take up చేశాము. మొదటి దానికి 5 లక్షలు కావాలి గాని దాని details, plans are under preparation. Last లో 5 miles పైన ఉన్నదానికి detailed investigation చేయిస్తున్నాము.

TENALI – NANDIVELUGU ROAD

2732—

*5276 Q. Sri R. Mahananda: —Will the hon. Minister for Communications be pleased to state :

(a) to whom the cement road work of Tenali-Nandivelugu road in Guntur district, was entrusted ; what was the estimated cost of this work ;

(b) whether there was any condition to supply cement to the contractor by the Department ; what was the time limit fixed for completion of this road work ; whether it was completed within the time limit.

(c) whether the contract was terminated by the Superintending Engineer in September, 1962 and whether this was done with the approval of the Chief Engineer ;

(d) whether fresh tenders were called for the balance of work ; and if so, whether the rates were too high than the original contract ; and

(e) if so, how much extra expenditure was incurre in this work ?

Sri J. V. Narasing Rao : – (a) The road work was entrusted to a contractor, Sri B. Sivarama Krishnaiah in November, 1960. The estimated cost of this work was Rs. 5.49 lakhs.

(b) There was a condition in the agreement to supply cement departmentally. One year's time was stipulated in the agreement to complete the work but it could not be completed within that period.

(c) Yes ; Sir.

(d) Yes ; Sir, The rate was slightly higher than the original contract.

(e) Rs. 33,000.-

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అగ్రిమెంటు చేశారు. వీరు complete చేయక పోవడానికి కారణాలు యేమిటి? అందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి?

శ్రీ జె. వి. నరసింగరావు :—సిమెంటు సకాలానికి సప్లయి కాలేదు. ఆ కాంట్రాక్టరు వదులుకున్నాడు. తరువాత టెండర్సు పిలిస్తే 33 వేలు తక్కువ అయినది. ఇప్పుడు ఆ పని పూర్తి అయినది.

శ్రీ ఆర్. మహానంద :—సిమెంటు సప్లయి చేయాలనే కండిషన్ ఉంటే, పైము యింకా పొడిగించి సప్లయి చేయాలిగాని fresh contract ఎందుకు యిచ్చారు? fresh contract కు గవర్నమెంటు పర్మిషన్ తీసుకొన్నారా? దీనివల్ల 33 వేలు ఎక్కువ అయినదిగదా. ఇది గవర్నమెంటుకు నష్టంకాదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—మొదట తీసుకొన్న కాంట్రాక్టరు యిష్టపడలేదు. అతనికి లీగల్‌గా బాధ్యత ఉంటుందా, లేదా అని అడిగి తెలుసుకొన్నారు—అతనిపైన బాధ్యత లేదని గవర్నమెంటు ప్లీడరు ఒపీనియను యిచ్చాడు. సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఆ విషయంలో కనుక్కొని తరువాత టెండర్సు పిలచియిచ్చారు. అప్పుడు ఉండే రేట్సునుబట్టి కొంత యెక్కువ అయినది.

శ్రీ యస్. వేమయ్య :—కంట్రాక్టుకు యిచ్చిన కండిషన్సు violate అయినప్పుడు చర్య తీసుకోవలసివస్తుంది. సిమెంటు supply చేయవలసిన బాధ్యత ఎవరిది? మన గవర్నమెంటువైపునుంచి బాధ్యత ఉన్నదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—గవర్నమెంటు సప్లయి చేయాలనుకొన్నారుగాని వీలుకాలేదు. కాంట్రాక్టరు స్వయంగా సప్లయి చేసుకొనుటకు అవకాశం యిచ్చారు. కాని అతను సఫలీకృతం కాలేదు, అప్పుడు లీగల్ ఒపీనియన్ తీసుకొని ఆ కాంట్రాక్టు కేన్సిల్ చేశారు.

శ్రీ డి. వెంకటేశం :—కంట్రాక్టులో కండిషన్సు కంట్రాక్టు fulfil చేయకపోతే fine వేస్తారు. ప్రభుత్వమే fulfil చేయకపోతే మరి కంట్రాక్టరుకు నష్టపరిహారం యిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—Contractual obligations బట్టి అది ఉంటుంది. సామాన్యంగా అట్లాంటివి ఉండవు.

Sri G. Venkata Reddy:—What are the terms of reference given to the Advocate in this case?

Sri J. V. Narsinga Rao—You can put a separate question.

REPAIRS TO NATIONAL HIGHWAY No 5

2733—

* 6518 Q.—Dr. T. V. S. Chalapathi Rao :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether it is a fact that the National Highway No. 5 Eluru road, opposite to Timber Depots in Vijayawada town) is in a bad state ; and

(b) if so, when it will be repaired ?

Sri J. V. Narasinga Rao :—(a) Yes, Sir.

(b) Necessary repairs are being attended to.

శ్రీ వి. సి. కేశవరావు :—అధ్యక్షా మన నేషనల్ హైవేస్ అన్నీ మద్రాసు, మైసూరు రోడ్సుతో పోలిస్తే అధ్వాన్నస్థితిలో ఉన్నవి. వారికి ఎక్కువ యిస్తున్నారా. మన నేషనల్ హైవేజ్ యీస్థితిలో ఎందుకు ఉంటున్నవి ?

శ్రీ జె. వి. నరసింగరావు :— Double line traffic సౌకర్యం అవసరం గురించి కేంద్రప్రభుత్వ దృష్టికి తెచ్చాము. డెల్టాప్రాంతంలో యెక్కువ traffic ఉన్నది. Single line ఉన్నందువలన అంత బర్వు ఎదుర్కొలేకుండా ఉన్నది. కేంద్రప్రభుత్వ దృష్టికి తెచ్చాము. 450 మైళ్లు double line చేయడానికి నాల్గవ ప్రణాళికలో వప్పుకొన్నారు.

డాక్టర్. టి. వి. యస్. చలపతిరావు :—(బి) కి సమాధానం చెబుతూ 'being attended to' అన్నారు. ఇది ఫైనల్ యియర్‌లోనయినా పూర్తిచేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—50% contribution ఆ మునిసిపాలిటినుంచి రావాలి. వారికి వ్రాశాము. సాధ్యమైనంత త్వరలో చేయడానికి ప్రయత్నం చేస్తాము. దీనికి 1 లక్ష 50 వేలు ఖర్చు అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మన స్టేటులో హైవేస్ బాగా లేకపోవడానికి యితర స్టేట్సునుంచి వచ్చే కార్లు ఆంధ్రలో enter అయినాయనే గుర్తు రావడానికి కావాలిలే. చీఫ్‌మినిష్టరుగారుకూడ చెప్పారు.

శ్రీ జె.వి. నరసింగరావు :—ఆంధ్రరాష్ట్రం వేరేఅయినాకూడా దురదృష్టవశాత్తు మనప్రాంతం రోడ్లపైన అంత శ్రద్ధ చేయలేదు. ఆంధ్రరాష్ట్రం form అయినప్పుడు National Highways కూడ crest తక్కువపెట్టి నెల్లూరువద్ద sinpleగా ఏదో చేశారు.

## Conversion of Vizag as Free Port

2734—

* 6316 Q.—Sri P. O. Satyanarayana Raju .—Will the hon. Minister for Planning and Law be pleased to state :

(a) whether it is a fact that our Government has requested the Centre to convert Visakhapatnam as a free Port ; and

(b) if so, the stage at which the matter now stands ?

Sri K. V. Narayana Reddy :—(a) and (b) The Government of India have been requested to consider the proposal for establishment of a free Trade Zone at Visakhapatnam. In reply, the Government of India stated that they are at present watching the progress of the Kandla Free Trade Zone and that they have therefore decided to wait for more time before considering the question of setting up another zone in the country.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ free trade zone విశాఖపట్టణం ఏరియాకే వర్తిస్తుందా ? కాకినాడకు extend చేస్తారా ? అక్కడ ప్రెషర్ తగ్గడానికి కాకినాడలో floating harbour కట్టడానికి ఆలోచన చేయకూడదా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Free trade zone, west coast లో ఖాండ్లాలో తూర్పు తీరంలో వైజాగ్‌లో ఉంచే బాగుంటుందని, విశాఖపట్టణం కొరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్సు పంపాము. అందుకు ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె. గోవిందరావు :—Free trade zone పెట్టితే వచ్చే సదుపాయాలు ఏమిటి ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Industrialisation కొరకు చాల అవకాశాలు ఉంటాయి. Export Promotion కొరకు potential effort చేయడానికి పనికి వస్తుంది. Foreign Exporters కు, domestic importers, domestic exporters manufacturers, అందరికీ బాగుంటుంది. Warehousing మాదిరి ఉంటుంది. Free of duty import చేయవచ్చును. ఇక్కడ assemble చేసి మళ్ళీ export చేయవచ్చును.

శ్రీ జి. వెంకటరెడ్డి :—What is the difference between free port and ordinary port, Sir.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Free port లో దిగిన వస్తువులకు customs duty ఉండదు. బేరూట్ ఫ్రాంక్‌ఫర్ట్ అటువంటివి free port ఉన్నవి ఇది ముఖ్యంగా industrial purposes కొరకు free trade zone వినియోగించబడుతుంది. 900 ఎకరాలు కార్డన్ చేసి దానిలోపల వస్తువులు తయారు చేయడానికి imported వాటితో assemble చేసి export చేయడానికి ఉపయోగిస్తారు.

## OVER BRIDGE NEAR TIRUPATHI

2735—

* 6193 Q. Sri A. Easwara Reddy :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether there are any proposals to construct an over bridge near Tirupathi on the road leading to Tiruchanoor and an over bridge near Puttur Railway Station on the road leading to Tirupathi etc.,

(b) if so, when ; and

(c) whether the investigation has been completed ?

Sri J. V. Narasinga Rao :- (a) There is a proposal to construct an over bridge near Tirupathi on the road leading to Tiruchanoor. But there is no proposal to construct an over bridge near Puttur Railway Station on road leading to Tiruthani.

(b) Construction of over-bridge near Tirupathi will be taken up soon after the approval of the proposal by the Tirupathi Tirumalai Devasthanam Board and acceptance by the Railways.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—అధ్యక్షా, ఈ రెండుచోట్ల over bridges చాల అవసరం. కాని పుత్తూరులో లేదని సెలవిచ్చారు. అక్కడ కూడ goods train వచ్చినప్పుడు చాలా సేపు రవాణా సౌకర్యాలు నిలచిపోతాయి. అది కూడ ఆలోచించి construct చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—అవసరం ఉంటే ఆలోచిస్తాము.

శ్రీ డి. వెంకటేశం :—T. T. D. Board's approval, Railway Board's approval కావాలన్నారు. T. T. D. Board's approval ఎందుకో సెలవిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—T. T దేవస్థానం వారు 10 లక్షలు యిచ్చారు. కాస్టు—18 లక్షల 80 వేలు అయినది. మిగతా డబ్బు చెల్లించాలని అడిగాము. వ్రాస్తే యింకా జవాబు యివ్వలేదు. ఇంకా 2 alignment—అవి పది నేరుగా వచ్చేట్లు తీసుకొని పోయే బదులు 2 alignment కు—(1) 20 లక్షలు, (2) 21 లక్షల 60 వేలు T. T. Devasthanam కు యిచ్చారు. వారు ఆలోచించి దేనికి preference యివ్వాలో వారు నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత వారిపైన ఉన్నది.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—దానికి ఖర్చు meet అయ్యే సందర్భంలో రైల్వేకు ఏమీ ఉండదా ? స్టేటు ప్రభుత్వం ఏమైనా contribution యిస్తుందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—దేవస్థానం వారు యిస్తామన్నారు. ఆరంభం అయింది వారితోనే. 10 లక్షలు వారు యిదివరకే చెల్లించారు.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :—పుత్తూరు over bridge ఆలోచనలో లేదు అన్నారు. నిజంగా అదే అవసరం. ఎందుకంటే చేతులు కాళ్ళు విరిగినవారు పుత్తూరు దగ్గర ఉండే villages కు ఎక్కువ మంది రావడానికి అవకాశాలు ఉన్నాయి. ఆ gate దగ్గర గంటల తరబడి ఉండే బాధ అనుభవించలేక కష్టపడుతున్నారు. అలాంటిది తొందరగా చేసే దానికి ఆలోచన ఉన్నదా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—Railway వారి దృష్టికి తీసుకువస్తాము.

శ్రీ డి. వెంకటేశం :—Under bridges గాని over bridges గాని క్రొత్తగా అక్కడ నిర్మించవలసి వస్తే పూర్తి cost Central Government భరిస్తుందని Central Government announce చేసిన విషయం ఈ ప్రభుత్వానికి విదితమేనా ? అలాంటప్పుడు యితర సంస్థల నుంచి donations అడగవలసిన పరిస్థితులు ఈ ప్రభుత్వానికి ఎందుకు వచ్చినాయి.

శ్రీ జె. వి. నరసింగరావు :—కేంద్ర ప్రభుత్వం పూర్తిగా భరించేది లేదు. ఇక్కడ అవి మాకు తొందరగా కావాలి. దీనికి ప్రాధాన్యత యివ్వాలని వారే యిస్తామని చెప్పారు. ఇచ్చారు కూడ.

### OVERBRIDGE NEAR MANAGALAGIRI

2736—

*6514 Q.—Sarvasri Tulabandula Nageswara Rao and B. Niranjana Rao :— Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether there is any proposal to construct an over bridge near Mangalagiri level crossing in Guntur district on National Highway.

(b) whether the State Government has approached the Central Government to meet 15% of the cost of the work; and

(c) when the work will be taken up for execution?

Sri J. V. Narasinga Rao :— (a) Yes; Sir.

(b) No; Sir. The Railways agreed to bear the cost of the Railway Over bridge as well as the approaches.

(c) The plans and estimates are awaited from the Chief Engineer, South Central Railway. After they are received, they will be sent to the Director General, Road Development, New Delhi for technical approval. The work will be started by the Railways after the technical approval of the Director General, Road Development, New Delhi is received for the approach roads.

శ్రీ టి. నాగేశ్వరరావు :—మంగళగిరి level crossing gate వద్ద over bridge గురించి 6–9–1967 వ తేదీన మంత్రిగారికి వ్రాసినాను. దాని మీద సత్వరమైన చర్య తీసుకొన్నారు. చాల సంతోషం. Estimates గురించి State కు వచ్చినదని అన్నారు అక్కడ ఒక్కొక్కసారి అర్ధగంటకుపైగాకూడ gate మూసి వేయవలసివస్తుంది కాబట్టి కొంచెం త్వరగా పూర్తిచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. వి. నరసింగరావు :—సాధ్యమైనంత త్వరగాచేయవలెననే ఉద్దేశ్యంతోనే జూలై 4వ తేదీనాడు మన చీఫ్ ఇంజనీరుగారిని పంపించి రైల్వే చీఫ్ ఇంజనీరుతో discussions జరిపించాము. సాధ్యమైనంత తొందరగా చేస్తాము.

## ALLOTMENT FOR BRIDGES AND ROADS

2737—

*6125 Q.— Sri R. Mahananda :— Will the hon. Minister for Communications be pleased to state :

(a) the districtwise allotment made during 1965-66, 1966-67 and 1967-68, for Roads, Bridges and Buildings;

(b) the number of estimates of Bridges that are sanctioned and pending execution from 1964-65; and

(c) whether any schemes have been executed which were sanctioned after 1964-65; If so, what are they ?

Sri J. V. Narasinga Rao :— (a) & (b) Statements are placed on the Table of the House.

(c) Information is being collected.

(Statement)

77—3

STATEMENTS LAID ON THE TABLE OF THE HOUSE

[VIDE ANSWER TO PART (a) OF THE L. A. Q. No. 6125 (* 273)]

(Rupees in Lakhs)

| Sl. No. | Name of District | 1965-'66 | | 1966-'67 | | 1967-'68 | |
|---|---|---|---|---|---|---|---|
| | | Roads and Bridges: | Bldgs.: | Roads and Bridges. | Bldgs.: | Roads and Bridges. | Bldgs. |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| 1. | Srikakulam | 21·09 | 7.61 | 27·71 | 0.81 | 37.32 | 1.50 |
| 2. | Visakhapatnam | 54.78 | 0.66 | 55.61 | 3.66 | 34.95 | 1.72 |
| 3. | East Godavari | 107.38 | 7.12 | 74.34 | 45.48 | 64 31 | 42 14 |
| 4. | West Godavari District | 68.20 | 6.50 | 95.97 | 11·63 | 8[illegible].56 | 13.09 |
| 5. | Krishna District | 68.78 | 13.18 | 78.40 | 17.97 | 46.28 | 14.15 |
| 6 | Guntur District | 109.78 | 4.3[illegible] | 79.83 | 4.78 | 6 ·48 | 7·0[illegible] |
| 7. | Nellore District | 41.98 | 1.08 | 54·36 | 0·85 | 47.86 | 1.68 |
| 8. | Cuddapah District | 38.78 | 5.29 | 32.46 | 2.95 | 32.43 | 3.5[illegible] |
| 9. | Kurnool District | 41.53 | 20·54 | 50.61 | 20·81 | 51.70 | 10.55 |
| 10. | Chittoor District | 81·46 | 21.45 | 44·57 | 22 14 | 45 29 | 24·35 |
| 11. | Anatapur District | 37 45 | 6.50 | 27.78 | 7.15 | 28·73 | 4 89 |
| 12. | Hyderabad District | 41.34 | 124.28 | 39·83 | 178.49 | 35.16 | 70 09 |
| 13. | Karimnagar District | 29.95 | 6.27 | 24.96 | 5.25 | 20·19 | 6·95 |
| 14. | Mahaboobnagar District | 60.42 | 4.88 | 51.94 | 5.78 | 44.67 | 8·98 |
| 15. | Warangal | 30.71 | 15.01 | 17.88 | 17.88 | 23.17 | 6.53 |
| 16. | Nalgonda | 39.96 | 11.14 | 88.58 | 8.01 | 21·86 | 7·33 |
| 17. | Adilabad | 42.68 | 4.37 | 29.80 | 9·07 | 21·76 | 9.36 |
| 18. | Khammam | 55.68 | 18.30 | 63 92 | 19·50 | 59·47 | 8·[illegible]7 |
| 19. | Nizamabad | 17.47 | 5.12 | 29.15 | 8.04 | 20·87 | 7·26 |
| 20. | Medak | 21.74 | 6·19 | 18.10 | 8.01 | 14.84 | 7.45 |

[VIDE ANSWER TO PART (b) OF THE L. A. Q. No. 6125 (* 2737)]

| S. No. | District | Nos |
|---|---|---|
| 1. | East Godavari | 6 |
| 2. | Guntur | 7 |
| 3. | Cuddapah | 2 |
| 4. | Nalgonda | 2 |

*Note* :—Particulars in respect of Nizamabad and Medak District have not been received.

శ్రీ ఆర్. మహానంద :—మంత్రివర్యులు పెట్టినటువంటి Statement ను బట్టిచూస్తే 65-66 నుంచి 67-68 వరకు చాల disparity ఉన్నది. తూర్పు గోదావరి జిల్లాకు రూ. 330 లక్షలు, కృష్ణా జిల్లాకు రూ. 237 లక్షలు, గుంటూరు జిల్లాకు రూ. 279 లక్షలు, యిస్తే కడప జిల్లాకు రూ 114 యిచ్చారు. కర్నూలు జిల్లాకు రూ. 195 లక్షలు యిచ్చారు అనంతపురం జిల్లాకు 91 లక్షలు యిచ్చారు. వరంగల్‌కుకూడ చాల తక్కువ యిచ్చారు. ఈ disparities లేకుండా చాల వెనుక బడిన ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలి. Already they are estimated. అవి తీసుకోడానికి గవర్నమెంటు ఎందుకు నిర్లక్ష్యం చేసినది ? ఇక ముందైనా అలాంటి నిర్లక్ష్యం లేకుండా వెనకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యం యిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—అవసరాలను గుర్తించే యిస్తారు It depends upon the mileage, various categories of roads, soil conditions and also intensity of traffic. ఇవన్నీ దృష్టియందుంచుకొని ఎక్కడెక్కడ అవసరమో అక్కడ ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి డబ్బు ఖర్చుపెట్టి బాగుచేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ జి. లచ్చన్న :—అవసరాలనుబట్టి యిస్తామని మంత్రిగారు తెలవిస్తున్నారు. తక్కువ allotment ఉన్న జిల్లాలలో అవసరాలనుగురించి ఆ జిల్లా అధికారులు ఏమి proposals లేదన్నారని మంత్రిగారు తెలవిస్తారా లేకపోతే వచ్చిన proposals అంగీకరించక ఈ సమాధానానికి అవకాశం కలిగిందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇది గతంలో జరిగిన విషయం. ఇప్పుడు మాత్రం బహుశ్రద్ధగా ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి యిస్తామని మనవి చేశాను. గతంలో అటువంటిది ఉన్నదా లేదా అని చెప్పజాలను. ఏదైనా ప్రత్యేకంగా ఫలాని proposal వచ్చినది. Turndown చేశారా అంటే నేను చూసి చెపుతాను.

శ్రీ ఆర్. మహానంద :—ఎవరి time లో వారు అదే చెపుతున్నారు. మా time లో వచ్చినప్పుడు మేము correct గా చేశామని పోయినవారు చేశారని.

శ్రీ జె. వి. నరసింగరావు :—పోయినవారుకూడ తప్పుచేశారని నేను చెప్ప లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—అవసరాలే criteria కు నిదర్శనమా ? లేకుంటే allotment కు Criteria ఏమి fix చేశారు ? రెండవది, రాష్ట్రం మొత్తంగా కోర్టులు ఉన్నాయి. జుడిషియల్ కోర్టులు ఆ Court's buildings చాలచోట్ల బాగాలేవని పదే పదే చెపుతున్నాము. వాటికి ఎక్కువ allotments యిచ్చి రాష్ట్రంలో Court buildings ను repair చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—Court buildings కు roads కు అంతదగ్గర సంబంధంలేదు. Buildings వరకు ఆ శాఖకు సంబంధించిన వారికి వ్రాసిపంపండి. వారు డబ్బు యివ్వగానే సకాలానికి పనులు పూర్తిచేయించే ప్రయత్నం నేను చేస్తాను. Criteria roads గురించి యిప్పుడే నేను మనవిచేశాను. It is based on the mileage of various categories of roads, soil conditions, intensity of the traffic passing over the roads, and intensity of the rainfall, etc.

డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు :—Statements ను బట్టి చూస్తే allotments ఉన్నాయి. ఈ allotments లో economy measure వల్ల ఎంతవరకు ఖర్చు అయినాయి. ఎంతవరకు ఖర్చు కాలేదో చెప్పగలరా ? They are allotment, but not actual expenditure.

శ్రీ జె. వి. నరసింగరావు :—ఖర్చు అయ్యే ఉంటాయి. ప్రత్యేక ప్రశ్న వేయండి ఒక district గురించి నేను మనవిచేస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మొనాటి అగ్రహారం. మా నాటి క్రింద్రిక అనే పద్ధతిలో యిదివరకు ఉన్న figures యిప్పుడు చూసుకుంటే తగ్గిపోతున్నాయి. గుంటూరుజిల్లా 109 లక్షలు ఉన్నటువంటిది యిప్పుడు 68 లక్షలు ఉన్నది. అంతకు ముందు 4 లక్షలుఉంటే ఇప్పుడు అది తగ్గినది. Buildings కు తగ్గినది. Roads కు తగ్గినది. గుంటూరుజిల్లా చిన్నదనా, చీఫ్‌మినిష్టర్‌గారు ఉన్నదనా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—అవసరాలు పూర్తి అయిపోతే allotment తగ్గిపోవలసిందే గదా ;

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గుంటూరుజిలాలో ఎక్కువ intensity ఉన్నది కనుక roads అన్నీ పాడైపోయినాయని యిప్పుడే అన్నారు. మళ్ళీ వెంటనే అవసరాలు అయిపోయినాయి అంటున్నారు. ఎక్కడి కాంట్రడిక్షనో మాకు బోధ పడడం లేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :—గుంటూరుజిల్లాలో రోడ్లుఅన్నీ పాడైపోయినాయి అని నేను చెప్పలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు చూసిన ఏదైన ఒకరోడ్డు, వారిది బహుశః మంచి కారు ఏమో. అట్లాంటి కారు అందరికీ యివ్వండి. లేకపోతే రోడ్డు అయినా బాగుచేయండి.

శ్రీ జి. లచ్చన్న :—ఇది గతం సంగతి అన్నారు. 67-68 పరిస్థితి పరిశీలిస్తే roads and bridges కు highest allotment, Guntur District కు 68.48 లక్షలు యిచ్చి ఉన్నారు, Lowest 19 లక్షలు. కరీంనగర్ జిల్లాకు allotment ఉన్నది. అంతేకాకుండా మామూలు buildings వ్యవహారం చూస్తే Hyderabad District లో 70 లక్షల రూపాయలు allotment ఉన్నది. తక్కువ allotment శ్రీకాకుళం జిల్లాకు ఉన్నది. ఒకలక్ష 50 వేలు మాత్రమే. వీటికి అసలు ప్రపోజల్సే లేవా ? Mileage proportinate గా ఇచ్చాము అంటే ఇక్కడ ఉన్నటువంటి, అక్కడ ఉన్నటువంటి mileage proportion అంతే ఉన్నదని తెలివిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—కొన్ని spill over works పూర్తిచేయడానికి డబ్బు కేటాయించబడ్డది. క్రొత్త పన్నులు ఏవీ తీసుకోలేదు. ఇంకా ఏమైనా యిటువంటివి ఉంటే అవసరాలు గుర్తించి యికముందు disparity లేకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ ప్రగడ కోటయ్య :—Other roads, spill over works 1947 నుంచి జరగకుండా యిప్పటివరకు నిలిచిపోతున్నాయి. వీటికి priority ఎలా fix చేస్తారు? సంవత్సరాలను బట్టి, లేక వారివారి అవసరాలను బట్టి, అక్కడ ఉన్న అధికారుల యొక్క దృక్పధాన్ని బట్టి వ్యవహారం సాగుతున్నదా ?

శ్రీ జె వి. నరసింగరావు :—అవసరాలను గుర్తించే చేస్తాము. ఏదైనఉంటే ప్రభుత్వదృష్టికి తీసుకురండి. తప్పకుండా చేస్తాము.

శ్రీ ప్రగడ కోటయ్య :—Guntur District లో 1947 లో sanction చేశారు. వెదుళ్ళపల్లి నుండి గవిణివారి పాలెం. 1947 ఎక్కడ, 1968 ఎక్కడ? అప్పటినుంచి యిప్పటివరకు other works, spill over works లో ఉన్నది. ఒక్క కానీకూడ ఖర్చు పెట్టడంలేదు. దానిని పూర్తిచేయిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—దయచేసి ఆ వివరాలు వ్రాసి యివ్వండి. తప్పకుండా ప్రయత్నము చేస్తాము.

శ్రీ ఎం. ఎ. రామచంద్రారెడ్డి (మెదక్) :— Lowest మెదక్ చూపిస్తున్నాము. దానికి కారణం ఏమిటి ? ఎందుకు ఇట్లా తక్కువ చూపిస్తున్నారు ?

శ్రీ జె. వి. నరసింగరావు :—నేను అదే మనవి చేశాను గదా : అక్కడ రోడ్లు పొడవు ఎంత ఉన్నది. రోడ్ల condition ఎటా ఉన్నది ? కొన్ని చోట్ల condition చెడ్డగా ఉంటే ఎక్కువ ఖర్చు పెట్టి బాగు చేయవలసి వస్తుంది. రోడ్డు బాగా ఉన్నచోట తక్కువ ఖర్చు అవుతుంది. దాని ప్రత్యేక ప్రశ్న వేస్తే నేను వివరాలు మనవి చేస్తాను.

శ్రీ సి. వి. కె. రావు :—మంత్రిగారు యిచ్చిన Statement లో Number of estimates, of bridges that are sanctioned and pending execution from 1964-65 అనే దానిలో East Godavari district లో 6 items pending లో ఉన్నాయి. అవి ఏమేమిటి ? వాటి total amount ఎంత ? ఎందుచేత అవి 1964 నుంచి pending లో ఉన్నాయి.

శ్రీ జె. వి నరసింగరావు :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ సి. వి. కె. రావు :—మీరు యిచ్చిన statement లో 6 items యిచ్చారు. 6 items వివరం లేకపోతే ఎట్లా ? Written Statement అయినా యివ్వవలసింది. Six items ఏమేమిటి ?

Sri J. V. Narasinga Rao :—I will give the details tomorrow, Sir.

శ్రీ ఆర్. మహానంద :—Table మీద పెట్టినదానిలో — Estimates sanctioned pending from 1964-65 అనే దానిలో నెల్లూరు జిల్లాలో, Estimate already provided in the budget 1964-65 దాని execute

చేయకుండా ఉన్నారు. దాని విషయం ఏమి అయింది? దాని cost 5 లక్షల రూపాయలు.

Sri J. V. Narasinga Rao: —I will get the information.

Sri R. Mahananda :—The information is placed on the Table. May I konw why Nellore District. Was not included ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇందులో లేకుంటే లేదు అన్నమాట.

శ్రీ ఆర్. మహానంద :—14 జిల్లాలు పెట్టారు.

శ్రీ జె. వి. నరసింగరావు :—నెల్లూరు ఉంటే వారు ఆ particulars యిస్తే యిది ఉంటే కూడ ఎందుకు వ్రాయలేదో తెలుసుకొని నేను మనవి చేస్తాను.

### M· I. PROJECTS IN ETTURNAGARAM

2738—

*5537 Q·—Sarvasri Santhosh Chakravarthi (Mulug) and R. Narasimha Ramiah :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that three minor irrigation projects were surveyed in Etturnagaram area in Mulugu taluk, Warangal district by which nearly 12,000 acres can be brought under cultivation ;

(b) if so, the amount of estimate for each scheme ;

(c) whether they were included in this year's budget; and

(d) when they will be completed ?

Sri S. Sidda Reddy : —(a) Three Schemes. Two of which are minor irrigation schemes and the other a medium irrigation scheme have been surveyed. They are expected to bring under irrigation about 6800 acres.

(b) 1. Komatpalli anicut scheme. Rs. 6·31 lakhs.

2 Timmapur Reservoir scheme (Medium) Rs. 29·40 lakhs·

3. Kappavagu–Palavagu anicut scheme Rs. 6·20 lakhs.

(c) They were not sanctioned and hence not included in this year's budget.

(d) Does not arise.

### SUB-WAY AT RAILWAY LEVEL CROSSING AT ANAKAPALLY.

2739

* 6294 Q —Sri K. Govinda Rao (Anakapalli) :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether any assurance has been given by the Minister during a civic reception in May for the execution of the sub-way at the Railway level crossing at Anakapalli; Visakhapatnam district; and

(b) whether estimate has been prepared for the schemes : if so, what is the total amount of estimate ?

Sri J. V. Narasinga Rao :—(a) Sympathetic consideration has been assured for the proposal.

(b) The estimate and plans for the above work are under preparation. The total amount will be known when the detailed estimate is finalised.

డాక్టర్ టి. యస్. మూర్తి (వరంగల్లు) :—ఏ కారణంచేత include కాలేదు? 12 వేల ఎకరాలు సాగులోకి వచ్చేది.

శ్రీ ఎస్ సిద్దారెడ్డి :—Sanction కాలేదు కాబట్టి include కాలేదు. Sanction కావాలంటే through investigation కావాలి.

శ్రీ డి. వెంకటేశం :—మంత్రిగారు reply లో 3 schemes వల్ల దాదాపు ఆరు వేల ఎకరాలు సాగులోకి వస్తాయి అన్నారు. కొన్ని లక్షల రూపాయలకు ఎస్టిమేట్సు తయారైనవి అన్నారు. డబ్బులేక schemes sanction కాలేదా? లేక రెమ్యూనరేటివ్ కాదని శాంక్షన్ చేయలేదా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—Through investigation కాకపోవడంవల్ల.

శ్రీ కె. గోవిందరావు :—ఎస్టిమేట్సు తయారైన తరువాత ఈ sub-way కు గాను రాష్ట్ర ప్రభుత్వం యివ్వదలచుకున్న కోటా యిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—మొదట ఎస్టిమేట్సు తయారైన తరువాత మునిసిపాలిటీవారు 50 వేలు యిస్తామని వ్రాశారు. దీని తరువాత ఎంత డబ్బు అవసరముంటుందనేది చూసిన తరువాతగాని ఒక నిర్ణయానికి రాలేము.

శ్రీ జి. లచ్చన్న :—"Sympathic considerations assured" అన్నారు. Sympathic consideration కు. favourable consideration కు వున్న తేడా ఏమిటి?

శ్రీ జె. వి. నరసింగరావు :—తక్షణమే యిన్వెస్టిగేట్ చేయమన్నాం. ఇన్వెస్టిగేషన్ పూర్తి కాగానే సాధ్యమైనంత త్వరగానే దాని స్వరూపం తెలిపోతుంది. Railway వారినికూడా approach గా 69–70 లో తీసుకోవడానికి అవకాశమున్నదేమో ఆలోచించమన్నాం.

శ్రీ పి. సుబ్బయ్య :—Sympathetic consideration కు వున్న అర్థం త్వరగా పని చేయడం. ఈ పని త్వరగా చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—చెప్పాను. వెంటనే యిన్వెస్టిగేషన్ చేయమన్నాం. రైల్వేవారితోకూడా కన్సల్టు చేశాము. 31-7-68 వరకే ఎస్టిమేట్స్ ఫైనలైజ్ చేయించే పని చేస్తున్నాం.

డాక్టర్ టి. యస్. మూర్తి :—వారెవరో చెప్పారని sympathetic గా consider చేశారట. వరంగల్లులో sub-way విషయంలోకూడా approach road లేక ఎన్నాళ్ళనుంచో బాధపడుతున్నాం. మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే ప్రక్కనేవున్న ఇంజనీరుగారిని వెంటనే ప్రారంభించమని చెప్పారు. ఆరు నెలలైంది. ఇంతవరకూ పని ప్రారంభం కాలేదు. ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ జె. వి. నరసింగరావు :—కోర్టులో కేసు వున్న విషయం మూర్తిగారికి తెలుసు. మొన్ననే తీర్పు అయింది. Land acquisition officer కు చెప్పాము. అది finalise కాగానే approach road ఏర్పాటు చేస్తాము.

శ్రీ సి. వి. కె. రావు :—మంత్రిగారు కాకినాడ వచ్చి ఆ లెవల్ క్రాసింగ్ అంతా చూశారు. అంతా శాంక్షన్ అయిపోయింది. మునిసిపాలిటీ డబ్బు యివ్వటానికి సిద్ధంగా వున్నది. ఎందుకని చేయరూ? ఈ అయిదేళ్లూ నేనిట్లాగే అడుగుతూ వుండవలసిందేనా? నన్ను యీ అయిదేళ్లూ యిట్లా బాధ పెట్టదలచుకున్నారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ డి. వెంకటేశం :—Existing level crossing కు సంబంధించి fresh aminities public కోరితే రైల్వేవారు ఏమంటారంటే — State Government భరిస్తే తప్ప చేయలేము అంటారు; ఆ లెవెల్ క్రాసింగ్ గేట్ మూసివేస్తే మొత్తం cost మేము భరిస్తాం అంటారు. ఇటువంటి విషయాలలో మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి. fresh aminities కు గాని costs యిస్తుందా?

శ్రీ జె వి. నరసింగరావు :—అది రైల్వే అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకువస్తున్నాం—ఎక్కడెక్కడ అత్యవసరమో అక్కడ తీసుకోవాలని.

శ్రీ కె. గోవిందరావు. — Under bridge sub-ways కట్టేచోట construction అంతా రైల్వేవారు చూస్తారు. Approach roads విషయంలో రాష్ట్ర ప్రభుత్వం. లోకల్ బాడీస్ 50% 80% భరించాలని రూల్సు వున్నాయి. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం 80% భరిస్తుందా?

శ్రీ జె. వి. నరసింగరావు :— $27\frac{1}{2}\%$ లోకల్ అథారిటీస్, మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరించాలి.

శ్రీ కె. గోవిందరావు :—చెల్లిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇంకా దాని స్వరూపం తెలియదు. అప్పుడే ఎట్లా చెప్పడం.

### ARREARS OF WATER CHARGES

2740—

* 6404 Q.—Sri S. Vemayya:—Will the hon. Minister for Communications be pleased to state:

(a) whether it is a fact an amount of Rs. 1 80 lakhs has fallen into arrears since 1948 being the water charges payable to the P.W.D. in the Twin cities;

(b) whether it is also a fact that an amount of Rs. 14 lakhs has to be collected from Nizam alone towards the water charges; and

(c) if answers to clauses (a) and (b) are in affirmative, the action taken thereon?

Sri J. V. Narasinga Rao:—(a) The amount that has fallen into arrears under the Hyderabad water Works system upto 31-5-'68 is Rs. 1,06,80,148 including the disputed amount of Rs. 62 lakhs.

(b) Yes, Sir.

(c) The Water Works Department is making an intensive drive to collect the arrears by resorting to disconnection, wherever necessary.

శ్రీ ఎస్. వేమయ్య :—ఏదయినా disconnect చేశారా ? చేస్తే ఎవరెవరిని చేశారు ? నైజాం నుంచి రావలసింది—ఎంత outstand గా వున్నది ? తరువాత, డిపార్ట్మెంటల్‌గా వున్నవారె, ఎక్కువ మంది defaulters గా వున్నట్లు వున్నది. ఆ వివరాలు చెబుతారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—నైజాం నుంచి మా లెక్కల ప్రకారం—13 లక్షల 48 వేలు రావాలి. వారు ఒక dispute లేవదీశారు, తమకు గవర్నమెంటు నుండి 42 లక్షలు రావాలని. దానినంత పరిశీలించడానికి ఒక కమిటీ ప్రభుత్వం వైపునుంచి ఏర్పాటు చేయబడింది. వారు సత్వరచర్యలు తీసుకుంటే త్వరగానే తీర్మానమవుతుంది. తరువాత, disconnection కూడా యీ మధ్య చేశారు. ఆ చర్యవలన దాదాపు 3 లక్షలు arrears నుంచి collect చేయబడింది.

శ్రీ జె. మల్లారెడ్డి :—ఈ డబ్బు అంతా వసూలు అవుతుందా ? రైటాఫ్ అవుతుందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—రైటాఫ్ అయ్యే అవకాశం లేదు. సెటాఫ్ అవుతుంది.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :—నైజాం చెల్లించవలసిన మొత్తం విషయంలో dispute తేలిన తరువాత, దానిపై యింటరెస్ట్ తీసుకుంటారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—వారికి మనం యివ్వవలసిన దానిపై మనం యిస్తే, వారు యిస్తారు.

శ్రీ జి. లచ్చన్న :—గవర్నమెంటు ఆఫీసర్సుకు allot చేసిన buildings వున్నాయి. వాటి water bill ఏ ఖాతా క్రిందకు వస్తుందో చెబుతారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—ఈ arrears ఏ సంవత్సరనుంచి ఏ సంవత్సరం వరకూ ఎవరెవరి నుంచి ఎంత రావాలో పూర్తి list సభముందు పెడతారా ?

శ్రీ జె. వి నరసింగరావు :—Table పై పెడతాం. ఇంక, యిది ఎప్పనుండి అంటే —1950 నుంచి వున్నది.

శ్రీ డి. వెంకటేశం :—నైజాంగారు 13 లక్షల 48 వేలు బాకీ వున్నారని, 42 లక్షలు తమకు రావలసి వున్నదని ప్రభుత్వంతో తగాదా వున్నదని చెప్పారు. కాని, సేల్సుటాక్సువారు మొత్తం కట్టేసి, తరువాత appeal చేసుకోమంటారు. ఆ విధంగా ప్రభుత్వం చర్యతీసుకుంటుందా? రెండవది- యింతకాలంవరకూ, దీనిని ఏ బేసిస్‌పై allow చేశారు. ఈ 42 లక్షలు ప్రభుత్వం ఏవిధంగా యివ్వవలసి వున్నదని నైజాం అంటున్నారు.

శ్రీ జె. వి. నరసింగరావు :—ఆ వివరాలు పరిశీలించడానికే కమిటీ వేశారు. ఇందులో అడ్వకేట్ జనరల్, డెప్యూటీ సెక్రెటరీ, ఫైనాన్సు, సర్ఫేకాస్ రిప్రిజెంటేటివ్- వున్నారు. సత్వరమే చర్యతీసుకోమని మేముకూడా కమిటీకి వ్రాస్తున్నాం.

శ్రీ జి. సి. వెంకన్న :....సాధారణంగా ఒక చిన్న రైతు బాకీవుండడం. ప్రభుత్వం అతనికి యివ్వవలసింది కొంతవుండడం వుంటుంది. రైతు నుండి రావలసినదానికి జప్తులుకూడా చేస్తూవుంటారు నైజాంగారి విషయంలో మాత్రం యింతకాలంగా ఎందుకని. ఎటువంటి చర్యతీసుకోకుండా వూరుకున్నారు?

శ్రీ జె. వి. నరసింగరావు :—వారిచేతిలో ప్రభుత్వం వున్నప్పటినుండి, కొన్ని ప్రివిలేజెస్ వున్నాయి. ఆ వివరాలను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకొనడానికే కమిటీని వేశాము. వారికేమిరావాలి, మనకేమిరావాలనేది లెక్కలు సేకరించిన తరువాత, తుదితీర్పు తీసుకునే అవకాశం వున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ కమిటీని ఏ తేదీన వేశారు; యింతవరకు వారు జరిపిన పరిశీలన ఏమిటి; ఇంకా ఎంత టైము పడుతుంది. పరిశీలన పూర్తిచేయడానికి?

శ్రీ జె. వి. నరసింగరావు :—1-2-64 న కమిటీని వేశారు. కొంత ఆలస్యం అయింది. మనవిజేశాను, సత్వరమే చర్యలు తీసుకోమని వారికి వ్రాశాము. 19-3-68 న మీట్ అయ్యారు. తరువాత 3 మాసాలనుంచి మీట్ అయినట్లుగా తోగట్టాలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—13 లక్షల 48 వేలు నైజాంనుంచి P.W.D. కి రావాలన్నారు. నైజాం 42 లక్షలు గవర్నమెంటునుండి తమకు రావాలన్నారు. ఇది వారు ఎప్పుడు లేవదీశారు? ఇంత యివ్వాలి గవర్నమెంటుకు అన్నప్పుడు లేవదీశారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇంకా ఎన్నోవున్నాయి. ఇవన్నీ పరిశీలన చేయడానికే కమిటీ వేయబడింది. సత్వరమే ఒక నిర్ణయానికి రావలసినదిగా గవర్నమెంటుకూడా వారిని అడుగుతున్నది.

శ్రీ జి. వెంకటరెడ్డి :—వారు యీ dispute ఎప్పుడు లేవదీశారు? 13 లక్షలు ఎప్పటినుండి బాకీవున్నారు?

శ్రీ జె. వి. నరసింగరావు :—డిసెంబర్, 67 వరకు. ఈ dispute గూర్చి పరిశీలించడానికే కమిటీ 64 లో వేయబడింది.

డాక్టర్ టి. యస్. మూర్తి :— సత్వరమే. సత్వరమే అంటున్నారు. సత్వరం అంటే—ఎన్ని సంవత్సరాలు, ఎన్ని నెలలు, ఎన్ని వారాలు, ఎన్నిరోజులు? 1964 నుండి 1968 వరకే కూడా సత్వరమేనా?

Sri J. V. Narasinga Rao :—It all depends upon the facts of the case. If the facts are very complicated involving reference to several documents-even some ancient documents-it takes naturally some more time.

శ్రీ కె. సి. రంగయ్యశెట్టి (సింగన్నమాల) :— ఆ కమిటీ సభ్యులెవరు వారు గనుక త్వరగా పరిశీలన చేయకపోతే, కొత్త కమిటీని వేసి సత్వరమే చర్య తీసుకునే ప్రయత్నం చేస్తారా?

Sri J. V. Narasinga Rao :—Deputy Secretary, Finance; representative of the Accountant General; representative of the Sarf-e-khas representative of the concerned Government Department వారిని సత్వరమే ఒక నిర్ణయం తీసుకోవలసినదిగా గవర్నమెంటు కోరుతున్నది.

Sri G. Sivaiah :—It has just now been stated that about Rs. 13 lakhs have to be paid for water tax by the Nizam administration; that is likely to be set off. వారు ఏ department నుండి తమకు ఇవ్వాలని claim చేస్తున్నారు ? Very good, Sir. Is it in connection with the same department or different departments.

Sri J·V. Narasing Rao :- - It is not the same department·

Sri G. Sivaiah :—If it is a different department we have a right to collect the amount. Let them go against the other departments that is a separate issue. Why should we hesitate to collect the amount from the Nizam ?

Sri J· V. Narasing Rao :— Government have constituted a Committee as I have already stated.

Sri G· Sivaiah :— Why should we go to the extent of constituting a Committee ?

Sri K. Brahmananda Reddy :— Mr. Sivaiah is right when he says that అయితే వారి claims వారు రుజువు చేసుకోవలసి వున్నది. But somehow or other a Committee has been appointed; ఆయన Ruler గా వుండడంవల్ల కొన్ని rights వుంటూవచ్చాయి. ఈ విషయాలన్నీ ఇందులో వున్నాయి. Anyway let us ask the Committee to expedite it in the next 5 or 6 months and let us know where we are.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల) మనకు రావలసిన 13 లక్షలకు కమిటీ వేశాము. నైజాంకు రావలసిన 42 లక్షలకు వారొక కమిటీని వేశారా, మన దగ్గర నుంచి రాబట్టుకొనడానికి ?

శ్రీ జె. వి. నరసింగరావు :—వారు తమ claim ఏమిటో చెప్పారు, దీనికి కమిటీ ఏమి వుంటుంది.

శ్రీ ఎస్. వేమయ్య :—కమిటీ వేశారు, సదుద్దేశంతోనే వేశారనుకోవచ్చు. కమిటీ meet అయి ఏ ఏ claims ను finalise చేసింది. యిదేమైనా పర్మనెంట్ కమిటీయా, terms of reference లో ఫలానా తేదీలోగా వారి పని పూర్తి చేయాలనేదేమైనా వున్నదా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ప్రత్యేక ప్రశ్న వేస్తే ఆ వివరాలు తెలియజేస్తాను.

## BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—Questions and Answers are over. Now we take up consideration of the Andhra Pradesh Special Powers (Press) Bill, 1968·

శ్రీ జి. లచ్చన్న :— తమకొక మనవి. 9-30 గంIIలకి బిజినెస్ అడ్వయిజరీ కమిటీ meet అవుతున్నది. అది అయిన తరువాత, యీ business take up చేస్తే బాగుంటుందిగదా.

Mr. Speaker — I agree with you Because we are having Business Advisory Committee at 9-30 only for consideration of this matter, there is no point in taking up earlier. After the Bussiness Advisory Committe meeting we will meet again at 10-15 a. m.

Sri K. Brahmananda Reddy :— My humble submission to you is so far as this matter is concerned, it is coming to-day, there is no dispute because it is settled previously.

Mr. Speaker :—There is no dispute about the consideration of the Bill. But how many days are we meeting and when should we finish consideration of this matter have to be decided. No doubt this Bill has been included in the agenda and permission has also been given for publication and all that. There is no dispute. But how and when should we finish it ? For that purpose, the Business Advisory Committee is at liberty to take any decision it wants.

Sri K. Brahmananda Reddy :—The House can continue discussion.

Mr. Speaker :—When the Leader of the Opposition and all the important people want to speak and the Chief Minister is moving the Bill, it may not be proper to take up discussion.

Sri K. Brahmananda Reddy :—I entirely agree. The point is—so far as this Bill is concerned there is no dispute. It was settled that it should be taken up to-day. So far as the other matters are concerned on which you have been supposed to have made some remarks, that point may be considered.

శ్రీ జి. లచ్చన్న :—ఆ point వచ్చినప్పుడు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో Bill draft లేదు, యిది single clause Bill ; ఎవరికీ అభ్యంతరం వుండదు, ఫర్వాలేదు అని ముఖ్యమంత్రిగారు చెప్పారు బిల్లు యొక్క స్వరూపం చూడనిదే దానిని అంగీకరించడమనే సమస్య లేదు. దయచేసి యీ విషయం note చేయండని కూడా చెప్పాము. అందువల్ల 'దీనిలో dispute లేదు' అనేమాటకు ఆస్కారం లేదు. 'బిల్లు చూడనిదే మేము అంగీకరించము' అని స్పష్టంగా చెప్పాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : వారినొకసారి బిజినెస్ అడ్వయిజరీ కమిటీ ప్రొసీడింగ్స్ చూడమనండి.

శ్రీ జి. లచ్చన్న :—సాక్ష్యం అక్కరలేదు. నేను బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో అంగీకరించినట్లు భావించడానికి వీలులేదు అని వారినే చెప్పమనండి. దాని స్వరూపం చూడనిదే మూడు రీడింగులు అంగీకరించడమనేది లేదని స్పష్టంగా నేను చెప్పాను. నేను చెప్పలేదని చెప్పమనండి వారిని.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు అనలేదని నేనిప్పుడు అన్నానా ?

శ్రీ జి. లచ్చన్న :—అందువల్ల dispute వున్నదన్నమాట నిజమని మనవి జేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు అన్నారు. కాని, 17th న యీ బిల్లు తీసుకుందామని చివరకు నిర్ణయం జరిగింది.

శ్రీ జి. లచ్చన్న :—ఇంక స్పీకర్‌గారిని అయ్యా మా ప్రొసీడింగ్స్ కన్‌ఫర్మేషన్‌కి పంపించండి అని కోరుకోవాలి. 'నేను అంగీకరించాను అని భావించడానికి వీలులేదు' అని వారిని స్పష్టంగా చెప్పమనండి. ఇది dispute అవుతుందా, కాదా ? వారు లాయర్ కూడా చెప్పమనండి.

Mr. Speaker :—My purpose here is only to settle disputes between various sections of the House. Differences do crop up naturally. As far as I remember, with reference to the proceedings which had been reduced to writing it is not always that we are very correct meticulously. We should have some understanding; we have to take into consideration the concensus of opinion. It is not possible to reduce to writing every word.

Sri K. Brahmananda Reddy :—It is not also possible that the concurrence of each member is a condition precedent for it.

శ్రీ జి. లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు latest observation చాలా ప్రమాదకరమైనది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Business Advisory Committee subject నిర్ణయించిన మాత్రంచేత మేము ఒప్పుకున్నామని అర్థం కాదు.

Mr. Speaker :—As far as I know, so far this House is concerned and the Business Advisory Committee is concerned, we have been coming to unanimous decision without any difference. That is one thing. The second thing is, to be on the safe side the proceedings or the Business Advisory Committee are reduced to writing, we have been taking the approval of the members consent, as far as possible, before announcement.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నేను చెప్పేది ఏమిటంటే Business Advisory Committee లో ఈ subject discuss చేయడానికి నిర్ణయించిన తరువాత అక్కడ ఒప్పుకున్నారు కాబట్టి ఇక్కడ ఒప్పుకున్నారని కాదు. We have got every right to discuss or reject or whatever it maybe.

Mr. Speaker :—What happens is that the decisions at the Business Advisory Committee have been reduced to writing.

శ్రీ కె. బ్రహ్మానందరెడి :— నేను నిన్న కూడా మనవిచేసాను —17 వ తారీఖున ఈ బిల్లుపై ఏ డిస్కషన్ పెట్టుకున్నా రేపు పెట్టుకోవచ్చునని చెప్పాను.

శ్రీ సి. వి. కె. రావు :— Business Advisory Committee ఒప్పుకున్న subjects పై కూడా నిన్నటి రోజున తర్జన భర్జన జరిగింది. పేపర్లలో చదివే ఉంటారు—చర్చకు అవకాశం ఇస్తాం అన్నది.

మిస్టర్ స్పీకర్ :— ఏ విషయం—

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రష్యా పాకిస్తాన్‌కు ఆయుధ సప్లై విషయంలో—

Mr. Speaker :— One thing I may tell for the information of the Members. If any kind of commitment, promise or assurance was given by the Presiding Officer, there is no question of consulting anybody in this House. It is the responsibility of the Speaker to see that that item is included in the agenda. If any one of the hon. Members can show from the Proceedings or with reference to the tape-recorder that I have given any kind of assurance, whatever has taken place irrespective of the nature of the business, I am prepared to give him an opportunity. What I said was, if I remember correct and I stick on to that--that it cannot come in the shape of an adjournment motion. Then Sri Badri Vishal Pitti said that on the previous occasions, these things, though they were the Central Subjects, were

considered. I said, when China committed aggression, when Pakistan committed aggression, resolutions were passed not in the shape of it. Ultimately what I advised was, in consultation of the leader of the House, the opposition party leaders should all sit together and come to some kind of understanding. That is what I said, if I remember correct. Another thing I may again tell the House, there is no difference of opinion that every one of us here is interested in the welfare of our Nation. There are things which can be discussed openly and there are things which ought not to be discussed openly. Now it is a very delicate question on delicate ground. Please do not misunderstand me. I know, all of you are interested in the welfare of this Nation. At the same time, let us not do certain things which are not in the interests of the Nation. We will be doing more disservice to the Nation than doing service to the Nation. That is exactly the reason why I asked all the leaders of the opposition parties and the leader of the House to sit together and come to some understanding. That is what I said. If still, you say, I gave an assurance or promise, I can't help.

Sri C. V. K. Rao :— The opinion of the House may be taken, whatever the Sub-Committee or the Committe says.

Mr. Speaker :— If it is the question of taking the House into confidence, it must be in-camera proceedings. Nobody can be permitted inside the House. I do not know, whether such contingency or such an emergency has arisen in this country.

Sri C. V. K. Rao :— That in-camera business is doing much harm, Sir.

Mr. Speaker :— That is why I said there is no question of taking the entire House into confidence.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— ఇపుడు ఈ విషయం కొంచెం అప్రస్తుతం, మనం డిస్కస్ చేస్తున్న విషయం నుంచి ప్రక్కదారిని పట్టినట్లు ఉన్నది. Press Bill గురించి మాట్లాడుతున్నాము. Introduce చేయడమనేది ఒక అర గంట ఆలస్యమైనందువల్ల ప్రమాదం ఉంటుందని అనుకోను. అక్కడ కూర్చుని మాట్లాడి ఒక నిర్ణయానికి రావచ్చు.

Mr. Speaker :—That is why I have agreed with that.

Sri C. V. K. Rao :—I request you to clarify the position. Is the Business Advisory Committee going to meet in order to decide whether the Press Bill is to be introduced in this House or not. If that were so, I have my own opinion. It cannot be in-camera discussion, with due respect to my friends.

Mr. Speaker :—So far as the Business Advisory Committee Meetings are concerned, the Speaker who presides over the Business Advisory Committee decides as to when it should be convened. Whenever he considers it necessary, he convenes the Committee. Then The Committee meets at the instance of the Speaker; they consider items which are to be included in the agenda; they take decisions they will be communicated to the House. Just like that we have got several Committees. They take decisions and place before the House for approval. Ultimately it is only the House which is the final authority and which is supreme in all these things. If Members do not approve the Business Advisory Committe decision, the House can

certainly do whatever it pleases. Similarly Estimates Committee, Public Accounts Committee. etc., etc., etc. We do have some confidence and that is why they are functioning.

Sri C. V. K. Rao :—The Press Bill has never figured in the Business Advisory Committee It has come afterwards when the Chief Minister has come from Delhi. We are opposing it. It concerns the liberty or the Press Sir.

Mr. Speaker :—That is why Mr. Rao, it is not as though it has come after Sri Brahmananda Reddy returned from Delhi. This matter was before the Committee. We considered about it. What decisions were taken and what each member has said I cannot go into that now. What each member has said is not possible for me to remember. It is not as though it has come only after he returned from Delhi. Because he is not a Member of the Business Advisory Committee, he may not be aware of all that transpired. So always leave it to the goodness of the Business Advisory Committee. Ultimately if he is not satisfied with the decision, every member has got the right to represent what he wants to in the House and take a decision.

श्री बदरी विशाल पित्ती :–अध्यक्ष महोदय, यह जो रश्या आयुध सहायता के बारे मे मैं नें सदन मे कभी नहीं कहा हैं कि आप नें स्वीकृति दी थी। मैं नें कहा था आप उस के ऊपर कनसीडरेशन करेंगे। जहां तक प्रेस बिल का सवाल हैं जैसा कि लच्चन्ना साहब ने सुझाव दिया है सदन १५, २० मिनिट के लिए स्थापित कर के इन पर विचार करसकते है। उस के बाद कारोबार को चलाया जा सकता है।

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— వారు చెప్పింది యేమిటంటే సోవియటు–పాకిస్థాన్ ఆయుధ ఒడంబడికకు సంబంధించిన విషయం పై తీర్మానాన్ని చర్చించడానికి అంగీకరించినారని వారనలేదని దానిని కన్సిడరు చేస్తారని మాత్రమే అన్నారని చెప్పారు.

Mr. Speaker :—With reference to the Proceedings of the House, what I said was--even now I stick on to that-the Leaders of Opposition parties in consultation with the Leader of the House will kindly come to some understanding.

श्री बदरी विशाल पित्ती :–बिलकुल यही बात है। मै भी वही कह रहा हुं।

Mr. Speaker :—That is what I said exactly. Even before I left this place I got a copy of this resolution. It looked as though that resolution was not drafted with the consultation of the Leaders of the Opposition Parties and the Leader of the House. Even now it is not late. The leaders of the parties can come together and come to a decision.

Sri K. Brahmananda Reddy :—Let us sit, Sir.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—బిజినెసు అడ్వయిజరీ కమిటీలో ఏకగ్రీవంగా నిర్ణయం చేసి దానిని అమలు జరిపితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—We shall do that there in the Business Advisory Committee room. Let the Members of the Business Advisory Committee go to the Committee room. In the mean while I will dispose of other matters.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, తమరు హరిజన సమస్య పైన డిస్కషనుకు అవకాశం యెప్పుడు యిస్తారు ?

Sri K. Brahmananda Reddy :—Yesterday it was over.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— నిన్న బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కమీషనుపైన చర్చ అయినది కాని హరిజన సమస్య గురించి చాలా బాధలున్నాయి. చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నాయి.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :— మన కొత్తగూడెం పవరు స్టేషనులో ఫైరు యాక్సిడెంటు అయినది. దాదాపు 30 లక్షల రూపాయలు నష్టమైనది అంటున్నారు.

Mr. Speaker :— Please give a notice. The House now stands adjourned till 10-30 A.M.

[The House then adjourned till Half-past-Ten of the Clock].

The House re-assembled at Half past Ten of the Clock

[Mr. Deputy Speaker in the Chair.]

## BUSINESS OF THE HOUSE

Sri C. V. K. Rao :—What is the decision of the Business Advisory Committee.

Mr. Deputy Speaker : —The Speaker will come and give you. In the meanwhile we shall proceed with the Andhra Pradesh Special Powers (Press) Bill.

The Chief Minister will now move the motion for the first reading of the Andhra Pradesh Special Powers (Press) Bill, 1968.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—అధ్యక్షా, రాయలసీమ క్షామ పరిస్థితి గురించి చర్చించాలని అనుకొన్నాము. 4 గంటల టైము కావాలని కోరాము.

Mr. Deputy Speaker :—All that has been decided and the Speaker will come and announce.

## GOVERNMENT BILL

### THE ANDHRA PRADESH SPECIAL POWERS (PRESS) BILL, 1968.

Sri K. Brahmananda Reddy :—Sir, I move :

"That the Andhra Pradesh Special Powers (Press) Bill, 1968. be read a first time. నిన్న move చేస్తూ గౌరవనీయులైన రెవిన్యూ మినిష్టరుగారు దీని విశేషాలు మనవి చేసివుంటారు.

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—చేయలేదు అధ్యక్షా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, Press లో పడే news ని గాని, views ని గాని తాత్కాలికముగా నిలుపుదల చేయడానికి కొన్ని అధికారాలను ప్రభుత్వము తీసుకొనడానికి ఈ బిల్లు ఉద్దేశించబడినది. దేశములో ముఖ్యముగా పంవత్సరము,

సంవత్సరమున్నర నుంచి కొన్ని trends observe చేసినట్లయితే, సరియైన సమాచారము సమయములో ప్రభుత్వము అందచేయ లేకపోవడము వల్లగాని, bonafide గా వుండవనే ఉద్దేశము లేదు. Malafide గా వుండవచ్చు. ఏ విధంగా వున్నప్పటికి ఇది కొంత communal disharmany ని రెచ్చగొట్టే విధంగా వచ్చేటట్లు వుంటే national interest లో, Public order interest లో దానిని అపుదలచేసే అధికారాలు ప్రభుత్వాలకు వుండాలనేది ఈ బిల్లులో ముఖ్యమైనది. Freedom of the press curtail చేస్తున్నామని, constitution యిచ్చిన గ్యారంటీస్ freedom of the individual గాని, freedom of the Press గాని, freedom of the society ని గాని ఏదైన కాని వీటిని unreasonable గా restrict చేసుకొంటున్నామనే అభిప్రాయము ఎవ్వరికీ వుండవలసిన పనిలేదు.

(Mr. Speaker in the Chair)·

Press కు వున్న హక్కు ఆనండి లేక వారికి వున్న స్వేచనుగాని ఏ మాత్రము అరికట్టాలనే ఉద్దేశ్యముతో తలపెట్టిన బిల్లు కాదని మనవిచేస్తున్నాను. Democracy సరిగా function చేయాలనుకొన్నప్పుడు Press effective గా function చేయాలనేది నిర్వివాదాంశము. Press effective గా function చేయాలని అనుకొన్నప్పుడు objective criticism గవర్నమెంటు పాలసీలుగావచ్చు, గవర్నమెంటు ప్రోగ్రామ్స్ కావచ్చు. ప్రభుత్వము యిచ్చే ఉత్తర్వులు కావచ్చు. సంఘములో అనేక రకాలైన అభిప్రాయాలు ఇచ్చినపుడు దానికి criticism వుండవలసినదే. వుండడముకూడ మంచిదే. Press ని guage చేస్తున్నారనో, press freedom ని unreasonable గా curtail చేస్తున్నారనో అనుకోవలసిన అవసరము ఏ మాత్రము లేదని మనవిచేస్తున్నాను అధ్యక్షా. చాల situations లో మన రాష్ట్రములోనేకాదు దేశము మొత్తముమీద కొన్నిసార్లు ఇటువంటి publications వల్ల పరిస్థితులు కొంచెము ఉద్రిక్తమవుతున్నవనేది చాలమంది అభిప్రాయము. ఒక్కొక్కసారి public order interest లో it may become necessary to see that anything which will affect this communal relations adversely or which create tension or which incite the people should be prohibited at the earliest moment. ఇది unconstitutional గా గాని, illegal గా గాని ఏమీ లేదు. constitution లో Art. 19 చూసినా, ఇంకొక article చూసినప్పటికి reasonable restrictions కి తావు వున్నది. Practically so far as the main provisions are concerned, the wording is practically the same. Punjab Special Powers (Press) Act, 1956 లో pass చేశారు. Pass చేసిన తరువాత — it is questioned in the Supreme Court also. వారు introduce చేసినపుడు Government of India permission తీసుకొన్నారు. President sanction తీసుకొన్న తరువాత Bill ను introduce చేసి pass చేశారు. Pass చేసిన తరువాత it was questioned in the Supreme Court and the Supreme Court helds that it is coustitutional.

Sri G. Sivayya :—The Supreme Court held it on different conditions. The Supreme Court referred to conditions existing in the

Punjab during those days and particularly the Akali Dal consequent on its threat to bring about communal feelings. All such things were taken into account.

Sri C. V. K. Rao :—I hope the Minister will argue with the Supreme Court that because they allowed the Punjab Act they may as well allow our Bill also.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—సుప్రీంకోర్టులో క్వశ్చన్ చేస్తే-The Supreme court did not uphold the objection but uphold the Act. ఇంకొక విషయం దీనిలో ముఖ్యంగా గమనించవలసింది కావలసిన సేఫ్‌గార్డ్సు పెట్టటం జరిగింది. ఏదైనా ఇటువంటి ఉత్తర్వు సంఘం యొక్క శ్రేయస్సు విషయం వచ్చినప్పుడు ఇది రెండు నెలల వరకు వుంటుందనేది చట్టంలో పెట్టటం జరిగింది. దానికంటె ముఖ్యమైనది ప్రభుత్వంకాని, ప్రభుత్వం నియమించిన అధికారి కాని ఏదైనా ఇటువంటి ఉత్తర్వు చేసినప్పుడు at any time after that స్పెసిఫికుగా హైకోర్టుకు కూడా పవర్ ఇవ్వటం జరిగింది. వారు చూడవచ్చు. Within sixty days they may go to the High Court. హైకోర్టుకు పవర్ ఇచ్చాము. కాబట్టి నేను మనవిచేసేది ఇప్పుడు యాబ్సెల్యూట్ పవర్, అన్‌కంట్రోల్డ్ పవర్ ప్రభుత్వం తీసుకోవాలనే సంకల్పంలో వుందనే దురభిప్రాయం వుంటే అది కాదని మనవి చేస్తున్నాను. తరువాత యింకో విషయం ముఖ్యంగా గమనించవలసింది దీనిపైన నేషనల్ ఇంటెగ్రేషన్ కౌన్సిలువారు శ్రీనగర్‌లో కలిసినప్పుడు దాదాపు స్వతంత్ర పార్టీ. ఎస్. ఎస్. పి. లేదనుకుంటాను—స్వతంత్రపార్టీ ముఖ్యమంత్రి నాట్ యాజ్ ఎ పార్టీ హి రిప్రజెంటెడ్ – అందరూ యునానిమస్‌గా ఈ తీర్మానం చేయడం జరిగింది. మనం గమనంలో పెట్టుకోవలసింది ఏదో స్థానికంగా ప్రభుత్వానికి అధికారం వుంటున్నది, కాంగ్రెసు ప్రభుత్వం యింకా యింకొకరిపైన నడపటానికి ప్రయత్నం చేస్తున్నదనే అభిప్రాయం వుండవలసిన పనిలేదు. We are anxious that even in other States, the Governments which are of other disposition other than Congress, for instance కేరళలో వుంది, మద్రాసులో వుంది, ఒరిస్సాలోవుంది, ఆ ప్రభుత్వమూ, ఈ ప్రభుత్వము అని కాకుండా వున్న పంజాబులో వుంది. దేశ శ్రేయస్సు దృష్ట్యా వారు కూడా ఈ అధికారం తీసుకోవాలని అందరూ అభిప్రాయపడుతున్నాము, ఫ్రీడమ్ వున్నప్పటికీ ఇంటర్నల్ సెక్యూరిటీ, ఎక్స్‌టర్నల్ సెక్యూరిటి, నేషనల్ ఇంటిగ్రేషన్ అవసరం. ఏ ప్రభుత్వం రానివ్వండి, యే ప్రభుత్వం పోనివ్వండి, పబ్లిక్ ఆర్డర్ ప్రధానంగా చూసుకోవాలి; దానిపైన ఆధార పడివుంది ఇంటర్నల్ సెక్యూరిటి. ఇంటర్నల్ సెక్యూరిటీ పైన ఆధారపడి వుంది ఎక్స్‌టర్నల్ సెక్యూరిటి. ఎక్స్‌టర్నల్ సెక్యూరిటీపైన ఆధారపడి వుంది నేషనల్ ఇంటగ్రేషన్. కనుక పబ్లిక్ ఆర్డర్ వుండటం అవసరమని మనవిచేస్తున్నాము. అసలు ప్రభుత్వ జోక్యం అవసరం లేకుండా ఇటువంటి చట్టం వున్నప్పటికీ కూడా కరెక్టివ్‌గా, డిటరెంట్‌గా పనిచేయటానికి అవకాశం వుంది. ఏదో అపోజిషన్‌డ్ పక్ష్యాలు కాని, ఇతరులు కాని ప్రభుత్వ దృక్పథం ప్రెస్‌యొక్క ఫ్రీడమ్ను కర్టైల్ చేయాలనేది అని అనుకొంటే అది పొరపాటు. అది ప్రభుత్వానికి కూడ నష్టం. Press is a medium of communication mostly for the Government and its policies and programmes so that they can put the congress

policies and programmes good or bad into the public. పేపర్స్ ఒక్క అపోజిషన్‌కే ఉపయోగపడతాయి. ఇంకోరికి ఉపయోగపడవు అని అనుకొంటే పొరపాటు. I am second to none, Sir, in saying that the freedom of the press must be assured subject only to reasonable restrictions which are in the nation's interests. అని నేను మనవిచేస్తూ వారు దయతో మీరు చెప్పేవిషయాలు చెప్పినప్పటికీ ఈవిధమైన దృక్పథంపెట్టుకొని చెప్పవలసిందిగా కోరుతున్నాను. దీనిని ఏదో పార్షియల్‌గా చేస్తున్నామనే భావం ఎవరికీ వుండవలసిన పనిలేదు. ఇది దేశ వ్యాప్తంగా కావాలని కోరుకొంటున్నాను. మన ప్రెస్‌లో వచ్చిన సమాచారం బట్టి నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిలు మీటింగు అయిన తరువాత కేంద్ర ప్రభుత్వం—క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కొంత వున్నా, ప్రెస్‌కు సంబంధించినవి కాక పోవచ్చు. ఎప్పుడైతే నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిలు జరిగిందో, అక్కడ గౌరవ సభ్యులు చెప్పిన ఉపన్యాసాలు అనుకోండి, అభిప్రాయాలు అనుకోండి ఏదైనా కేవలం తీర్మానం చేసినా ప్రయోజనం లేదు. తీర్మానం వల్ల సత్ఫలితాలు ఏర్పడవు. ఏది తీర్మానం చేశామో అది అమలు పరచటానికి వెంటనే కేంద్ర ప్రభుత్వము అయితే కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వాలు అయితే రాష్ట్రప్రభుత్వాలు తగు చర్య తీసుకోవడం గొప్ప మాట. నేను మొదటనే నా దగ్గరున్న అనాఫిషియలు సమ్మరి గౌరవ సభ్యులకు అందచేశాను. నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్ అఫిషియల్ ప్రొసీడింగ్స్ వచ్చాయి. వాటిని గౌరవసభ్యులు వెళ్ళేలోగానే వారికి అందేట్లుచూస్తాను. గోపాల కృష్ణయ్యగారు ప్రింట్ చేయించమన్నారు. అవసరం అయితే ప్రింట్‌కూడా చేయించి పంపుతాము. కనుక నేను వినయపూర్వకంగా మనవిచేసేది ఈ దృష్టిలో ఆలోచించి దీనిలోని సాధకబాధకాలను చెప్పవలసిందిగా కోరుతూ ఈ బిల్లును యింట్రడ్యూస్ చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—సెలక్టు కమిటీకి రిఫర్ చేస్తామనే భాగాన్ని ముఖ్యమంత్రి గారు చెప్పలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—స్పీకర్‌గారు ఎనౌన్స్ చేస్తారని నేను చెప్పలేదు. ఇప్పుడే అన్ని పార్టీల నాయకులు కలిసి ఒక అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎవరూ కూడా ఇది ముఖ్యమైన బిల్లు కాదనుకోరు. మనం ఏదో రష్ చేశామనే అభిప్రాయం ఎవరికి వుండవలసిన అవసరంలేదు. ఆనాలోచితంగా, తొందరగా మేము పాస్ చేసామనే అపవాదు రాకూడదని దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని నిర్ణయించాము. ఇక్కడ ఇప్పుడు ఒక గంట చర్చించిన తరువాత దీనిని సెలక్టు కమిటీకి పంపాలని వారి ప్రతిపాదనను అంగీకరించాను. ఏం చేస్తాం? ఇంతమంది చెప్పినప్పుడు ఒప్పుకోవడం సబబుగా వుంటుందని—అన్ని విషయాలలోనూ అని అనుకోకండి—మంచిగా వుంటుందని దీనికి అంగీకరించడం జరిగింది. ఇప్పుడే పాస్ చేయాలను కొంటే డిక్టటోరియల్ టెన్డన్సీస్. డిక్టేటర్ వ్ అనే మాటలకు తావు యివ్వడం అవుతుందేమోనని. అది మంచిది కాదనుకొని దీనిని గౌరవసభ్యులు కోరిన ప్రకారం సెలక్టు కమిటీకి పంపటానికి అంగీకరించటం జరిగింది. దీనినిక్కడ ఒక గంట చర్చించిన తరువాత సెలక్టు కమిటీకి పంపితే వచ్చే సెషన్‌లో చర్చించుకొని పాస్ చేసుకోడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—ముఖ్యమంత్రిగారి సౌమ్యానికి నేను ముగ్ధుడిని అయ్యాను. కాని యిక్కడ ప్రబలమైన అనుమానం కలగుతున్నది.

మిస్టర్ స్పీకర్ :—మీ అనుమానాలు తీరేవి కావు :

శ్రీ సి. వి. కె. రావు :—వారు తీర్చకపోతే మేమే తీర్చుకోటానికి ప్రయత్నం చేస్తాము. కొన్ని పత్రికలలో వచ్చిన తగువు మూలంగా ఈ బిల్లు తెచ్చారా అనే అనుమానంగా వుంది తిమ్మారెడ్డిగారు....అనే మాటను చెప్పకపోయినా ...

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : –ఈ బిల్లు ప్రెసిడెంట్ శాంక్షనయే వస్తే యీ సందేహాలకు తావు లేకుండా పోయేది. ఇది ఎలాగూ సెలక్టు కమిటీకి పోతున్నది. అక్కడ సెంటెన్స్ బై సెంటెన్స్ చూడవచ్చు. తరువాత యిక్కడ చర్చించు కోవచ్చు.

మిస్టర్ స్పీకర్ :—రాఘవరెడ్డిగారు ఏదో చెప్పబోతున్నారు ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఈ National Integration Council యొక్క report తెలుగులోకి translate చేయించి ఆ కాపీలను అందరికీ circulate చేయించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The Government may get them translated into Telugu.

Sri K. Brahmananda Reddy :—I have no objection if the hon. Members want them. That may be cyclostyled and given. సైక్లోస్టయిల్ తీయించి ఇంగ్లీషు కాపీలు తీయించవచ్చు. వారికి బాగానే ఇంగ్లీషు వస్తుంది. అంతా చదువుతారనుకోండి. కొంత టైం కావాలండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—పర్వాలేదు. సైక్లోస్టయిల్ కాపీలైనా పర్వాలేదు. కాని తెలుగులో చేయిస్తే కొంత ఉపయోగంగా వుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చేయిద్దామండి. తెలుగులో తరువాత.

## ANNOUNCEMENT

*re* : Decisions of the Business Advisory Committee.

Mr. Speaker :—I am to announce to the House the decisions of the Business Advisory Committee held today.

17-7-1968. 1. The Andhra Pradesh Special Power (Press) Bill, 1968 will be considered by the House upto 11.30 a.m to day and then it will be referred to Select Committee.

2. Discussion on drought conditions will be discussed by the House from 11.30 a.m. to 1.30 p. m. today.

3. Half-an-hour discussion on Banjar Lands in Rebaka village will be taken up today from 1 30 p.m. to 2.00 p. m.

18-7-1968 1. Discussion on drought conditions will be continued.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, అసలు Business Advisory Committee లో తమరు కొద్ది కాలమే దీనికి ఒక గంటే నిర్ణయించారు. సరిపోదేమోనండీ.

ఎందుకంటే ఇది ఈ freedom of press కు కాని, freedom of expression కు సంబంధించినవి కదండి.

మిస్టర్ స్పీకర్ :—వారందరూ ఏమి అభిప్రాయపడుతున్నారంటే........సరే యిది ఎటయినా Select Committee కి పోతుంది, Select Committee నుంచి వచ్చిన తరువాత మనం కావలసివుంటే, ఒక రోజో, రెండు రోజులో, మూడురోజులో, నాలుగు రోజులో దీర్ఘంగా చర్చలు జరుపుకోవచ్చును. రాష్ట్రం అంతటా కూడా అసలు వర్షాలు లేనటువంటి కారణంచేత పరిస్థితులు చాలా మరీ తీవ్రంగా వున్నాయి. కాబట్టి, దానిగురించి ఎక్కువకాలం కేటాయిస్తే బాగుంటుందని వారి అభిప్రాయం.

శ్రీ సి. వి. కె. రావు :—దానికి నా అభ్యంతరం ఏమీ లేదు.

Mr. Speaker :—Please give me notice. I will ask the Minister to make a statement tomorrow.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అనంతపురం జిల్లాలో ఒక పోలీసు S. I. ని గురించి 10, 15 మందిమి మీ నోటీసుకు తీసుకువచ్చాము.

Mr. Speaker :—Please give me notice.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇచ్చామండి, ఇది ఎజండాలో include చేసివుందండి.

Mr. Speaker :—The statement will be made tomorrow.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు (తాడిపత్రి) :—మేము మా అనంతపురం జిల్లాలో జరిగిన పోలీసు దౌర్జన్యంగురించి, పోలీసు S. I. గురించి ఒక notice యిచ్చామండి ...దానిగురించి.

Mr. Speaker :—That will be called tomorrow. The Chief Minister will make a statement.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏ district అది ?

మిస్టర్ స్పీకర్ :—Anantapur District Police పైన ఏదో notice ఇచ్చామంటున్నారు. Regarding discussion on the resolution of Russia giving aid to Pakistan, the Business Advisory Committee felt that this is not the proper time to take up that matter for consideration and that is why that is being postponed. It may be taken up next time or it may not be taken up.

Dr. T. V. S. Chalapathi Rao :—What about the White Paper.

Mr. Speaker :—It will be taken up in the next Session.

Sri C. V. K. Rao :—Sir, if it will be taken up in the next Session, it will become a black paper.

Mr. Speaker :—Nothing will become black

శ్రీ బద్రివిశాల్ పిట్టి :—Short discussion విషయంలో ఏమి order ఇచ్చారు? Communal disturbances విషయంలో........

Mr. Speaker :—That will also be taken up in the next Session.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, సూళ్లూరుపేటలో అభిరామ కాటన్ మిల్స్ గురించి ఒక adjournment motion యిచ్చాము. వారు ఆ మిల్లును close చేసేసి, 11 మందిని dismiss చేశారు. వాళ్లేదో ఆదివారం సెలవు అడిగారని చెప్పి వాళ్లను—

Mr. Speaker: If I remember correct.. నిన్న రాత్రి ఆ file నాకు వచ్చినట్లుంది. I disallowed it and I have sent that file to the Government to take immediate action and to see something is done on that

శ్రీ సి జంగారెడ్డి :—అధ్యక్షా, 8 రోజులనుంచి. దండా నాగభూషణరావు గారు Ex-M. L. A. Labour leader అజంజాహీ మిల్సులో పనిచేసేవారిని 535 మందిని retrench చేసినారని, ఆ సందర్భంగా నిరహారదీక్ష పడుతున్నారని. ఆయన స్థితి చాలా సీరియస్‌గా వున్నదని యిప్పుడే telegram వచ్చింది.

Mr.Speaker :—I will ask them to take immediate action, in the matter.

శ్రీ జి. లచ్చన్న :—మునుస్వామిగారు ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ విషయంలో తాము ruling యిచ్చారు. Statement వల్ల ఏమీకాదు. దాని మీద వారు యిచ్చినదేమంటే ఆ అభిరామా కాటన్ మిల్సులో ఒక 11 మందిని sudden గా అనవసరంగా retrench చేసినారు అంతేకాకుండా ఎందుకు retrench చేశారు అని అన్నందుకేమైనా దానిని close చేశారని వారి information. Labour Minister గారు వీలైతే Collector గారిని ఫోనులో contact చేసి position ఏమైనా తెలుసుకొని, information తీసుకుని enlighten చేస్తే బాగుంటుందేమోనని చెప్పి—

Mr. Speaker :—I will ask him to make a statement tomorrow if possible.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వరంగల్లులోని ఆజంజాహీ మిల్సు విషయంలో నాగభూషణంగారు ఉపవాసాలు చేస్తున్నారు. అని మేము Call attention notice యిచ్చాము. ఈ వేళ వస్తుందన్నారు. నిన్నరాలేదు. ఈవేళరాలేదు అందు కోసము....

Mr. Speaker :—I do not think it is disallowed.

Sri Vavilala Gopalakrishnaiah :—It is allowed, Sir ?

Mr. Speaker :—If it is admitted, it will be called tomorrow' Any Member can bring such of these things to my notice which were admitted and not called and they will be called tomorrow.

Sri Vavilala Gopalakrishnaiah .—Thank you, Sir.

శ్రీ సి. జంగారెడ్డి :—ఆ విషయంలో గవర్నమెంటును వెంటనే intervene అయి అదేదో చెప్పమనండి Sir. లేకపోతే ఆయన ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉన్నది. అందువల్ల దయచేసి దాని విషయమై ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకోవాలి.

## GOVERNMENT BILL

*re:* The Andhra Pradesh Special Powers (Press) Bill, 1968.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, ఈ Press Bill యొక్క ఆవశ్యకత లేదని అసలు ఈ బిల్లును యిప్పుడు తీసుకురావలసిన అవసరం, ఆవశ్యకత లేదని దీని గురించిన నా అభిప్రాయము అని చెప్తూ ఇందులో నేనొక విషయం మాత్రం చెప్ప దలచుకున్నాను. మానవత్వం కల్గిన ఏవ్యక్తి అయినా సరే మతద్వేషాన్ని కాని కులతత్వాన్ని కాని, కుల దురహంకారాన్ని కాని ప్రేరేపణ చేసే అవకాశాలు వుండాలని కోరగల్గిన వ్యక్తి సమాజంలో వుండడని నా విశ్వాసం. మానవత్వం కలిగిన ఏ వ్యక్తి అయినా సరే సమాజంలో మత విద్వేషాలను కులవిద్వేషాలను, వ్యక్తి విద్వేషాలను రెచ్చగొట్టి సమాజంలో అరాచకానికి తావుండాలనే అభిప్రాయం ఎవరికీ వుండదని సంపూర్ణంగా విశ్వసించడానికి ఈ విషయంలో ఎవరికీ భిన్నాభిప్రాయం వుండదని నా విశ్వాసం. అందువల్ల ఇప్పుడు ఈ Press Bill ను తీసుకు రావలసిన అవసరం లేదని చెప్పినంత మాత్రాన కులతత్వాన్ని, మత దురహంకారాన్ని రెచ్చకొట్టడానికి మీరు దోహదం యిస్తున్నారనే దురభిప్రాయం సభానాయకులకుగాని, లేక ఎవరికైనా కాని కలుగకూడదు. అటువంటి అభిప్రాయం కలిగితే అది న్యాయం కాదని నేను మనవి చేస్తున్నాను. ఇక పోతే ఇపుడు The Andhra Pradesh Special Powers (Press) Bill అనే దాని ప్రవేశ పెడుతున్నాము. Special Powers అనేవి ఎప్పుడు అవసరం ? అవి ప్రభుత్వానికి ఎప్పుడు, ఎక్కడ అవసరం ? ప్రత్యేక పరిస్థితులలో, ప్రభుత్వానికి ఒకానొక విధమైన సందర్భాలలో తప్పనిసరిగా కొన్ని ప్రత్యేకాధికారాలు వుండవలసిన అవసరం వున్నది. సిద్ధాంతా రీత్యా దానికి కూడా నేను వ్యతిరేకించడం లేదు, కాదనడం లేదు. కాని వాస్తవానికి ఎటువంటి సందర్భాలలో ఈ special powers వుండాలి ? సాధారణమైనటువంటి చట్టాలవల్ల ఈ నాటి సమాజ పరిస్థితులను మనం చక్కదిద్దలేక పోతున్నామనేది, ప్రభుత్వం అనుకుంటున్నప్పుడు, ఏ పరిస్థితిలోనైనా సరే సమాజంలో ఈ నాడున్నటువంటి శాంతి భద్రతలను కాపాడడానికి తనకు శక్తి చాలడం లేదని ప్రభుత్వం ప్రకటించినప్పుడు ప్రత్యేకాధికారాలను గురించి శాసనసభను కోరవలసిన అవసరం ఏర్పడుతుంది కాని, సాధారణ పరిస్థితులలో మాత్రం special powers అనేవి కోరుకోవడం ఇది అసాధారణమైన కోరిక అని మాత్రం అని నేను మనవిచేస్తున్నాను. ఇదివరకు ఎక్కడా చరిత్రలో జరగలేదు ఈ విధంగా. అది యిక్కడ ఎందుకు జరుగుతున్నదో, ఇప్పుడే ముఖ్యమంత్రిగారు మనకు తెలియచేశారు. 1956 లో Punjab లో యిటువంటి చట్టం చేయబడిందని చెప్పారు. అక్కడ ఒకవేళ ఒక తప్పు జరిగితే, యిక్కడ ఆ తప్పే మనం చేయాలని చెప్పుకొనే పరిస్థితి మాత్రం అది సరైనటువంటిది కాదు. వాస్తవానికి అది సక్రమమైనటువంటి విధానం కాదు. అధ్యక్షా, ఈనాడు మీకు తెలియనిది కాదు. Emergency అనేది withdraw చేసినది ఒకసారి మన కేంద్ర ప్రభుత్వం. Emergency పరిస్థితులు. ఈనాడు దేశంలో emergency పరిస్థితులు లేవు. Emergency ని ఉపసంహరించుకోవాలని ఒక ప్రక్క కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన

తరువాత ఇప్పుడు ఈ అత్యవసర పరిస్థితి యిక్కడ వచ్చిందంటారా? వచ్చినందువల్ల ఈ special powers కావాలని ముఖ్యంగా మన ముఖ్యమంత్రిగారు చెప్పారు.

( Mr. Deputy Speaker in the Chair )

ఏదో పత్రికల నన్నిటినీ కూడా అదుపులో పెట్టుకోవాలనే ఉద్దేశ్యం మాకెంత మాత్రం లేదని అన్నారు. అందుకు సంతోషించాలి. అటువంటి వుద్దేశ్యం వారికి లేకపోవచ్చు. కాని ఈ బిల్లుయొక్క పూర్తి వివరాలను కనుక పరిశీలన చేస్తే ; మరి రేపు ప్రొద్దున ఈ బిల్లే చట్టం అయితే ఈ చట్టం ద్వారా దీనిలో నున్న నియమాలననుసరించి ఏర్పాటు చేయబడిన, నియమింపబడిన అధికారి ముఖ్యమంత్రిగారితో రోజూ సంప్రతించి, సలహా తీసుకొని orders pass చేయాలని, అలాగ చేస్తాడని అనుకుంటే అది పొరపాటు అవుతుంది. ఈ వ్యక్తులు ఏదో చేస్తున్నారు. ఏ వ్యక్తి అయితే ఈ అధికారాన్ని పురస్కరించుకుని ఉద్యోగిగా నియమింపబడతాడో, ఆ ఉద్యోగి బుర్రలో ఏ బుద్ధి పుడితే అదే ఈ చట్టంవల్ల చర్య తీసుకొనడానికి దారి తీస్తుంది తప్ప మరొకటి కాదని నేను మనవిచేస్తున్నాను. అధ్యక్షా ! ఇప్పుడు విషయం ఏమంటే అసలు ఇప్పుడు దేశంలో మత కలహాలు అక్కడక్కడ జరిగాయి. జరిగిన మాట వాస్తవమే. ఈ చట్టంలోని objects కనుక చూస్తే ఈ బిల్లు ఎందుకు ప్రవేశ పెడుతున్నారో ఇందులో స్పష్టంగా వ్రాశారు. "There is a growing tendency in certain sections of the Press, to give a communal colour to every incident involving persons of different religious, racial or linguistic groups or castes or communities and publish reports which are calculated to excite, the passions and prejudices of one section of the people against another." ఇటువంటిడి చేయడం మంచిదా అని ప్రశ్న వేస్తే చేయడం మంచిది అని చెప్పేవారు ఎవరు వుండరు. అని నేను మొదటనే మనవిచేసాను. ఇటువంటిది చేస్తున్న పత్రికలు ఏవి ? స్వరాజ్యం వచ్చి 21 ఏండ్లు పూర్తి కావస్తున్నది. ఇంత కాలంగా మన ప్రభుత్వం నడుస్తున్నది. ఇటువంటి దుష్టమైన బుద్ధితో పత్రికలు ఏవైనా నడుస్తున్నవా అంటే ఏ ఒక్కదానైనా గుర్తించి ఇదిగో ఫలానా పత్రిక ఇటువంటి మత ద్వేషాన్ని, కులతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజలలో అశాంతిని రేకెత్తించడానికి పూనుకుంటున్నది అని ఈనాడు అమలులో ఉన్న చట్టాలను అనుసరించి ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకున్నదా అని నేను అడుగుతున్నాను. అటువంటి చర్యలు కనుక తీసుకుంటే ఆ చర్యలవల్ల ఆ పత్రికల యొక్క దుష్ట బుద్ధిని అరికట్టలేకపోయాము అని ప్రకటిస్తే, ఆ తరువాత special powers కావాలని కోరడం సహజం. కాని ఇంతవరకు దేశంలో ఏ పత్రికమీద ఏ చర్య తీసుకున్నారు ? ఏ ఏ పత్రికలు ఇటువంటి దుష్ట ప్రచారాన్ని దుర్మార్గపు ఆలోచనలను, దేశంలో అశాంతిని రెచ్చగొడుతున్నాయో, అవి ప్రజలకు చెప్పకుండానే, ఏ చర్య తీసుకోకుండానే ఈనాడు దేశంలో అనేకం వున్నాయి, కాబట్టి మాకు అధికారం కావాలి అని కోరుకోవడం మాత్రం ప్రజాస్వామ్య సాంప్రదాయంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాల్లో ఎక్కడా జరుగనటువంటి చర్య. అందువల్ల నేను మనవిచేసేది ఏమంటే — అధ్యక్షా : తమకు తెలియనది కాదు, ప్రభుత్వం ఈనాడు. పత్రికలలో అశాంతకర వార్తలుగాని, ప్రకటనలుగాని చేసినట్లయితే చర్య తీసుకొనడానికి అధికారంగల చట్టాలు కొన్ని వున్నాయి. Press Act, కాకుండా Indian Penal Code, Defence of India Rules, Criminal Law

Amendment Act, P. D. Act. వున్నాయి. వీటిలో ప్రభుత్వానికి అధికారాలు వున్నాయి. ఎవరైనా తప్పుడు వ్రాతలు వ్రాసినప్పుడు, ద్వేషాన్ని రెచ్చగొట్టినప్పుడుగాని వ్రాసినవారిమీద ప్రకటించినవారిమీద, publish చేసినవారిమీద, చర్య తీసుకొనడానికి ప్రభుత్వానికి అధికారాలు వున్నాయి. అవి ఎంతవరకు అమలుపరచారు? ఎటువంటి చర్య తీసుకున్నారు. తీసుకున్నప్పటికీ అటువంటి వ్రాతలు అరికట్టలేకపోయాం అనే పరిస్థితిలో ప్రభుత్వం ఉన్నదని చెప్పగలరా? అటువంటి పరిస్థితి ఏమీ లేకుండానే ఇప్పుడు చెప్పడంలో— అధ్యక్షా, నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. శాంతి భద్రతలను కాపాడటం మాకు చేతకాలేదని ఒప్పుకోవడం అవుతుంది, ఈ Press Bill ప్రవేశపెట్టినందువల్ల అసలు పరిపాలనాదక్షతమీదనే ఇది ఒకవిధమైన అప్రతిష్ట తెచ్చుకోవడం అవుతుందని మనవిచేస్తున్నాను. సాధారణ చట్టాలద్వారా శాంతిభద్రతలను కాపాడలేని సంఘటన ఒక్కటికూడాలేదు. ఒక ఉదహరణలేదు. ఒక పరిస్థితి కనబడదు. అందుచేత ఇప్పుడు special powers కావాలని కోరడం ఏ పరిస్థితులలోను న్యాయం కాదని మనవిచేస్తున్నాను. Legal aspect side కూడా మీకు మనవిచేశాను. Punjab లో ఒక Act జరిగింది. దానిమీదవ్యాజ్యాలు Supreme Court వరకువెళ్ళాయి. Supreme Court వారు High Court వారు రాజ్యాంగచట్ట సూత్రాలకులోబడి శాసనాలుచేస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించి ఉన్నటువంటి Judges రాజ్యాంగసూత్రాలకు సరిపోయినవి అని అంటే చెల్లుతుంది అని చెప్పవచ్చు. కాని హృదయానికి ఆత్మకు మనయొక్క మనోభావానికి ఇది యేవిధంగా సవ్యము. న్యాయము, సబబు అనే విషయం మాత్రం మనం తీవ్రంగా ఆలోచించాలి. అయితే నేను యిలా అన్నానని ఈ Bill legal గా సరిపోతుందనే అభిప్రాయాన్ని నేను అంగీకరిస్తున్నాననిమాత్రం అభిప్రాయ పడవద్దని నేను మనవి చేస్తున్నాను. ఇందులో, ప్రాథమిక హక్కులను భంగపరిచే అనేక clause లు పొందుపరచబడ్డాయి. High Court, Supreme Court వారి పరిశీలనకు తప్పనిసరిగా ఈ చట్టం వెళ్ళక తప్పదని నేను మనవిచేస్తున్నాను. నేను యెక్కువకాలం వినియోగించుకోకుండా నేను మనవిచేసేదేమంటే ఒక్కొక్కటే తమరు పరిశీలించాలి.

"The State Government or any officer or authority empowered by them in this behalf, if satisfied that it is necessary so to do, for the purpose of preventing or combating any activity — (a) prejudicial to the maintenance of communal harmony affecting or likely to affect public order; or (b) offending or likely to offen against public decency or morality; may by order in writing addressed to a printer, publisher or editor,—

(i) prohibit the printing or publication in any document....? అని వ్రాసుకువచ్చారు. నేను అర్థంచేసుకున్నంతవరకు ఇదికనుక చట్టం అయితే ఈ చట్టాన్ని అనుసరించి ప్రభుత్వం ఒక Special Officer ను నియోగిస్తే ఆ ఉద్యోగికి ఒక అర్ధరాత్రిపూట ఏదైనా ఒక పత్రికమీద ఒకవిధమైనటువంటి అపోహ, ఆందోళన ఆక్రోశం పుడితే తెల్లవారేసరికి ఒక order pass చేయడానికి వారికి అధికారం ఉన్నది.

కాని ముఖ్యమంత్రిగారికిమాత్రం ఆపడానికి అవకాశం లేదు. వారు వెంటనే order pass చేయడమే. Explanation అడగనవసరంలేదు ఎందుకు నీవు ఇటువంటి ప్రమాదపరిస్థితి తెచ్చిపెట్టే వ్రాతను వ్రాశావు అనేది అడగవలసిన అవసరం లేకుండానే exparty గా prosecution ఆయనే, Judge ఆయనే, ఆఖరికి ఉరితీసే, ఉరికంబం Superintendent కూడా ఆయనే అయిపోతాడుతప్ప మరొకటి కానటువంటి పరిస్థితి ఈనాడు కలుగుతున్నది. ఇది ఎటువంటి ప్రమాదకరమైన పరిస్థితి ఒక వ్యక్తిచేతిలో ఇంతటి సర్వాధికారం పెట్టే పరిస్థితి చాలా ప్రమాదకరమైనదని నేను మనవిచేస్తున్నాను. ఇకపోతే అధ్యక్షా, మీరు చూడవలసింది.

"Power to prohibit entry into Andhra Pradesh of newspapers etc., The State Government or any officer or authority empowered by them in this behalf, if satisfied that it is necessary so to do, for the purpose of preventing or combating any activity...." అనే నిబంధన అంటే వారిని వెళ్ళి చర్చలు వగైరాలు conduct చేయడానికి ఒక అధికారం పుచ్చుకున్నారు. "Penalty; Whoever contravenes, disobeys or neglects to comply with any order made, direction given, notification issued under se tion 2 or section 3, as the case may be, shall on conviction, be punishable with imprisonment which may extend to one year or with fine which may extend to one thousand rupees or with both" అనే నిర్వచనం ప్రకారం ప్రభుత్వానికి సంక్రమించే అధికారం రేపు ఎవరు అమలుపరుస్తారు అనేచోట సందేహం వస్తున్నది. ఇది ఆఫీసరే నీవు నా order ను disobey చేసావు కనుక నీకు ఒక సంవత్సరం శిక్ష వేసాను. రూ. 1,000 లు జరిమానా వేసాను. రెండూ నీవే కట్టుకోలేకపోతే నీకు ఉద్వాసన తప్పదు అనే order ను ఆ అధికారి pass చేసే పరిస్థితి నాకు ఇందులో అర్థం అవుతున్నది కాని, ఇది ఒక Court or Law లో విచారణ చేసి శిక్షింపబడే అవకాశం ఇందులో నాకు ఎక్కడా కనిపించడం లేదు. ఇటువంటి దుర్మార్గమైన పని హిట్లరు కూడా చేసి వుండడని నేను అనుకుంటాను. అటువంటి పరిస్థితి ఈనాడు కల్పించుకోవడం మాత్రం చాలా విచిత్రమైన పరిస్థితి. అధ్యక్షా : Power to declare copies of newspaper etc. forefeited.

"In the event of disobedience of an order made under section 2, or of a rotification issued under section 3, the State Government or the Officer or authority, as the case may be, may without prejudice to the other penalty to which the person guilty of disobedience is liable under this Act, by an order notified in the *Andhra Pradesd Gazette*, declare that all copies of the newspaper, periodical leaf-let or other publication concer ed shall be forfeited to the State Government and every such order shall state the ground therefor." అని ఉంది. ఈ powers మామూలుగా ఇందులో ఉన్న చిత్రమేమంటే ఎవరైనా ఈ order disobey చేస్తే వారికి శిక్ష జరిమానా కాకుండా వారియొక్క పత్రిక, press, ఆస్తి స్వాధీనం చేసుకునే అధికారం కూడా ఆ వ్యక్తికే సంక్రమింప చేసిన చట్టం ఇది. అంతే కాకుండా అటువంటి చట్టంలో ఆ Officer నేను ఫలానా press ను ఆక్రమించుకున్నాను అని అక్కడ వున్నటువంటి first class magistrate కు report యిచ్చిన మరుక్షణమే ఆ first class magistrate చేయవలసిన విధి, ఈ చట్టం ప్రకారం, ఉన్నదేమంటే

disposal కు order వేయమన్నారు. ఈ first class magistrate కు ఎందుకు తెలియపర్చాలంటే ఫలానా వారి press ను స్వాధీనం చేసుకున్నాను అని first class magistrate కు intimation యిచ్చిన, వారు మరుక్షణం first class magistrate కు disposal order యివ్వమని చెబుతున్నారు ఈ చట్టంలో ఇందులో High Court కు appeal చేసుకోవచ్చును అన్నారు. High court కు మామూలుగా civil పద్ధతిలో appeal చేసుకొనడానికి అవకాశం యిచ్చామని ఒక సానుభూతి, ఈ చట్టంలో చూపిస్తున్నారు. ఈ సానుభూతి లేకపోయినా High Court కు వెళ్ళడానికి ప్రతివారికి హక్కు ఉన్నదని మనవిచేస్తున్నాను మీయొక్క సానుభూతితో నిమిత్తం లేకుండానే ఏ వ్యక్తి అయినాసరే తనయొక్క హక్కుకు భంగం కలిగిందని తెలిస్తే, తప్పని సరిగా High Court కు వెళ్ళడానికి హక్కు వున్నది. ఇందులో మీరు చూపవలసిన దయగాని, దాక్షిణ్యంగాని అవసరం లేదని మనవి చేస్తున్నాను. అందువల్ల యిది ఏ రూపంగా చూసినా చాలా తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. ఇది ఎందుకు పెడుతున్నాము, అనే విషయం గురించి ముఖ్యమంత్రిగారు ఇప్పుడు చెప్పినారు, ఆ ఉద్దేశ్యాలు బాగానే వున్నాయి కాని దీనివల్ల రేపు విపరీత పరిణామాలు సంభవించవచ్చు. ఊళ్ళో ఇళ్ళు కాలిపోతే ఇళ్ళు ఆర్పేవాళ్ళ కంటే కోళ్ళను దేవుకునేవారే ఎక్కువగా ఉంటారు. దేశంలో ఎక్కడో మత కలహాలు వచ్చాయి కాబట్టి సర్వాధికారాలు మాకు అప్పగించండి అని ప్రభుత్వం చెప్పడమే కాని వాటి నివారణకు ఇంతవరకు మీరు చేసిన ప్రయత్నమేమిటి. సాధారణంగా మీకు వున్న అధికారాలు అమలుచేసిన విఫలమైనవని మీరు చెప్పగల సంఘటన ఒక్కటైనా వున్నదా National Integration conferencc గురించి చాలా చెప్పారు వారు తీర్మానాలు ఇస్తామంటున్నారు. వాటిని గురించి ఇప్పుడే ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు నేను వేరే చెప్పనక్కరలేదు. National Integration conference అనేది అధికారాలలోవున్నవారు తమ అధికార బలాన్ని సుస్థిర పరుచుకోడానికి ఒక ప్రయత్నం పరిణామాలు పొందుతున్నదని ఊహించే అటు స్వతంత్ర పార్టీగాని, ఇటు S. S. P. గానీ, అందులో పాల్గొనడానికి నిరాకరించిన సంగతి అందరికి తెలిసినదే. అందువల్ల ఈ రోజున దేశంలో జరుగుతున్న సంఘటనలు ఎక్కడ ఏ రూపంలో జరుగుతున్నాయి. వాన్ని ఏ విధంగా మనం ఎదుర్కోవాలి అనేది ఒక ఆచరణయోగ్యమైన ప్రజాస్వామ్య ధర్మాన్నిబట్టి మనం ప్రయత్నం చేయకుండానే ప్రత్యేకాధికారాలకు పోవడం చాలా అక్రమమైన ఆలోచన అని ఇది నిరంకుశత్వానికి దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. ఈనాడు అధికారంలో ఎవరో వుండవచ్చు. రేపు ఎవరు వస్తారో తెలియదు. రేపు ఎవరైనా హరిజనులకు అన్యాయం ఏమిటని అంటే చట్టాం క్రింద ఈయన నేరం చేశారు కనుక ముందు ఈయన్ని తన్నండని చెప్పే స్థితి ఈ అధికారాలవల్ల సంక్రమిస్తున్నది. ఇటువంటి సర్వాధికారాలు యిచ్చి వందలమంది హిట్లర్లను సృష్టించే చట్టం అవుతుంది యిది. కనుక ఈ ప్రయత్నాన్ని విరమించారని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పర్వగడ కోటయ్య :—అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెడ్తూ ఏ పరిస్థితులలో ఈబిలు తీసుకరావలసివచ్చిందో ముఖ్యమంత్రి వివరించారు. కాని, అలాంటి

పరిస్థితులు ఈ రోజున వున్నాయా అన్న విషయాన్ని మనం జాగ్రత్తగా ఆలోచించాలి. ఎందుకంటే ఈ బిల్లులో 8 వ క్లాసులో ఒక విషయం చెప్పారు. "The provisions of this Act are in addition to, the provisions of any other law for the time being in force." అంటే ఇప్పటికే అశ్లీలముగాని, ప్రజాభద్రతను గాని, కులమత విద్వేషాలను రెచ్చగొట్టడాన్నికాని నిరోధించడానికి ప్రభుత్వానికి వివిధ చట్టాల రూపేణా అధికారంవుంది. అటువంటి అధికారాలను వినియోగించుకొని ఎక్కడైనా పౌరపాట్లకు సంబంధించిన పరిస్థితులువుంటే సర్దుబాటు చేయడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరములేదు. మనం చాలా అదృష్టవంతులమనిచెప్పాలి. ఎందుకంటే ఉత్తర హిందూస్థానంలో చాలా తరచుగా మత విద్వేషాలు పెరుగుతున్నప్పటికీ మన రాష్ట్రంలో వివిధమతాలవారు ఉన్నప్పటికి మత విద్వేషాకాని, కులవిద్వేషాలుకాని, ప్రజాభద్రతకు భంగముకలిగే పరిస్థితులుకానీ ఇంతవరకు మన రాష్ట్రంలో ఏర్పడలేదు. ఇటువంటి పరిస్థితులలో మనం ఈ చట్టాన్ని ఈ రూపంలో తీసుకరావలసిన అవసరం ఆట్టేలేదన్న అభిప్రాయం నాకు కూడావుంది. ప్రతి చట్టంలోను కొన్ని definitions ఇస్తారు, వారు ఉద్దేశించిన విధులను నిర్వహించడం కోసం ఆ పదాలయొక్క స్పష్టమైన అర్థాన్ని విశదీకరించలేక పోయినప్పుడు వచ్చే చిక్కులు చాలావుంటాయి. ఈ చట్టంలో ఎక్కడాకూడా Communal harmony అంటే, ఇది మతాలకుగాని, కులాలకుగాని, జాతులకుగాని ఎంతవరకు సంబంధముందనే విషయం చెప్పడానికి ఎంతవరకు వీలవుతుంది. అనే సంగతి ఇందులోలేదు. పోతే ప్రజా భద్రత అనే మాట చాలా విస్తృతమైన పదం దానికికూడా ఎటువంటి definition ఇందులో ఇవ్వలేదు. Decency కి సభ్యత అని చెప్పుతున్నారు. అలాగే moralaty నైతిక స్థాయి అని చెబుతున్నారు. ఈ Morality కి, decency కి సరైన నిర్వచనం చేయగల స్థితిలో మనం వున్నామా అని అడుగుతున్నాను. ఎందుకంటే ఇటీవలనే అశ్లీలాన్నిగురించి ఒక స్పష్టమైన నిర్వచనం తీసుకోవడం అసాధ్యమని పి. వి. నరసింహారావుగారు చెప్పారు. ఇది మనిషి, మనిషి భేదిస్తూవుంటుంది అనికూడా చెప్పారు. అశ్లీలాన్నిగురించి ఒక నిర్వచనం చేయడానికి సాధ్యంకాని మనం నైతికస్థాయి గూర్చి గాని, సభ్యతనుగూర్చిగాని, నిర్వచనం చేయడం ఏ విధంగా సాధ్యపడుతుంది. నిర్వచనం లేనటువంటి, విశాలదృక్పథంతో తీసుకోవాలసిన పదజాలాన్ని ఈ చట్టంలో పొందుపరచి మనం press మీద అధికారాలను తీసుకోవాలనుకోవడం అంత మంచిది కాదేమో! అట్టి పరిస్థితులు మన రాష్ట్రంలో లేవేమో అనే అభిప్రాయం నాకు వుంది. ముఖ్యంగా ఇక్కడ ఒక విషయం చెప్పారు. ప్రభుత్వానికి రెండు columns కు తగని matter ఆ యా పత్రికలలో కోరిన remuneration యిచ్చి అచ్చు వేయించుకొనే అధికారం ప్రభుత్వానికి కావాలన్నారు. ప్రభుత్వానికి ఇటువంటి అధికారాలు ఎందుకు కావాలో ఈ చట్టంలో ఎక్కడా చెప్పలేదు, ఇటువంటి అధికారాలు ప్రభుత్వానికి కావాలనుకోవడంవల్ల ఎంత మందికి ఎలాంటి నష్టం సంభవిస్తుందో మనం చెప్పలేము. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలనుండి పత్రికలను రాకుండా నిషేధించే సావకాశంకూడా కావాలంటున్నారు. ఇలాంటిదే ఒరిస్సా ప్రభుత్వం వారు కూడా ఒక శాసనం చేస్తే అటు ఒరిస్సా సరిహద్దులలో వున్నటువంటి minority ఆంధ్రులకు

జరుగుతున్న అన్యాయాలను గూర్చి ఇక్కడ మనం రాష్ట్రంలో వున్న పత్రికలుకూడా నిర్దిష్టంగా వున్న న్యాయాన్ని ప్రచురించడానికి ప్రయత్నం చేసినప్పుడు అక్కడవున్న ప్రజలు తమ విషయాన్ని తెలుసుకోడానికిగాను ప్రచారం చేస్తున్న సంగతులు యితర రాష్ట్రాలలో తెలియడానికి సావకాశం లేనటువంటి పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంది. అందువల్ల మనం చెప్పిన మాటలే ఇతరులు ఉపయోగించవచ్చు. కత్తి అనేది కూర గాయలు కోయడానికి ఉపయోగిస్తుంది. గొంతు కోయడానికి ఉపయోగిస్తుంది. మనం కూరగాయలు కోయడానికే ఈ కత్తిని ఉపయోగిస్తున్నాం అని అనుకోవచ్చు. కాని దురదృష్టవశాత్తు మరో ప్రభుత్వం ఏదైనా దీన్ని గొంతు కోయడానికి ఉపయోగించి నప్పుడు దానినుండి తప్పించుకోడానికి సావకాశం లేని పరిస్థితులు ఏర్పడవచ్చు. రెండో సెక్షన్ (3)లో ఇంకో విషయం చెప్పారు. "require that any matter relating to particular subject or class of subjects, **shall**, before publication, be submitted for scrutiny by an officer or authority appointed by the State Government in this behalf are published only in accordance with the directions by that officer or authority." అన్నారు. ఇది చాలా విచిత్ర సంఘటన. Pre-censorship అంటే ఫలానా subject అని కాకుండా—మతకలహాలకు సంబంధించిందా, లేక decency కి సంబంధించిందా, లేక మరొక దానికి సంబంధించిందా అనే విషయం కాకుండా ఏ విషయమైనా సరే precensor చేసే అధికారాన్ని ప్రభుత్వం తీసుకుంటున్నది అంటే, మనం ద్వితీయ సంగ్రామ సందర్భంలో అనాడు British ప్రభుత్వం Defence of India Rules క్రింద పెట్టి నటువంటి ఇటువంటి అధికారాల మూలంగానే ఆనాడు పత్రికలన్నీ కూడా మూతబడిన విషయం మనం గుర్తుపెట్టుకోవాలి. అందువల్ల ఆనాడు జరిగిన సంఘటనలు యెటువంటివి. ఆ సంఘటనలలో మన జాతీయ పత్రికలు ఏ విధంగా వ్యవహరించినవి. మనం ఈరోజు ఏ విధంగా వ్యవహరించాలి అనేది జాగ్రత్తగా పరిశీలించి అశ్లీలాన్ని గాని, కులమత విద్వేషాలనుగాని లేక ప్రజాభద్రతకు భంగం కలిగించే విధంగా వ్యవహరించే పత్రికలమీద చర్య తీసుకోవడం ఉత్తమముగాని, ఈనాటి పరిస్థితులలో ఈ చట్టాన్ని తీసుకురావడం యోగ్యమైన విషయం కాదేమోనని నేను భావిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా : ఈ Special Powers (Press) Bill ప్రభుత్వంవారు ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రిగారు దీన్నిగురించి చెబుతూ, ఇది చాలా చిన్న బిల్లు, చాలా ముఖ్యమైన అవసరాలను పరిష్కారం చేయడానికి, ప్రజలలో ప్రతి రోజూ ప్రబలిపోతున్న కులమత విద్వేషాలను తొలగించడానికి ప్రభుత్వానికి ఈ అధికారాలు అవసరం కాబట్టి, అత్యవసర పరిస్థితులలో ఆ అధికారాలను ఉపయోగించుకోడానికి ఇది చాలా అవసరమైన చిన్న బిల్లు అని చెప్పారు. నిన్ననే ఈ బిల్లు ఇవ్వడము, ఈవేళ ఈ బిల్లును third reading కూడా పూర్తి చేస్తామని అనుకొనడం వలన ఈ మధ్య కాలము చాలా తక్కువగా ఉండడం, ఈ సమయంలో ఇంత ముఖ్యమైన సమస్యకు పరిష్కరించ జాలమని, సరియైన న్యాయము చేయజాలమని మేము ముఖ్యమంత్రిగారికి, చెప్పడం, తరువాత Select Committee కి పోవడం జరిగింది. అంతవరకు బాగానే ఉంది. ఈ సందర్భంగా నేను 1, 2 విషయాలు మనవిచేస్తాను. ఎక్కువగా ఈ విషయాలలోకి పోను.

మనం ఈ సందర్భంలో చూడవలసిన విషయం ఏమిటంటె, ఈ సమస్యను పరిష్కారం చేయడానికి ప్రభుత్వానికి ఉన్నటువంటి అధికారాలు ఎంతవరకు ఉన్నాయని నేను ఆలోచిస్తున్నాను. మత విద్వేషాలవల్ల దేశానికి అరిష్టంగా తయారయ్యేటటువంటి పత్రికలను, ఆ ప్రచారాలను అరికట్టడానికి ఇదివరకు Criminal Procedure Code లో Panel Code లో press చట్టములో మనకు కొంత అవకాశాలు ఉన్నాయి. అవి కాకుండా, రేపు పార్లమెంటులో Penal code లో, Criminal Procedure Code లో కొన్ని సవరణలు తెచ్చి దానికి ఇంకా కొంత బలము కలిగించి ఇంకా కఠిన చర్యలు అదనంగా కల్పిస్తున్నట్లుగా మనము వింటున్నాము. కాని ఈ పార్లమెంటులో వచ్చేటటువంటి సవరణలు ఏమిటి, వాటివల్ల వచ్చే అధికారాలు ఏమిటి అవి పరిశీలన చేయవలసి యున్నది. నాకు అర్థం అయినంతవరకు, అసలు ఒక్కొక్కసారి పరిస్థితి మన చేయి దాటిపోయినప్పుడు communal hitch వస్తున్నప్పుడు, ఆ క్షణములోనే ఆలోచించుకొని నిర్ణయం తీసుకోకపోయినట్లయితే, preventive measures తీసుకోకపోతే పరిస్థితి జారిపోయి ప్రమాదాలకు దారి తీయవచ్చును అనేటటువంటి పరిస్థితి కూడా తప్పకుండా వస్తుంది కొన్ని కొన్ని సందర్భాలలో. ఈ దేశంలో అందులో ఆంధ్రప్రదేశంలో హైదరాబాద్ పట్టణములో కొన్ని కొన్ని స్థావరాలు ఈ మత విద్వేషాన్ని తీవ్రంగా రెచ్చగొట్టి హిందూ ముస్లింలు, ఇతర మతాలకు సంబంధించిన ప్రజలు స్వేచ్ఛగా ఐక్యంగా ఉండే వాతావరణాన్ని రెచ్చగొట్టడానికి పూనుకొనేటటువంటి దుష్టశక్తులు అక్కడక్కడ గూడుకట్టుకొని ఉన్నాయి. ఆ మత దురహంకార దుష్టశక్తులు ఎక్కడ ఉన్నా, ఏ స్వరూపములో ఉన్నా, వాటి గూడును పెకలించడానికి ఈ ప్రమాదాన్ని తీసుకురాకుండా అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోడానికి మనకు అవకాశాలు ఉండాలి, అధికారాలు ఉండాలి. ఆ సూత్రాన్ని నేను వ్యతిరేకించడం లేదు. శ్రీనగర్ మహాసభలో జాతీయ సమగ్రత కొరకు ఆలోచించిన సందర్భంలో చేసిన నిర్ణయాలలో ఈ ఉద్దేశాన్ని వాళ్లు ఏదైతే అర్థం చేసుకొన్నారో, ఈ ఉద్దేశాన్ని సాధించడానికి ఏవైతే కొన్ని చర్యలు తీసుకోవాలని అనుకొన్నారో, దానితో కూడా సూత్రప్రాయంగా మాకు ఏలాంటి భేదాభిప్రాయం లేదు. గాని, వచ్చిన సమస్య, ఈ విషయాన్ని analysis చేసేటప్పుడు, ఆ మంచి ఉద్దేశాన్ని సాధించడానికి ఈనాడు ఒక చట్టాన్ని తయారు చేయడానికి ఆదరా బాదరాగా తొందరగా చేయడానికి కూర్చొన్నప్పుడు, అప్పుడే మీరు చూస్తున్నారు ఈ చట్టములో "Aims and objects" లో caste అనే విషయం కూడా వచ్చింది. Communal విషయం కూడా వచ్చింది. ఏమిటి, main body of the Act లో లేని విషయము Aims and objects లో కులమత వ్యవహారం కూడా వచ్చింది. కులాలకు సంబంధించి గందరగోళం జరగవచ్చు. Linguistic minorities కు సంబంధించిన గందరగోళం జరగవచ్చు. Obscenity గురించి కూడా రావచ్చు. అది కూడా విషయమే. obsene పత్రికలు, పుస్తకాలు, నవలలు మన యువకులయొక్క హృదయాలను చెడగొట్టుతున్నాయి, దేశాన్ని వక్రమార్గంలో చేయడానికి పూనుకుంటున్నాయి. ఆ విషయం వేరు. అది కూడా చాలా ప్రమాదకంగా తయారవుతున్న విషయం కూడా అంగీకరిస్తాను. కాని obscenity ని అరికట్టడానికి ఇటు కుల, మత విద్వేషాలను అరికట్టడానికి Hindu-Muslim మత కలహాలు వచ్చేటటువంటివి అరికట్టడానికి

అన్నిటికీ ఒకే కారణం గట్టి, ఒకే బిల్లులో, అది అత్యవసర బిల్లుగా దాంట్లో అన్ని provisions కూడా పెట్టుకొని మరి అన్నిటిని నిషేధించడానికి చర్యలు తీసుకోడానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా మన పరిపాలనలో కొన్ని సందర్భాలలో రాజకీయ నాయకులకు, పార్టీలకు కొంత ఉద్దేశంలో సరిగా ఉన్నప్పటికి కూడా ఈనాడు మన administration యొక్క bureaucracy ఏ విధంగా ఉన్నదంటె పైనుంచి క్రింది వరకు వాళ్లకు అసలు ప్రజలకు సేవ చేయాలని, ప్రజలను ఉద్ధరించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని, అనేటటువంటి నీతి కూడా లేకుండా, వాళ్ల చేతిలో అధికారము పెట్టుకొని ఇష్టము వచ్చిన వాళ్ల నోరు నొక్కడానికి, ఇష్టం వచ్చిన పద్ధతిలో పరిపాలనచేయడానికి ఇటువంటి bureaucratic సాంప్రదాయాలు, సామ్రాజ్య పద్ధతులు, feudal పద్ధతులు పూర్తిగా గూడు కట్టుకొన్నటువంటి bureaucracy ఇంకా మనకు ఉన్నది. అటువంటి burea cracy చేతిలో అధికారాలు ఇచ్చినప్పుడు, మనయొక్క subtle ఉద్దేశాలను మన ఉత్తమమైన ఉద్దేశాలను ఎంతవరకు అమలులో పెట్టించగలుగుతామో బాధ్యతగా పరిశీలించి దానికి ఒక్కొక్క వాక్యాన్ని ,ఒక్కొక్క పదాన్ని తూచి అందులో చేరిస్తే తప్ప, అనేక వాటికి riders పెడితే తప్ప, అనేక వడబోతలు పెట్టి అధికారాన్ని ఉద్యోగులకు ఇచ్చేటప్పుడు చాలా క్రమమైన పద్ధతి ఏర్పాటు చేసి processing చేస్తే తప్ప ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసి అసలు ప్రభుత్వముయొక్క ఉద్దేశం కొన్ని సందర్భాలలో కొంత బాగా ఉన్నప్పటికీ, దానిని ఆచరణలో తమయొక్క వర్గ దృష్ట్యాగాని, లేక groups దృష్ట్యాగాని లేక వ్యతిరేకులను అణచడానికి గాని ఉపయోగించడానికి సంపూర్ణమైన అవకాశాలు ఉన్నాయి. అని మేము గమనిస్తున్నాము, చూస్తున్నాము. కాబట్టి ఈ సందర్భంలో ఈ బిల్లు ఈనాడు ప్రవేశపెటిన విధంగా, అనేక లోపాలతో కూడుకొని, అనేక గందరగోళాలతో కూడుకొని, ఉద్దేశానికి పెట్టినటువంటి clauses కు ఏ మాత్రం పొంతన లేకుండా ఉన్నటువంటి ఈ బిల్లును ఆమోదించడానికి అవకాశం లేదు కాబట్టి Chief Minister గారు దీనినీ Select Committee కి వేయవలెనని మేము కోరినాము. వారు అంగీకరించారు. కాబట్టి దీనిని బాగా ఆలోచించి చర్చించి సరియైన సవరణలు చేస్తే తప్ప, లేకపోతే ఇది ఉపయోగపడదు అని చెప్పుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—అధ్యక్షా, ఈ బిల్లును హృదయ పూర్వకంగా బలపరుస్తూ, దీని విషయంలో, ప్రతిపక్ష సభ్యులు చాలా విశాలభావంతో ఆలోచించమని నేను మనవిచేస్తున్నాను. ఏమిటంటే యిది నిరంకుశత్వ దేశాలలో ఉండేటటువంటి బిల్లు అని, అది ఏవిధంగానైనా వాడకానికి వీలైనటువంటి బిల్లు అని చెప్పారు. కాని ఈ బిల్లులో ఉద్దేశాలు, కారణాలు చూచినట్లయితే, యెవరికీ అట్లాంటి అనుమానాలు ఉండటానికి వీలులేదు. కుల, మత, భాషా సముదాయాలు. కులములు లేదా వర్గాలకు చెందినటువంటి విషయాలను, మత సంబంధమైన విషయాలను మాత్రం control చేయడానికి అని చెప్పి ఈ బిల్లు ఉద్దేశించబడింది. అంతేకాకుండాఅసభ్యకరం ఐనటువంటి అశ్లీలమైనటువంటిరచనలు ఏవైనా ప్రచురిస్తే దానిమీద చర్యలుతీసుకోడానికని చెప్పి. పదుద్దేశంతో పెట్టినటువంటి బిల్లు ఇది. అంతేకాకుండా మన ముఖ్యమంత్రి

గారుకూడా సెలవిచ్చారు. ఆ ఉద్దేశాలతో మేము చేశామే తప్ప దీనిలో యేదో యావత్తు అధికారాన్ని మా గుప్పెట్లో పెట్టుకొనడానికని మా ఉద్దేశం కాదని చెప్పారు. దానిని గనుక మనము విశాలమైనభావముతో విచారణ చేసినట్లయితే, నిరంకుశ దేశాలలో ఉండేటటువంటిబిల్లుకు దీనికి సహ్య సాంశమైన సంబంధం ఏమాత్రం లేదు. ఉదాహరణకు ఈ బిల్లులో High Court కు వెళ్ళవచ్చునని ఉన్నది. ఏదైనా అవసరమైనట్లయితే petition పెట్టుకొనడానికి 10 మాసాలు గడువు ఉన్నదని చెప్పారు. ఈ విధంగా చెప్పినటువంటిదానిని నిరంకుశ దేశాలతో పోల్చడం అనేది హిట్లర్ యొక్క దేశంతోటి హిట్లర్ యొక్క సాంప్రదాయాలతోటి పోల్చటం అనేటటువంటిది చాలా విచారకరమైన విషయం అని చెప్పడంలో సందేహంలేదు. అంతేకాకుండా ఒకసారి ఈ స్వతంత్ర పార్టీ సభ్యులకు నేను ఒక మనవిచేస్తున్నాను. అది రాజగోపాలాచారిగారు చెప్పినటువంటి విషయాలు. రాజగోపాలాచారిగారు ఏమని చెప్పారంటే పూర్వం మనయొక్క వంటయింటినైనా జాగ్రత్తగా పెట్టుకోవాలంటే మనదగ్గర ఒక ఆయుధం అవసరమని చెప్పారు. వంటయింటిలో కుక్క చొరబడకుండా ఉండాలంటే కుక్కవచ్చినప్పుడు కొట్టడానికి మనదగ్గర ఒక ఆయుధము ఉండాలి. అయితే ఆ ఆయుధాన్ని ఉపయోగించడానికి అది మంచికుక్కా, చెడ్డకుక్కా అనే విచక్షణాజ్ఞానం అవసరం.

(Many hon. Members raised voice of objection)

మిస్టర్ స్పీకర్ :—పోనీలేండి అది avoid చేయండి.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— ఈ దేశంలో కుక్కలు ఉన్నాయి. పిచ్చి కుక్కలుకూడా ఉన్నాయి.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ అరవును ఏమంటారండి. ఏమనాలో నాకు అర్థం కావడంలేదు.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—అయినదానికి కానిదానికి అరవడం యేమిటి, పిచ్చికుక్క వ్యవహారం కాకపోతే, పైగా అరవడం నన్ను అంటారా వారు: రాజగోపాలాచారిగారు చెప్పింది నేను చెప్పుతూఉంటే, రాజగోపాలాచారిగారు యిలా అన్నారు. అది అవునా కాదా అది చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :—అసలు విషయంమీద మాట్లాడండి.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—నేను ఈ విషయంమీదే మాట్లాడుతున్నాను. అందుకోసం మనయొక్క వంటింటిలోకి వచ్చేటటువంటి కుక్కలను మనము వాటిని రాకుండా చేయాలంటె మనయొక్క చేతిలో ఆయుధాలు అవసరమని నేను చెప్పుతూఉంటె గుమ్మడికాయలు దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు ఉన్నది. అంతేకాదు, ఈమధ్యనే జరిగిన తిమ్మారెడ్డిగారి వ్యవహారం తీసుకొందాము. తిమ్మారెడ్డిగారి వ్యవహారానికి లేనిపోనటువంటి కులమత ప్రచారము దానికి ఇవ్వడం కాకతాళీయంగానే ఎవరో ఒక హరిజన పిల్లవాడి విషయం దానికి అంటగట్టడం, నిన్నగాక మొన్న ఉదాహరణకు చంద్రాయణగుట్టలో ఒక లేడీని యెవరో తీసుకుపోయారని చెప్పితే, అది ముస్లిం లేడీ అని చెప్పి ఇక్కడ ముస్లిం సభ్యుడు చెప్పి దానిని హిందూ ముస్లిం మత కలహానికి మార్చడం అది అసమంజసం, అవాంఛనీయమని చెప్పేటువంటి ఉద్దేశం అటువంటి సదుద్దేశాలన్నిటితో దీనిని control చేయడానికి ఇది ఉద్దేశించ

బడిందితప్ప వేరే ఉద్దేశం కాదు. నేను నిజం చెప్పితే నిష్ఠూరం అన్నట్లు ఎవరికైనా నొప్పి కలుగుతుంది. అందుచేత దయచేసి ఈ బిల్లును వేరే అపార్థం చేసుకోవద్దని నేను ఒక పెద్ద మహా మేధస్సు కలిగినటువంటి రాజగోపాలాచారిగారు చెప్పినది చెప్పితే మీరు యెందుకు గుమ్మడికాయదొంగ అంటే భుజాలు తడుముకొంటారో నాకు అర్థం కావడంలేదు. అది నా అదృష్టమో, దురదృష్టమో నాకు తెలియడంలేదు. అసాధారణ పరిస్థితులలో మాత్రమే తేవచ్చుననే లచ్చన్నగారు చెప్పారు. ధన్యవాదములు. అయితే అసాధారణ పరిస్థితి అంటే వారి నిర్వచనము ఏమిటో ? ఈ మధ్య ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన మత కలహాలు మత విద్వేషాలు . .

శ్రీ సి. వి. కె. రావు :— ... ........

శ్రీ ఎం. వెంకటనారాయణ :—సి. వి. కె. రావు గారు కూర్చోవాలి, వారికి 60 సంవత్సరాలు నిండి రేపో మాపో షష్టిపూర్తి చేసుకుంటున్నారు. దయచేసి కూర్చోండి. నిమిషనిమిషానికి అడ్డు వస్తుంటే బాగుండలేదు. అనవసరంగా అవాంఛనీయంగా అడ్డు రావడం బాగుండదు. ప్రజాస్వామ్యం కావాలని మీరు కోరుతున్నారు. మేము కోరుతున్నాము. ప్రజాస్వామ్యము విచ్చలవిడిగా తిరగడం కాదు. నేను నాయింటికి నిప్పు అంటించుకుంటాను అంటే ప్రక్కవాడు ఊరుకోడు. ప్రక్కన ఉన్న యిళ్లు కూడా తగలబడతాయి. నా దీపం నాకు ముద్దు అని ముద్దు పెట్టుకుంటే మూతి కాలుతుంది.

శ్రీ సి. వి. కె. రావు :—ఇక్కడ ముద్దులు ఎందుకు వస్తున్నవి ?

శ్రీ ఎం. వెంకటనారాయణ :—వారికి అర్థం కాదు ప్రజాస్వామ్యం అంటే విచ్చలవిడిగా తిరగడం మాట్లాడుకొనడం కాదు. మనం అనుసరించవలసిన సాంప్రదాయాలు ఉన్నవి. కొంచెం సహనం పట్టండి, మీకు సహనం లేకపోవడం వల్లనే ఇట్లాంటి బిల్లులు తెస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే శక్తులు, ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు విచ్చలవిడిగా తలెత్తకుండా చేయుటకు ఇటువంటి బిల్లు తేవడం చాలా అవసరం అని చెబుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు (నర్సపూరు) :—అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన బిల్లు. పత్రికా స్వాతంత్ర్యాన్ని పూర్తిగా భంగపరచడం అలాగే పత్రికల నోళ్ళు నొక్కి పీకలు కోసే బిల్లుగా యిది అర్థం అవుతోంది. ముఖ్యంగా యీ మధ్య కాశ్మీరులో జరిగిన సమావేశం యొక్క నిర్ణయాలను ఆధారం చేసుకొని యీ బిల్లు పెడుతున్నామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నప్పటికి అసలు ఉద్దేశ్యం మత కలహాలను అరికట్టడం కోసం అని మరొకటి అని చెప్పినా కాని సిద్ధాంత రీత్యా దేశంలో కాని ఎక్కడైనా కాని మత కలహాలు, కుల కలహాలు అరికట్టడంలో ఎవరు అభ్యంతరం చెప్పవలసిన అవసరం ఉండదు. వాస్తవానికి మత కలహాలను కుల కలహాలను అరికట్టి మత సామరస్యమును పెంపొందింప చేయాల్సిన అవసరం ఉన్నదని మేము కూడా చెబుతూనే ఉన్నాము, కాని, అనేక సందర్భాలలో అధికార పక్షానికి సంబంధించిన వారే కుల కలహాలు రెచ్చగొట్టి దేశాన్ని కలుషితం చేస్తున్నవారు వారేనని చెప్పక తప్పదు. కాశ్మీరు సమావేశం అనంతరం యీ బిల్లు

తెస్తున్నాం అని చెబుతూ యిందాక ముఖ్యమంత్రిగారు పంజాబులో కూడా ఇటువంటి యాక్టు ఉన్నదని చెప్పారు. పంజాబులో ఉన్నా, ఉత్తరాదిలో ఉన్న స్టేట్సులో ఎక్కడా యిటువంటి బిల్లు లేదు. భారతదేశంలో మన స్టేటులో కంటే ఉత్తరాది రాష్ట్రములలోనే మత కలహాలు అనేక రూపాలలో మారణహోమం జరుగుతున్న సంగతి అందరికి తెలుసు. అటువంటి చోట కూడా యిది లేదు. కాని యిక్కడ మన రాష్ట్రంలో తెస్తున్నారు అంటే ప్రతిపక్ష పత్రికలను కాని, అధికార వ్యతిరేక పత్రికలను కాని నోళ్లు నొక్కడానికి తెస్తున్నారు తప్ప మరొకటి కాదని అర్థం అవుతోంది. మత కలహాలను తప్పుదుగా చిత్రీకరిస్తున్నారని ఆంధ్రజ్యోతి, పేట్రియాట్, లింక్ లాంటి పత్రికలను కూడా మతానికి అంటగట్టి బ్లాక్ లిస్టులో చేర్చడంలోని గూఢార్థం అర్థం అవుతుంది. కంచకచర్లలోని సంఘటన బట్టబయలు చేసేసినే దుగ్ధతో ముఖ్యమంత్రిగారు గాని ప్రభుత్వంగాని యీ పత్రికల పీకల నొక్కివేయాలనే తాపత్రయంతో చర్యలు తీసుకొని, యిటువంటి బిల్లు తెస్తున్నారు. ఇది చాలా అక్రమము, అన్యాయం. దీనిని సెలెక్టు కమిటీకి పంపిస్తున్నామని దీర్ఘంగా చర్చించుకోవచ్చునని చెప్పారు. కాని ఒక సాంప్రదాయం పెట్టుకోవాలి. ఇటువంటి బిల్సు తెచ్చినప్పుడు ప్రజా సంస్థలతో సంప్రదించవలసిన అవసరం ఉన్నది. ఇది పత్రికలకు సంబంధించిన బిల్లు కాబట్టి పత్రికా సంస్థలతో కూడా సంప్రదించి తేవడం అవసరం. పాత్రికేయులతో సంప్రదించకుండా యీ బిల్లు తీసుకురావడం అన్యాయం. దీనిని పూర్తిగా ఉపసంహరించుకోవాలని, ఇది అవసరం అని అనుకున్నప్పుడు పబ్లిక్ ఒపీనియన్ తీసుకొని చేయవలసిన అవసరం ఉందని చెబుతున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—యీ బిల్లు చాలా దురదృష్టకరమైన సమయంలో వచ్చింది. ఒకవైపు ప్రజాస్వామ్యం, దేశం యొక్క ఐక్యత, దానికి సంబంధించి ప్రతి వ్యక్తికి మనస్సులో ఉండే గట్టి భావాలు, రెండవవైపు ప్రజాస్వామ్యం కాపాడుకొనడంలో పంచమాంగంగా పనిచేసే ప్రెస్ దాని స్వాతంత్ర్యం; యీ రెండు ప్రక్కప్రక్కన నడవకపోతే ప్రజాస్వామ్యం సరిగా నడవదు. అటువంటి పరిస్థితులలో యిది కాపాడుకొనడమా, అది కాపాడుకొనడమా, దేనికి ప్రాధాన్యత యివ్వాలి అనే విషయం పరిపాలకులలో రాక తప్పదు. నేషనల్ యింటిగ్రేషన్‌కు జరిగిన సమావేశములో రిజల్యూషన్స్ పాస్ చేయడం, పంజాబులో 56 పాస్ చేసిన చట్టం నమూనాలో ప్రతి చోటా చేయాలసి రికమండేషన్స్ చేశారు. అయితే యీ బిల్లులో పంజాబులో చేసిన యాక్టు కంటె మించిన ప్రొవిజన్స్ పెట్టారు. అది ఒకసారి చదివితే డ్రెకోనియన్ లా వలె అనేక అధికారాలు చిన్నచిన్న అధికారులకు సంక్రమింప చేశారు. హైకోర్టుకు వెళ్ళవచ్చునని ప్రొవిజన్ పెట్టినప్పటికి సీజర్ అమ్మడము, ప్రెస్‌ను మజిల్ చేయడంకోసం పెట్టేరనే అభిప్రాయం కలగక తప్పదు. ఈ విధముగా యీ బిల్లును యింత తొందరబాటుగా తేవడం కంటే దీర్ఘంగా ఆలోచించి తేవడం మంచిది. లేనిచో యీ విధంగా వస్తే ప్రెస్ మిగలదు. యీ బిల్లు ప్రొవిజన్స్ యధాతథంగా అమలు చేస్తే అధికారులు ఎవరి అభిప్రాయానికి తోచినట్లు వారు ఎవరి మీద కోపం ఉంటే వారికి నోటీసు యిచ్చి బంద్ చేసే పరిస్థితులు కలుగుతాయి. ఇటువంటి విస్తృత అధికారాలు సబార్డినేట్ ఆఫీసర్స్ చేతిలో పెడితే

ప్రెస్ పూర్తిగా మజిల్ అవుతుంది. ఇది సెలెక్టు కమిటీకి పంపబడి మళ్ళి వచ్చే సెషన్‌లో వస్తుంది కనుక వివరాలు తర్వాత చెబుతాను. సెలెక్టు కమిటీలో డ్రాస్టిక్‌గా రివైజ్ చేయాల్సి ఉంటని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती :–अध्यक्ष महोदय। मुख्य मंत्री ही की शब्दावली का अगर मैं प्रयोग करूं तो उन्हों ने यहां अवजेकटिविटि की चर्चा की। आवजेकटिविटि या सवजे-कटिविटि यानी वस्तुनिष्ट और व्यक्तिनिप्ट सच या झूठ अच्छा या बुरा यह बहुत हद तक दृष्टि पर निर्भर है कि आप उसकी किस दृष्टि से देखते हैं।

दूसरी चीज अध्यक्ष महोदय यह कि मुख्य मंत्री ने यहां फरीडम आफ प्रेस की चर्चा की। मैं यह मानता हूं कि जब तक जनतंत्र में अटूट विश्वास न हो तब तक फरीडम आफ प्रेस की बात करना वेमतलब हो जाता है। क्योंकि सही बोलने की छूट तो भगवान के घर से भी मिली हुअी है। असल में फरीडम आफ प्रेस का मतलब यह भी है कि गलत काम करने का भी अधिकार रहना चाहिये। इस के बाद उस आदमी को सजा मिल सकती है। अगर वह अपनी सारी जिम्मेदारी को मानते हुए भी गलत काम करता है तो उस को बाद में सजा दी जा सकती है। लेकिन पहले से ही उस पर किसी तरह की पाबन्दी लगा देना वह फरीडम आफ प्रेस के तहत नही आएगा। यह मेरी विश्वास है। यहां पर ब्रह्मानंद रेड्डी साहब ने इनटरनल सेक्योरिटी और पीस वाली बात कही। मैं भी यही चाहता हूं कि इनटरनल' सेक्योरिटी और पीस हो। लेकिन मैं यह नहीं चाहता कि सेक्योरिटी सिर्फ मसान की सेक्यो-रिटी हो यह वह पीस और शांति या सुरक्षा हो जैसे मसान या कवरस्तान में होती है। इस तरह की सेक्योरिटी से देश वनने वाला नहीं है। देश में कुछ गडबड भी होनी चाहिए विचारों का घषर्ण होना चाहिऐ इस के लिए राय की अभिव्यक्ति का पूरा अधिकार होना चाहिए। इस के साथ ही प्रजातंत्र में हर एक चीज में पक्ष और प्रतिपक्ष होता ही है। इस के लिए राय को जाहेर करने की पूरी छूट होनी चाहिए। यह जो बिल पेश किया गया है उस से दूरगामी परिणाम होंगे लेकिन इसका एक ततकाल परिणाम यह निकला कि जैसे ही बिल की चर्चा यहां शुरू हुअी जैसे ही वह सदन में पेश किया गया हैदराबाद के एक अखबार रहनुमा-ए-दकन के पास नोटिस चला गया कि आप को क्यों न चालान किया जाये आप ने गलत रिपोटिंग की या साम्प्रदायिक आधार पर रिपोरटिंग की।

जहां तक इस बिल का सवाल है इस में यह है कि स्टेट गवर्नमेंट आर एनी आफीसर। यह बात स्पष्ट है कि इस के दुरूपयोग होने की संभावना है। जिस पतरह् सेपिछले २० साल से सरकार का रवैया रहा है यह निश्चित होजाता है कि सरकार के पास यह हथ्यार रहे तो वह इस का दुरूपयोग करने की कर सकती है। यहां पर यह हवाला दिया गया कि पंजाब में इस तरह का एक्ट पास किया गया है। मैं यह कहना चाहता हैं कि अगर पंजाब ने कोअी गलती की है तो उस का यहां उदाहरण लेना किस हद तक ठीक है।

पबलिक आरडर के संबन्ध में मैं सिर्फ दो मिसालें देना चाहता हूं। मान लीजिए कि कुछ लडके आंगन में फुटबाल खल रहे हैं। गोला जाकर किसी की कांच की खिडकी को

लगजाता है। इस की वजह से वह मकान वाला नाराज होकर बाहेर आकर मारना पीटना और झगडा करना शुरु कर देता है तो क्या वह पबलिक आरडर के तहत आसकता है। इस संबन्ध में सर्वोच्च न्यायालय न पबलिक आरडर के विशय में काफी तफसील से चर्चा की है। मैं यह आशा करूंगा कि सरकार इस चीज को लान से पहले अच्छी तरह से इस बात पर विचार करले कि पबलिक आरडर क्या है और क्या नहीं है। इस के साथ ही अध्यक्ष महोदय डीसेनसी और मोरेलिटी की बात भी की गई। मैं नहीं जानता कि मुख्य मंत्री महोदय या जो डढ दरजन मंत्री यहां है कोओी भी रामप्पा का जो मंदिर है या खजूराहू या कोनाकर्श है यह कभी उन लोगों न देखा है या नहीं। इस के साथ ही एक उदाहरण मैं यह पेश करना चाहता हूं कि पश्चिमी यूरप या यूरप या अमेरीका में किसी भी प्लेटफार्म पर या सडक पर अपनी प्रमिका को चूमना डीसेनसी माना जाता है। और अगर नामपल्ली स्टशन पर कोओी अैसी ही हरकत करन लग तो सरकार निश्चित रूप से उस को इनडीसेंट और इम्मारल कह देगी। इस से साथ मैं नही जानता कि इन लोगों न डी. एस. लारेंस की किताब लेडी चेटरलीज लवर पढी है या नहीं पढी है। इसमे डीसेनसी और मोरालिटी के बारे में अमेरीका की सुप्रीम कोर्ट न बहुत विस्तार से चर्चा की है और हमारे हिन्दुस्तान में भी अकबर पदम नामक चित्र-कार है उन्हों न एक चित्र बनाया था उसका भी मामला बांब सर्वोच्च न्यायालय म गया उस वक्त यह डीसेनसी और इनडीसेनसी का जो मामला है उस की जांच उन्हों न की थी। इस में यह है कि सरकार केया किसी अफसर या एधारिटी की राय में यह चीज आजाती है कि यह डीसेंट है या नहीं है या पबलिक आरडर के तहत है या नही है या कम्यूनल है या नहीं है तो वह उस को लेकर चला जाता है।

इस बिल के संबन्ध में दो तीन बातें कहना चाहता हूं। यह तो मेरी निश्चित राय है कि यह बहुत ही काला और भद्दा बिल है। और इस सदन को इसे कभी पास नही करना चाहिए। क्योंकि सरकार किसी चीज को छापना न चाहे तो उस की मनाही की जासकती है। दूसरी आपत्तिजनक चीज यह है कि...... 

Require that any matter, covering not more than two columns, be published in any perticular issues of a newspaper......

यह एक अैसा बिल है जिस से तमाम अखबारों को खरीद लेन वाली बात होगी। जनरलिजम का मतलब बहुत साफ है। पत्रकार को यह अधिकार है कि वह अपन अखबार में किसी चीज को छापे या न छापे। इ्स सबका फैसला वह खुद करता है। लेकिन यहां सरकार चूंकि पैसा देती है इस लिए अहकाम जारी करती है कि यह दो कालम छाप दीजिए। कल मुझ इस बात का डर है कि ब्रह्मानंद रेड्डी साहब की तसवीर ही लोग इस में छाप दिया करेंग। एक हुकुम निकल जाएगा कि उनकी तसवीर छाप दो।

दूसरी चीज पूर्व सेनसर है यहां यह है कि :

Require that any matter relating to a particular subject or class of subjects, shall, before publication, be submitted for security ......

यह बहुत ही अनन्याय पूर्ण है। यह बात किसी तरह समझन में नहीं आती और किसी जाप्र तंत्र देश में अैसा नहीं होता है।

Smt. J. Eswari Bai :—Sir, Leave was granted for the introduction of the Andhra Pradesh Special Powers (Press) Bill in the House yesteraay, for which there was opposition. This black bill is now being rushed through today.

An hon. Member :—Can she read a speech ?

Smt. J. Eswari Bai :—Ladies are allowed. This black bill is being rushed through today by the ruling party witn their brute majority in a hurried manner without any reference to the organization representing the Fourth estate. Posing themselves as democrats, these Congressmen intend flouting public opinion, on the one hand, and throttling the newspapers, on the other. A complete day has been allotted to see that this unwanted measure is hurried through so that the party in power can curb the press and control the publicity. One can understand as to what motivated this Government to come forward with such a bill. దీనిని ప్రవేశపెట్టిన రాజుగారు కూడి ఒకప్పుడు Publicity Officer గా కాంగ్రెసులో ఉండేవారు. మొన్నటిదాకా Daily News editor గా ఉన్నారు. ఆయనే దీనిని ప్రవేశపెట్టారు. రజాకార్ జమానాలో యిక్కడ గడబిడలు జరిగినప్పుడు, వాళ్ళ ప్రాణాలకు ఏ హానివచ్చినా ఫరవాలేదని ఈ ఒక్క ప్రెస్సే హైదరాబాద్‌ను కాపాడిందన్నమాట.రాజుగారు షోలాపూర్‌లో కూర్చుని, విజయవాడలోకూర్చుని ఏవో చందాలు వసూలు చేసుకొని యిక్కడ ఏమి అవుతుందోనని Press వారి ద్వారానే చదువుకొనేవాళ్ళు. ఒకప్పుడు దేవతలు రాక్షసులు అమృతం విషయంలో తగాదా పడ్డప్పుడు, అప్పుడు పత్రికలు లేకుండినాయి—నారదుడు యిక్కడ అక్కడ చెప్పేవాడు. ఇప్పుడు ఏ చిన్న విషయం అయినాగాని press ద్వారా తెలుస్తోందన్నమాట. ప్రెస్ యొక్క ఫ్రీడంను అణచడానికి మన ప్రభుత్వం పూనుకున్నది. కంచికచెర్ల అన్యాయాన్ని, యిటువంటి ముఖ్యమైన విషయాలను పబ్లిక్ దృష్టికి ప్రెస్ తీసుకువచ్చినందుకు మన ప్రభుత్వంవారిని అణచడానికి ప్రయత్నిస్తున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ బిల్లు హామ్లెట్ పొజిషన్‌లో వున్నది. 'టుబి ఆర్ నాట్ టుబి' అనే పొజిషన్ అవుపడుతున్నది. దేశంలో కమ్యూనల్ ఎట్మాస్ఫియర్ కనబడుతున్నది కాబట్టి, దానిని అరికట్టడానికి యిది తీసుకువస్తున్నాం అని చెబుతున్నారు. ఈ బిల్లు ద్వారా క్రింది ఆఫీసర్సుకు సంపూర్ణమైన అధికారం యివ్వడం జరుగుతున్నది. వారు తమ మనోభావాలకు అనుకూలంగా గనుక పత్రికలు లేకపోతే వాటిని నొక్కి వేయడానికి అవకాశం వున్నదనేది ప్రస్ఫుటంగా కనబడుతున్నది. నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌వారు చెప్పినమాట ఒకటి వున్నది అంటున్నారు. అందులో వున్నదేమంటే—'Prohibition of printing or publication or he communal matters for a specified period అనేని దానితో బాటుగా. 'కమ్యూనల్' అనేమాట కూడా కలిపేటప్పటికి మొత్తం విస్తరించడానికి వీలయినది. పత్రికలకు స్వాతంత్ర్యం వుండాలని కోరేవాళ్లలో మనం ఒకరం.

అందుకొరకు నిరంతరం ఆందోళన చేశాము. ఇవాళ ప్రెస్‌లో కొంత, కొన్ని విషయాలకు సంబంధించి దుష్ప్రచారం జరుగుతున్నమాట వాస్తవమే. అయితే, యీ బిల్లు స్కోప్‌ను మాత్రం దృష్టిలోకి తీసుకుంటే అది ఎంత పొడుగాటి చెయ్యి అవుతుందో బోధపడడం లేదు. అన్నింటికంటె ముఖ్యంగా యిందులో వ్రాసిన ఒక వాక్యం చూడండి —of late there is a growing tendency in certain sections of a Press go give communal colour to every incident involving persons of different religious,racial or linguistic groups or caste or community and publish reports. దీనికి మొట్టమొదట నేరస్థులు ఎవరు అవుతారు? గవర్నమెంటులోని పోలీసువారే నేరస్థులు అవుతారని చెప్పాలి. ఎందుకంటే — మాల, మాదిగ అని కులాన్ని మెన్షన్ చేస్తున్నవారు వారు. అదే పత్రికలో వేస్తే 'కమ్యూనల్' అంటున్నారు.

ఇంక, అబ్సీన్ లాంగ్వేజ్‌కు సంబంధించి చూడడానికి ఒక కమిటీ వున్నది. ముఖ్యమంత్రిగారికి లెటర్స్ వచ్చాయి. పత్రికలలో లెటర్స్ వచ్చాయి. అబ్సీన్‌గా వున్నవాటిని నిషేధించడానికి యివాళ సి ఆర్. సి సి. క్రింద అబ్సల్యూట్ పవర్స్ వున్నాయి. దీనిని సెలెక్టు కమిటీకి పంపిస్తాం అంటున్నారు. మెయిన్ స్పిరిట్‌లోనే తేడా వున్నది. 'కమ్యూనల్' అనేది ఏ విధంగా నిర్ణయిస్తారు? ఇది తప్పకుండా అనుమానాలను రేకెత్తించేదిగా తయారయింది. కారణం, యీ మధ్య బ్లాక్ లిస్టులో నేషనల్ పేపర్సును ఇంక్లూడ్ చేశారు. రెస్పాన్సిబిలిటీ వున్న డైరెక్టొరేట్ వారే ఆ విధంగా చేస్తే, యింక రెస్పాన్సిబిలిటీ లేనివారు ఏవిధంగా చేస్తారో ఊహించండి. అందువలన, యిది నిజంగా 'బ్లాక్ బిల్లు' అవుతుందేమోననే భయం నాకు లేకపోలేదు. ఇది సెలెక్టు కమిటీకి పోతున్నది కాబట్టి, అక్కడ నుంచి ఏ రూపంలో వస్తుందో చూసి, తరువాత మనం ఆలోచించవలసివుంటుంది. Press is the organ which must have freedom in democracy out of vestiges. సెలెక్టు కమిటీ నుంచి ఏ రూపంలో వస్తుందో చూస్తాం.

شری سلطان صلاح الدین اویسی ( چار مینار ) — مسٹر اسپیکر سر - جو بل اسوقت ایوان میں پیش کیا گیا ہے میں اسکی بھر پور مخالفت کرتا ہوں اس بل پر چیف منسٹر صاحب کی تلگو تقریر کو جہاں تک میں سمجھ سکا ہوں قومی کونسل اور یکجہتی کا مسئلہ ہے - قومی کونسل یکطرفہ کانفرنس تھی - جس طبقہ کے ہزاروں آدمی مارے گئے انکا ایک نمائندہ بھی اس کانفرنس میں شریک نہ تھا - آپ نے یکطرفہ فیصلہ کیا ہے - آج مثال یہ دیجاتی ہے کہ پنجاب میں بھی یہ قانون ہے - مثال ہمیشہ اچھی چیز کی دیجاتی ہے بری چیز کی نہیں دیجاتی - اس سے تو گورنمنٹ کا ذہن سامنے آگیا ہے ایک طرف ان اخبارات کو اشتہارات سے بھی محروم کیا گیا ہے - دوسری طرف کل ' رہنمائے دکن '، ' شعور ' اور ' ابن الوقت ' کے خلاف نوٹسس جاری کیگئی ہیں - کل کا چیف منسٹر صاحب کا بیان موجود ہے کہ ہمیں اردو اخبارات پر دباو ڈالنا نہیں ہے لیکن اسکا عملی ثبوت سامنے

گیا ہے - پھر یہ کہنا کہ فرقہ وارانہ فسادات کو روکنے کیلئے ایسا کیا جارہا ہے تو میں سمجھتا ہوں کہ یہ ایک ایسی بات ہے جسکے کوئی معنی نہیں - جب حیدرآباد میں فسادات ہوئے تو پولیس انجان رہی - پولیس عہدہ داروں کا آج تک بھی تبادلہ تک نہیں کیا گیا - مسلم طبقہ جو آج بیس برس سے لٹ رہا ہے - تباہ ہورہا ہے وہ انکی آواز کو عوام کے سامنے لاتے ہیں لیکن آپ اسکو بھی دبا دینا چاہتے ہیں - یہ ایک نہایت افسوس کی بات ہے - اس قسم کا قانون آپ لائینگے تو اسکی مثال ایسی ہے کہ مرتا کیا نہ کرتا - بیس برس کے بعد بھی آپ امن و سکون قائم نہ کرسکے - ہر ایک مسئلہ کا علاج آپ نے قانون سے کرنا چاہا - یہ مناسب نہیں - میں سمجھتا ہوں کہ حکومت کو اس بل کو فوری واپس لے لینا چاہئے - آپکے پاس پہلے سے بڑی ایک قانون موجود ہے - میں کہونگا کہ حکومت حالات کے تقاضوں کا خیال کرے - اسکے ساتھ میں حکومت سے یہ بھی کہونگا کہ آپ اپنی دو طرفہ پالیسی کو ختم کیجئے - اخبارات کی اطلاعات کی فہرست کو واپس لیجئے - اس بل کے پیش ہونے کے بعد تو آپ کی نیت ظاہر ہوچکی ہے - ظاہر ہے کہ اسکا بار اس طبقہ پر پڑیگا جو بیس برسوں سے کچلا جارہا ہے -

డాక్టర్ టి వి. ఎస్. చలపతిరావు:—అధ్యక్షా, ఎనిమిది క్లాజులువున్న యీ బిల్లు చూస్తే చాలచిన్నదిగా వున్నది కాని దీనిపరిస్థితి చూస్తే సీమ టపాకాయలా వున్నదనిపిస్తోంది. సీమటపాకాయ సైజు చాలచిన్నది, కాని అది కాల్చివేసేటప్పటికి ఏమిచేస్తుందో నేను వేరే చెప్పనక్కరలేదు. సీమ వచ్చి మిరపకాయలాకూడ యీ బిల్లు వుందని చెప్పవచ్చు. అది చిన్నదేఅయినా ఘాటు ఎక్కువ. నాకు ఇది చదవగానే ఇంకొక అభిప్రాయంకూడ కలిగింది. బ్రహ్మానందభరితమైన యీ శాసన సభలో ప్రమాదభరితమయిన శాసనం ఇదే మొదటిది అవుతుందని. అయితే, ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం విన్నతరువాత, బిజినెస్ అడ్వయిజరీకమిటీ తీర్మానం విన్నతరువాత యీ ప్రమాదం కొంచెం తగ్గిపోయే అవకాశంకూడ లేకపోలేదనిపించి కొంచెం ధైర్యం వచ్చింది. కోటయ్యగారు చెప్పినట్లు ఇందులో ప్రధానమయిన లోపమేమంటే—ఇందులో డెఫినిషన్సు లేవు. లేనప్పుడు ఇది ఎటయినాపోవచ్చు. ఇట్ యీజ్ వెగ్, ఎట్ ది సేమ్ టైమ్ వెరీ వైడ్ ఆల్సో. వేగ్ గానూ, వైడ్ గానూ వున్నప్పుడు యీ డెమొకల్స్ సోర్డు ఎవరినెత్తిన పడుతుందో చెప్పలేము. సెలక్టు కమిటీవారు యీ లోపాన్ని తీసేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తీసేస్తారని ఆశిస్తున్నాను. క్లాజ్ 2 లో చెప్పినది ఎన్‌ఫోర్స్ చేయడానికి ప్రాక్టికల్‌గా ఎంతవరకు అవకాశం వుంటుందనేది సందేహంగా వున్నది. ఈ పక్షమయినా, ఆపక్షమయినా, ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్షంవారు — అందరూకూడ మతకల్లోలాలు పనికిరావని, వాటిని ప్రోత్సహించే రచనలు, పత్రికలు పనికిరావని, చిత్రాలు, వ్యాసాలు పనికిరావని ఏకాభిప్రాయంతో, ఏకకంఠంతో చెబుతున్నారు. ఇది చాలమంచి శుభసూచకమని

సంతోషించవలసి వుంది. మతకలహాలు రేపేవి, అవాంఛనీయమయిన నైతిక విలువలను తగ్గించే దృశ్యాలు, వ్రాతలు — వీటిని నిషేధించడంకంటె నిరోధించడం ప్రివెంటు చేయడం ఎట్లా అనేది చూడాలి. క్లాజు రెండులో వున్నదాని ప్రకారం ప్రివెంటు చేయడం జరుగుతుందా అంటే నాకు ఎక్కడా కనుపించడంలేదు. The State Government or any Officer or authority empowered by them in this behalf if satisfied that it is necessary so to do, for the purpose of preventing or combating any activity.

(a) prejudicial to the maintenance of communal harmony affecting or likely to affect public order; or

(b) offending or likely to offend against public decency or morality;

May, by order in writing addressed to a printer, Publisher or editor,—

(i) prohibit the printing or publication in any document or any class of documents, etc. etc. ఆంధ్రజ్యోతిలోగాని, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లోగాని వారు ఏమి వ్రాయబోతున్నారో, ఏ న్యూస్ ఐటం వేయబోతున్నారో, ఏ ఎడిటోరియల్ వ్రాయబోతున్నారో యీ ఆఫీసరుకుగాని, ప్రభుత్వానికిగాని ముందుగా ఎట్లా తెలుస్తుంది? తెలియడానికి అవకాశం లేదు. తెలియనప్పుడు ఎట్లా నిరోధిస్తారు? ఈ బిల్లు చట్టమై అమలుచేయాలంటే ఏ ఆఫీసరునైనా వారి ఊహకు అందని విషయం — రేపు ఎడిటోరియల్ ఏమివస్తుందో — ఏ న్యూస్ కాలంలో ఏమివస్తుందో — ఎట్లా అమలుచేయగలుగుతారు? ఈ ఎక్స్‌ప్లనేషనులో యిచ్చినదానిని బట్టి చూస్తే "In this section, "document" shall include any matter written, expressed or described upon any substance by means of letters, figures, marks, signs or other visible representations or by more than one of those means which is intended to be used or which may be used for the purpose of recording that matter." ఏ ఎడిటర్‌గాని, ఏ ప్రింటర్‌గాని, ఏ పబ్లిసర్‌గాని కమ్యూనల్ హార్మనీకి వ్యతిరేకంగా, కులతత్వాలను, మతతత్వాలను రెచ్చగొట్టేరీతిగా ఏమి ప్రకటించబోతున్నాడో ముందుగానే ఆఫీసర్‌లకు తెలియడానికి అవకాశంలేదు. దానిని నిరోధించడమే ప్రధాన ఉద్దేశమని చెబుతున్నారు. అది మేము బలపరుస్తున్నాము. ప్రతిపక్షాలుకూడ ఇదేచెబుతున్నాయి. ప్రతి పేపరుకూడ పబ్లికేషను ప్రారంభించేముందు జిల్లా కలెక్టర్ దగ్గరకు డిక్లరేషనుకు వెళ్ళాలి. అప్పుడు పెట్టే కండిషన్సులో దేశ సమగ్రత గురించి కొన్ని పార్టీలవారు ఇటీవల ఆందోళన లేవదీయడం మొదలుపెట్టారు. ఈ స్థానం అయిపోవాలి, ఆ స్థానం అయిపోవాలి, విడగొట్టాలి అని. ఉదాహరణకు మనవి చేస్తున్నాను. దానిని నిరోధించడానికి మన కాన్‌స్టిట్యూషన్‌నే సవరణచేశారు. ఒక అభ్యర్థి ఎన్నికలలో పాల్గొనేముందు నామినేషన్ పత్రం దాఖలుచేసేముందు ఇంటిగ్రేషనుకు భిన్నంగా వ్యవహరించను, నాకు వచ్చిన అధికారాన్ని, పదవిని దుర్వినియోగం చేయను అని ప్రమాణంచేస్తేనే అది వాలిడ్ నామినేషన్ అవుతుంది. జిల్లా కలెక్టరుల దగ్గర ఇప్పుడున్న పేపర్లవారు, కొత్త పేపర్లను స్థాపించేవారు డిక్లరేషన్‌కు వెళ్ళినప్పుడు లైసెన్సు టు ప్రింట్, పబ్లిష్ అండ్ ఎడిట్ కావాలని వెళ్ళినప్పుడు ఇందులో వున్నదానిని నిరోధించడానికి షరతులు పెట్టితే యీ ఆబ్జక్టు నెరవేరడానికవ

కాశం వుంటుందని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు, యాబ్సల్యూట్ ఫ్రీ సెన్సార్‌షిప్ లేదు. దట్ యీజ్ ది సిల్వర్ లైనింగు ఇన్ ది క్లవుడ్స్. హైకోర్టుకు యిచ్చారు. హైకోర్టుకు వెళ్లి రిట్సుకూడ— ఎంతకాలం పట్టుతోందో నేను వేరే చెప్పనక్కరలేదు. ఈ ఆబ్జక్ట్సులో "Further, there has been a spate of journals which indulge in writings which are scurrilous or are grossly indecent or obscene". అని ఉంది. ఇది యదార్థమే. ముష్‌హూమ్ గోత్ క్రింద రోజుకు ఒక పేపరు వస్తున్నది. పర్సనల్‌గా ఏదో ఒకరిని నిందించడానికో, కాలెక్టర్ అసాసినేషనుకో పుబ్బలో పుట్టి మఘలో మాడిపోయినట్లుగా యీ పత్రికలు రావడం జరుగుతోంది. అలాటి వాటిని ఎఫెక్టివ్‌గా నిరోధించవలసిన అవసరం వుంది. కాని, ఇందులోవున్న, క్లాజులు చూస్తే అలాంటి అవకాశం కనిపించలేదు. చెప్పిన ఉద్దేశాలు నెరవేరడానికి డిక్లరేషను టైములోనే యీ షరతు పెట్టినట్లయితే సరిపోతుంది. క్లాజు 7 లో నో సూట్ ఆర్ ప్రాసెక్యూషను అన్నారు. ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం కూడ అధికారం దుర్వినియోగం చేసుకుని ఎవరినైనా కొందరిని అక్రమంగా తీసుకువచ్చి ఇది వేయబోతున్నావు. వేశావు అని కోర్టులోపెట్టితే అనవసరంగా వ్యక్తిగతంగా ద్వేషం పెట్టుకొని చేశావని ప్రాసిక్యూషను చేయకుండా వుండడానికి ప్రొవిజను పెట్టారు; ప్రభుత్వం కూడ అది యాంటిసిపేట్ చేస్తున్నది కనుక వీటన్నిటినీ నివారించడానికి ప్రాక్టికల్‌గా ఆ డిక్లరేషను టైములోనే యీ షరతులు పెట్టితే ప్రభుత్వం యీ బిల్లువల్ల సాధించదలచుకున్న ఉద్దేశం నెరవేరుతుందని అభిప్రాయపడుతూ ఆ విధంగా దీనిని సెలక్టు కమిటీవారు ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, ప్రెస్ బిల్లుకు సంబంధించి ఇంతకుముందు వున్న అధికారాలేకాకుండా స్పెషల్ పవర్సు తీసుకోడానికి తొందరపాటుతో యీ బిల్లు పాస్ చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. కాని, ఇది సెలక్టు కమిటీకి పోతోంది అనుకోండి. ముఖ్యమంత్రిగారు పంజాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును తు చ. తప్పకుండా పెట్టాము రెండు మూడు సెంటెన్సెస్ మాత్రం ఛేంజి చేశాము అంటున్నారు. ఉత్తర భారతంలోవున్న పరిస్థితులు వేరు, దక్షిణభారతంలో ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లోవున్న పరిస్థితులు వేరు. అక్కడ హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు వెళ్లి ప్రెస్‌వారు క్వశ్చను చేశారు, అయినప్పటికీ పాస్ కాలేదు అన్నారు. లచ్చన్నగారు చెప్పారు— యీ బిల్లుకూడ వున్నది వున్నట్లుగానే పాస్‌చేస్తే హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు తీసుకువెడతామనే అభిప్రాయం వ్యక్త పరచారు. అసలు ప్రొసీజరు ప్రకారంకూడ హైకోర్టు, సుప్రీం కోర్టు అభిప్రాయాలు తెలుసుకోడానికి ప్రాక్టీస్ అండ్ ప్రొసీజర్ ఆఫ్ పార్లమెంటులో— క్లియరుగా వుంది. అందువల్ల యీ ప్రెస్ బిల్లు పాస్ చేసేముందే హైకోర్టు అభిప్రాయంగాని, సుప్రీంకోర్టు అభిప్రాయంగాని తీసుకొని చేస్తే మంచిదని చెబుతున్నాను. లా మినిష్టరుగారికికూడ చూపించడం జరిగింది. ఈ ప్రొసీజరుననుసరించి ఆవసరం అనుకుంటే హైకోర్టు అభిప్రాయం కూడ తెలుసుకుంటే తప్పులేదని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు ఉద్దేశాలు, కారణాలలో జాతి సముదాయములోని వివిధ మత కుల వర్గాలమధ్య వర్గభేదాలను రేకెత్తించే పేపర్లను కంట్రోలు చేయడానికి యీ బిల్లు ఉద్దేశించినట్లు స్పష్టంగా చెప్పారు.

కారెక్టర్ లెస్‌గా — సెక్సుకు సంబంధించినవి వచ్చినట్లుగా బిజినెస్ కమిటీలో చెప్పారు. అలాంటివి నిషేధించవలసినదే. అట్లా నిషేధించడానికి యీ ప్రత్యేకమైన బిల్లు లేకుండానే నిషేధించే అధికారం కాన్‌స్టిట్యూషను ప్రకారం — లా అండ్ ఆర్డరు విషయం వచ్చినప్పుడువుంది. మన గవర్నమెంటువారు రెండు మూడు ఉర్దు పత్రికల మీద ఒక పిటిషను పెట్టినట్లుగాకూడ యీవేళ పేపర్లో వచ్చింది. అలాంటి అధికారాలు వుండగాకూడ శ్రీనగర్‌లో జరిగిన దానిని దృష్టిలోపెట్టుకొని, ఆ తీర్మానముననుసరించి యీ బిల్లు చేయడం జరుగుతోంది అన్నారు. ఇందులో సబ్ ఇన్‌స్పెక్టరు హోదా వున్నవారికి తక్కువకాకుండా అన్నారు. అంతకు తక్కువవారు హెడ్ కానిస్టేబిల్, పోలీసు అవుతారు. సబ్ ఇన్‌స్పెక్టరు అవినీతికి పాల్పడితే ప్రెస్సువారు వారి లంచ గొండితనాన్ని బహిర్గతం చేసి, బయటపెట్టితే అతను ప్రెస్‌మీద పగపట్టే పరిస్థితి కూడ వుంది. అందువల్ల యీ సబ్ ఇన్‌స్పెక్టరు అనేది పూర్తిగా తీసేసి ఆర్. డి. ఒ. కేడర్‌కు ఎక్జిక్యూటివ్‌కే ఆ అధికారం వుండాలి. పోలీసువారికే యీ అధికారం యిస్తే దుర్వినియోగం చేయడానికి అవకాశాలున్నాయి. ఇట్లా మనం అన్నిచోట్లకూడ చూడడం జరుగుతోంది. ఈ మధ్యనే పత్రికలగురించి హైదరాబాదులో జరిగిన ఘటనల గురించి బెంగుళూరునుంచి వచ్చే పత్రికలు — ఇలాంటి పత్రికలను తప్ప కుండా కంట్రోలు చేయవలసినదే. ఇక్కడ సబ్ ఇన్‌స్పెక్టరు హోదా అనేది చాలా డేంజర్‌గా వుంటుంది కాబట్టి తీసేయాలని మనవి చేస్తున్నాను. స్వాధీన పరచుకునే అధికారాలు విషయంలో 60 రోజులు అనేది చాలా తక్కువ time అని దానిని extend చేయాలని మనవిచేస్తున్నాను. మత సామరస్యం అనే భావమే కాకుండా అశాంతిని sex సంబంధించిన విషయాలను ప్రోత్సహించే వాటిని కూడా ఇందులో చేర్చడం మంచిదనికోరుతూ ఈ బిల్లు ఈ రూపంలో కాకుండా వేరే రూపంలో వచ్చేట్లా మార్చాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వి. కె. రావు :— అధ్యక్షా, ఇటువంటి బిల్లును ఇరవై సంవత్సరాల క్రితం ఏ శాసనసభలోనైనా ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటే దానిని ప్రతి ప్రజాస్వామికవాది, ప్రతి freedom lover tooth and nail fight చేసేవాడని అభి ప్రాయపడుతున్నాను. దురదృష్టవశాత్తు కాలప్రవాహంలో మనం మెత్తబడి పోయా మేమో అనుకుంటాను. చాలా అమాయకంగా ప్రభుత్వం చెబుతోంది. మాటలలో అంగీకరించేవాణ్ని నేనుకాదు. మీరు క్లాజు 2 క్రింద ఏమి పెట్టారంటే —

(a) prejudicial to the maintenance of communal harmony affecting or likely to affect public order; or

(b) offending or likely to offend against public decency or morality What do you mean by "prejudicial to the maintenance of communal harmony;" What do you mean by 'to affect public order'; what do you mean by "offence against public decency or morality"? Now they differ. I know what you mean by democracy and I know what you mean by freedom. And I know what I mean by freedom and democracy. We are fundamentally differing on these issues since the country has won freedom. The attitude of your has been dictatorial it is an attitude that you are born to rule this country, that you are

born to decide every value in this country. Out of that attitude every thing has been arising. What is the hurry to come with a Bill like this. It is called Special Powers Press Bill. If at all you are against anti-communal preaching, I am also against it. No man should go about killing each other for the simple reasen that one belongs to another regliion· No man should preach against another for the simple reason that he belongs to another caste. What is the Special Powers Press Bill? You should have said "Anti-communal Bill". You should have said so. ఏ పరిస్థితులలో ఈ బిల్లు తెచ్చినది మరచిపోవడానికి వీలులేదు. మీ సహచరుడు, కొలీగ్ అయిన తిమ్మారెడ్డి గారు యాన్‌టీ కమ్యూనల్ టెన్‌డెన్‌సీ వచ్చినపుడు ఆయనపై చర్య తీసుకోడానికి సాహసము లేక ప్రెస్ దానిని రిఫ్లెక్ట్ చేసినదని పార్లమెంటులోనూ, శాసనసభలోనూ చర్చకు వచ్చిందని దానిపై ప్రెస్‌కు సంబంధించి ఈ బిల్లును తెచ్చారని జ్ఞాపకం ఉంచుకోవాలి. ఇందులో విజయం పొందుతారని నేను అనుకోడం లేదు. ఈ విషయం గమనించకుండా మీ అమాయకత ప్రవర్తనను నమ్మి నిజమనుకుంటే ఆంధ్ర ప్రజలను ద్రోహం చేసినవారము అవుతాము. Conscience కు వ్యతిరేకంగా పోయినవారము అవుతాము. Communal harmony కి prejudicial గా వ్రాసిన పత్రికలు ఎక్కడ వున్నాయి, ఏవి ఉన్నాయి, వాటిపై చర్యతీసుకోడానికి అభ్యంతరం ఏమిటి? అటువంటి అభ్యంతరాలు ఏవైనా ఈ Supreme House లో తీసుకు వచ్చారా అంటే లేదు. వస్తే హర్షించేవారము. అప్పుడు కావలసిన అధికారాలు ఇచ్చేవారము. అధికారాలు చాలడంలేదు అన్నంతమాత్రం చేత ఎంతో త్యాగంతో రక్తం ధారపోసి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని fundamental rights ను హత్య చేయడానికి ఈ పద్ధతిలో అధికారాలు ఇవ్వడానికి మేము ఇక్కడ కూర్చోలేదు. ఒకవేళ ఎవరైనా మీ సమ్మోహనాస్త్రంలో పడిపోతే, ఎవరైనా పొరపాటు మార్గం పట్టినట్లయితే సరిదిద్దుకోడానికి ఈ ఉపన్యాసాన్ని తీసుకోవాలని కోరుతున్నాను. Fundamental rights గురించి ఒక్కమాట విన్నవిస్తాను. In the preamble to the constitution liberty of thought, expression and belief is there. It is a fundamental right which one cannot trample upon under whatever plea, under whatever name, under whatever Bill the Government may enact. That cannot be permitted, Sir, and therefore request them to kindly withdraw it. If it is not done innocently, ponder over my thought. If they are not prepared to ponder over my thought, we have got to fight against it tooth and nail. Constitution లో right to freedom ప్రత్యేకంగా define అయివున్నది. దానిని చదివారా? అర్థం చేసుకున్నారా? దానిని గురించి జీవితంలో పోరాడారా? పోరాడితే రక్తం యింకా ప్రవహిస్తోందా? ప్రవహిస్తే ఎందుకు ఈ బిల్లు తెచ్చారని అడుగుతున్నాను. All citizens shall have the right to freedom of speech and expression. కనుక ఇది fundamental rights ను freedom ను sabotage చేసే బిల్లు అని విన్నవించుకుంటున్నాను Reasonable restrictions of a particular right from being abused—ఇటువంటి విలువైన మాటలు చాలా విన్నాము. బ్రిటిషు వారి కాలంలోను విన్నాము. బ్రహ్మానందరెడ్డిగారి కాలంలో వినదలచుకోలేదు. మాటలతో వ్యవహారం చేయడానికి లేదు. మీ ఉద్దేశం మంచిదై ఉండవచ్చును.

ఇంకా మూడున్నర సంవత్సరాలు పరీక్ష చేయవలసి ఉంటుందేమో, మాటలద్వారా సదుద్దేశం ఉంది అంటే కాదు. It determining the reasonableness of the restriction imposed by the law. one of the tests which has been applied by our courts is whether the restriction is imposed by the authority which is empowered by the legislature subjectively or objectively. కనుక ఈనాడు సర్వ విజ్ఞానాన్ని తమలో ఇముడ్చుకున్నట్లు ఈ House ముందుకు వస్తే సబబుగాలేదు. దీనికి అవసరంలేదు, ఈ బిల్లునకు ఏమీ కారణాలు లేవు. మా మిత్రులను బ్రహ్మానందరెడ్డిగారు చాలా చక్కగా లోబరచుకుంటారు. నన్నూ లోబరచుకుంటూంటారు. దానిని సెలక్టు కమిటీకి పంపితే బాగుంటుదని మమ్మల్ని మాయచేయడానికి పూనుకున్నారు. అదివద్దు, నాయనా; మీకు నమస్కారాలు; సెలక్టు కమిటీ వద్దు, ఏదో పడ్డాము మీ బురదలో. దీనిని ఉపసంహరించుకోండి. పేరు బాగా ఉంటుంది. It is not gaining a point for me. ఆంధ్ర ప్రజల స్వాతంత్ర్యాన్ని తగ్గించినవారము అవుతాము. ఈ కొద్ది మాటలతో సెలవు తీసుకుంటున్నాను,

శ్రీ జి. బి. అప్పారావు (జామి) :—అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశ పెట్టడంలో నవనాగరిక ప్రపంచంలో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం black list లో పడిందేమో అని కొంచెం బాధపడుతున్నాను. ఈ బిల్లు కేవలం ప్రమాదపూరితమేకాదు. ప్రజాస్వామ్యానికి చాలా ద్రోహకారియని మనవిచేస్తున్నాను. స్వాతంత్ర్య సమరంలో భారత దేశానికి సంపూర్ణమైన సేవ అపారంగా, అద్వితీయంగా, అనన్య సామాన్యంగా చేసనవి పత్రికలుకావు అని ఎవరూ చెప్పడానికి ధైర్యంచాలదు. పత్రికలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేకపోతే బహుశా స్వాతంత్ర్యం సిద్ధించి ఉండేదికాదేమో. ఆ పత్రికలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లేకపోతే ఈనాడు ఈ కాంగ్రెసు గద్దెపై ఉండేదికాదేమో. ఆ పత్రికలకే స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లేకపోతే నేడు బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గం కూడా ఉండేదికాదేమో. ఇటువంటి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అరికట్టడానికి మన ప్రభుత్వం పూనుకోవడం చాలా దురదృష్టకరమైన విషయమని మనవిచేస్తున్నాను. వారి దృష్టికి ఒకటి, రెండు విషయాలు తెస్తాను. అస్లీలాన్ని అరికట్టడానికి మాత్రమే ఈ బిల్లు ఉద్దేశించబడిందని చెబుతున్నారు. అశ్లీలమైన పనులు చేస్తున్నప్పుడు దానిని ప్రకటించే స్వాతంత్ర్యం, స్వేచ్ఛ లేనపోతే ఎట్లా? పూర్వకాలంలో ఒక పత్రిక ఉండేది, అది వేదయుగంనాటి పత్రిక. మహామహులందరు ఆ పత్రిక జోలికి వెళ్ళకుండా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇచ్చారని చరిత్ర చెబుతోంది. అటు రాక్షసులు, ఇటు దేవతలు త్రిమూర్తులతో సహా, 'నారద' పత్రికకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇచ్చారు. ఆ పత్రికకు సుస్వాగతమిచ్చారు; హర్షించారు; అభినందించారు; ప్రశంసించారు. ఈనాటి పత్రికలు చాలా దురదృష్టకరమైన పరిస్థితులలో పడ్డాయి. చాలా మంది జర్నలిస్టులున్నారు—మహామహులు, మేధావులు, విద్యావేత్తలు. వారికి ఈనాడు సంఘంలో స్థానం లేకుండా పోయింది. ఎప్పుడు పోయింది—తారాగణంతో ప్రవేశించిన తరువాత సంఘంలో స్థానం లేకుండా పోయింది. దురదృష్టం యేమిటంటే యిప్పుడు అశ్లీలం అనే దానికి తారాగణంతో తైతక్కలాడడం అశ్లీలమా లేక ప్రజా రక్షణ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా పురోభివృద్ధి

కోసం ప్రకటనలు చేయడం ప్రచారం చేయడం, యిది అశ్లీలమా అనేది సమస్య. ఈ సందర్భంలో ఒక విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది హృదయ విదారకమైనది, చాలా బాధాకరమైన విషయం. నిజానికి 1952 లో కాంగ్రెసు సంపూర్ణంగా ఆంధ్రలో శిథిలం అయిన పిమ్మట 1955 లో దానికి మళ్లా పునరుజ్జీవింప చేసినది పత్రికలు కావా? ప్రముఖమైన పాత్ర వహించిన వ్యక్తులు యీనాడు బ్లాకు లిస్టులో పెట్టడం యిది యే రకమైన ద్రోహమని చెప్పాలో మీరే ఊహించాలని మనవిచేస్తున్నాను.

( Mr. Speaker in the Chair )

ఇటువంటివి జరుగుతున్న సందర్భంలో నాకు ఒక విషయం జ్ఞాపకం వచ్చింది. ఈనాడు పత్రికలకోసం యిదివరకు మన ప్రభుత్వానికి ఉన్న అధికారాలు చాలక యీ బిల్లు ద్వారా క్రొత్త అధికారాలు తీసుకుంటున్నారన్న విషయం గూర్చి మా గ్రామంలో జరిగిన విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మా గ్రామంలో ఒక జ్యోతిష పండితుడు ఉన్నాడు. అతనికి అన్ని శాస్త్రాలు బాగా తెలుసును. ముహూర్త శాస్త్రం బాగా తెలుసును. శకున శాస్త్రం బాగా తెలుసును. ఆయను తనమీద వచ్చిన వ్యాజ్యాన్ని పరిష్కరించుకొనడానికి కోర్టుకు బయలుదేరాడు. మంచి శకునం చూసుకోవాలనే ఉద్దేశ్యముతో బయటకు వచ్చేసరికి ఒక బోడమ్మగారు ఒక చేతితో పిడకనిండా నిప్పుతో మరొక చేతిలో పాత్ర నిండా నూనెతో యెదురుగుండా వచ్చారు. తక్షణమే ఆయన గొడుగు, ఫైలు అక్కడ పడేసి ఒక నిముషం ఆగి ఆమె చుట్టూ ప్రదక్షిణం చేసి నమస్కారం చేసి అన్నారు. నా ప్రాణానికి ఒక్క గుండు చాలదా పిడక, నిప్పు, నూనె కూడా కావాలా అని అడిగారట. పత్రికల స్వేచ్ఛను వాక్ స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి శాసనాలున్నాయి. దానికోసం అదనంగా యిన్ని పెట్టుకోవలసిన పని యేమి వచ్చిందని నేను చాలా విచారపడుతున్నాను. ప్రతిబంధకం రాబోతున్నది, రాబోతున్న ముసలాన్ని ఊహించగలము. దానిని ఊహించుకొని ఉంటే బిల్లును ఉపసంహరించుకొని ఉండేవారు. ప్రజాస్వామ్యం అనే మహా పండితుడు గోదావరి నది దాటవలసి వచ్చింది. ఆయన ఒక తెప్ప యెక్కవలసి వచ్చింది. తెప్పలో ప్రవేశించారు. తెప్ప యెక్కి కూర్చున్నారు. బెస్తవాడు నడుపుతూ ఉన్నాడు. బెస్తవానిని ప్రశ్నించారు. నీకు మీమాంస శాస్త్రం వచ్చునా అని అడిగారు. నాకు మా మాంసమే గాని మీ మాంసము సంగతి తెలియదన్నాడు బెస్త వాడు. జ్యోతిష శాస్త్రము వచ్చునా అని అడిగితే రాదన్నాడు బెస్తవాడు. తర్క శాస్త్రము తెలుసునా అంటే తెలియదన్నాడు. నీ జీవితంలో సగం జీవితం వృధా అయిపోయిందన్నారు. ఇంతలో ఉప్పెన వచ్చింది. గోదావరి ఉప్పొంగింది. అప్పుడు బెస్తవాడు అడిగాడు. అయ్యా, మీకు ఈత వచ్చునా అని అడిగాడు. రాదన్నాడు పండితుడు. ఈత రానందువల్ల మీ పూర్తి జీవితం వృధా అవుతున్నది. మీరు గోదావరిలో మునిగి ఐక్యం కాబోతున్నారన్నాడు బెస్తవాడు. కష్ట కాలంలో అటు దేశానికి గాని యిటు పార్టీలకు గాని ప్రజలకు గాని కష్టం వచ్చినప్పుడు ఆదుకొని సుఖమైన పథంలో నడిపించే ధీశక్తి పత్రికలకు మాత్రమే ఉంది. వాటి స్వేచ్ఛ స్వాతంత్ర్యం అరికట్టడం నావను తగులబెట్టడమే అవుతుంది, అటువంటి పద్ధతిని అవలంభిస్తున్నారని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా యివ్వాళ పత్రికల పట్ల చూపవలసిన సానుభూతి యిది కాదు. వారు చేసినటువంటి సేవకు వారు చేస్తున్నటువంటి

అపారమైనటువంటి, నిరంతరమైనటువంటి ప్రజా సేవకు ప్రభుత్వ పక్ష స్థాయిలో చూ. వలసిన సానుభూతి యిదా అని మనవిచేస్తున్నాను. అందుచేత దయచేసి యీ రకమైన బిల్లును ప్రవేశపెట్టేకంటె పత్రికలలో ఉన్న పెద్ద పెద్ద జర్నలిస్టులను పిలిచి సత్కరించే విషయంలో తారల కోసం సత్కరించి సమావేశాలలో పూలదండలు వేసి విహరిస్తున్నవారు యింత మంచి సేవ భాషకు దేశానికి భావానికి సరియైన అగ్రస్థానం తీసుకువచ్చి దేశంలో ఔన్నత్యమైన పరిస్థితిని సృష్టించిన జర్నలిస్టులను ఆదరించక పోవడం దురదృష్టకరమైన విషయం. పైగా యీ రకమైన అపవాదును, అపకీర్తిని తీసుకువచ్చి పెట్టడం చాలా కష్టమని మనవిచేస్తున్నాను. ఇది అశ్లీలమైన విషయం అని మనవిచేస్తున్నాను. పత్రికల స్వేచ్ఛను స్వాతంత్ర్యమును అరికట్టడానికి ప్రయత్నం చేయడమే అశ్లీలమైన పని అని మనవిచేస్తున్నాను. అందుచేత యీ రకమైన అశ్లీలమైన బిల్లును ఉపసంహరించుకోవలసినదని మనవిచేస్తున్నాను దీనిని సెలక్టు కమిటీకి పంపుతామని ముఖ్యమంత్రిగారు శలవిచ్చారు. అందులో ఉన్నటువంటి కష్టనష్టాలు సంపూర్ణంగా తర్జన భర్జన చేసి సరియైన పంథాలో చేసిన తప్పును సరిదిద్దుకోవాలి. ఆ విధముగా ప్రయత్నం చేయడం చాలా పెద్ద మనిషి తరహా. తప్పు చేసి దానిని సమర్థించుకోవడానికి యింకొక తప్పు చేయవద్దని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

Sri D. Venkatesam :—May I know the correct definition of 'Obscene' by this Government, Sir, because recently the Nagpur High Court has disallowed a petition ...మాజిస్ట్రేటు తీర్పుమీద అపీలు చేసుకుంటే నాగపూరు హైకోర్టు అబ్‌సీనిటీ అనే దానిని కొట్టేస్తూ కల్చరలు సొసైటీలో అబ్‌సీనిటీ అనే దానికి డెఫినిషను లేదని చెప్పారు. నాబోటి మూఢులకు కనిపిస్తున్న డెఫినిషను సివిలిజేషను అడ్వాన్సు అవుతున్న కొలదీ అలా కాదు. అబ్‌సినిటీ అంటే ప్రభుత్వం యొక్క డెఫినిషను యేమిటో ముఖ్యమంత్రిగారు తెలియచేస్తే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు చేసినటువంటి ఉపన్యాసముల ధోరణి మనం చూసుకున్నట్లయితే యెక్కువ అనుమానాలపైన ఆధార పడ్డది ఉపన్యాసములయొక్క సరళి. ఒక మిస్‌ప్రహెన్షన్ అనండి లేక మిస్‌లీడింగ్ అనండి భావం కనిపిస్తున్నది. పత్రికలు, ప్రెస్సు అన్నప్పుడు అన్నివస్తాయి. ఇప్పుడు పబ్లిక్ డీసెన్సీ అండ్ మొరాలిటీ ఉన్నది అనుకోండి. ఎట్లా అయితే యిదివరకు ఒక కాల్ అటెన్షన్ మోషనులోకి తీసుకువచ్చి దీనిని పెద్ద ప్రెస్సుకి అన్వయించేటట్లు ప్రయత్నంచేశారో అదే పొరపాటు యిక్కడకూడా చేస్తున్నారంటు న్నాను. ఫార్ ఇన్‌స్టెన్సు మన రాష్ట్రంతీసుకోండి, లేకపోతే దేశం మొత్తం తీసుకోండి అబ్‌సీనిటీ అనండి పబ్లిక్ మొరాలిటీ అండ్ డీసెన్సీ అనండి జనరల్‌గా This thing generally does not apply to all these big news papers and things like that. Generally, as far as we know it applies only to small news papers, small periodicals or small things which come in the morning and go away in the evening. ఇవన్నీ చాలావున్నాయి. ఒకసారి మీరు దయచేసి దీనిలో జరుగుతున్నటువంటి— నేను పబ్లిక్ డీసెన్సి అండ్ మొరాలిటీ గురించి మనవిచేస్తున్నాను—ప్రింటు అవుతున్నటువంటివి అనేకమైనటువంటివి చూస్తే మీకు అసలు యే భావం యేర్పడుతుందో ప్రప్రథమంగా తేల్చుకోండి. ఇది యేదో

ఒక ప్రభుత్వానికి సంబంధించిన విషయంకాదు. సంఘానికి సంబంధించిన విషయం. కాబట్టి యేదయితే పబ్లిక్ డీసెన్సీ అండ్ మొరాలిటీ పెట్టామో దానిని ప్రతీదీ తీసుకు వచ్చి యిది ఫలానా ఆలిండియా పేపరు ఉంది యీ పేపర్ కూడా పబ్లిక్ డీసెన్సీ అండ్ మొరాలిటీ అనేది ఆలోచిస్తే నేను అంటున్నాను. మనం కొన్ని పెట్టినప్పుడు కొన్నింటికి వర్తింపవచ్చు, కొన్నింటికి వర్తించకపోవచ్చు. ప్రతి press కి అన్వ యిస్తుందనే భావము మనస్సులో పెట్టుకొని criticise చేయడము న్యాయముకాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారుఅన్నారని అనడములేదు క్రిందివారు పోతే... ....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : .. దానికి precautions తీసుకోవాలంటే తీసుకుం దాము. దానికి ఆక్షేపణలేదు. కాబట్టి వారు దానిని dissect చేయాలి. స్వరాజ్య సంపాదనలో పత్రికలు నిర్వహించిన పాత్రను ఎవరైన కాదని అన్నారా? మేము ఏదో కాదన్నట్లు. వారు ఏదో రక్షిస్తున్నట్లు పెద్ద ఉపన్యాసాలు చెప్పారుతప్ప ...

శ్రీ జి. బుచ్చి అప్పారావు :—వారు ఆపనిచేసినందుకు సానుభూతి చూపుతు న్నారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు అప్పుడు ఎక్కడ వున్నారు?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — మనము ఆరోజున కాంగ్రెసు సంస్థలో వున్నాము. "ఈరోజున మీరు కాంగ్రెసుపార్టీలో వున్నారు"

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏదీవున్నా పేపర్సు నిర్వహించిన పాత్రను ఎవరు కాదని అంటున్నారు. గొప్ప పాత్రను నిర్వహించారు. స్వరాజ్యము సంపాదించుకోడానికి ఎంతో దోహదము చేశారు. ఎంతో సేవ చేశారు. Press అపోజిషన్‌వారికంటె ప్రభుత్వములోఉన్న పార్టీకి అయినాసరే చాల important, necessary, ఆ importance ని minimise చేసే ప్రయత్నంఉండనేకూడదు. వుండదు ఏదైతే trends దేశములో చూస్తున్నామో, internal security దెబ్బ తింటుందని న్యాయముగా భయపడుతున్నామో, ఏమాత్రము రాజకీయపార్టీలకు సంబంధము లేనటువంటి పెద్దలు యేమి అభిప్రాయపడుతున్నారో, భయపడుతున్నారో అటువంటి పరిస్థితులలో కొంతవరకు సంఘములో అలజడి లేకుండా చేసుకోడానికి preventive action వుండాలనితప్ప కేవలము press ని ఇది చేస్తారని; అది చేస్తారనే భావము ఏమాత్రము వుండడానికి అవకాశము లేదు. ఒకవేళ అట్లాచేసేటట్లు వుంటే అది మాకు నష్టము. ప్రభుత్వము చేసినా వారికి నష్టము అంటున్నాను. మా పాలసీగాని, ప్రోగ్రామ్సుగాని సక్రమముగా ప్రజలదృష్టిలో పెట్టలేకపోయినప్పుడు వారు యేమాటలు చెప్పినా చెల్లిపోతుంది. అందుచేత మా interest safeguard చేసుకోవాలి. ఆ question arise కాదు. ఒక క్లాజులో 2. 3, కారణాలు పెట్టినట్లయితే అవన్నీ ప్రతి press కి అన్వయిస్తుందని అనుకొనడము చాల పొరపాటు. వారి ఆలోచనలో అది first fundamental mistake అని అభిప్రాయపడుతున్నాను. ఆఖరికి బ్రిటిష్ వారి మాట అయినా వినవచ్చునుకాని నా మాట వినకూడదనే నిర్ణయముతో వారు వచ్చారు.

శ్రీ జి. లచ్చన్న :— బ్రిటిష్‌వారు వెళ్ళిపోయారు వారి గొడవ మనకు ఏందుకు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—"వారు అన్నారు. మీరు అప్పుడు లేరు. మేము చెప్పనివానిని చెప్పాము అని ఊహించి వారు ప్రోపగాండా చేస్తున్నది ఎక్కువ.' You have done more harm to 'Patriot' 'Link' and 'Andhra Joythi' than we had ever intended to do.

శ్రీ జి. లచ్చన్న :— ఆ విషయము మనము ఇద్దరము వాదించుకోనక్కరలేదు. ప్రభుత్వము యేమిచేసినదో పేట్రియట్‌కి తెలుసు.

Sri Ch. Rajeswara Rao :— May I bring to your notice that the Government have done more good to the 'Patriot' and 'Link'

Sri K Brahmananda Reddy :—Certainly, I have done more good to them In your view, certainly. I am not anxious to do harm to any paper unreasonably.

శ్రీ వి. పురుషోత్తమరావు :— అధ్యక్షా, 18 పేపర్సును black list లో పెట్టారు. వాటిలో పేట్రియేట్ link ఆంధ్ర జ్యోతి పెట్టడానికి కారణ మేమి?

Sri K. Brahmananda Reddy;—We have never said that నేను చెప్పిన స్టేటుమెంటును వారు చదవలేదన్నమాట.

Sri T. Purushothama Rao :—What are the allegations against these People?

Sri K. Brahmananda Reddy—"Preventing the paper from publishing: prejudicial to the maintenance of communal harmony affecting or likely to affect public order. or offending or likely to offend against public decency or morality." అని general clause వుంటే ఇవన్నీ ప్రతి పేపరుకు అన్వయిస్తుందని యెక్కడ వుంది? No, that is where they are committing a wrong ఒక్కొక్క దానికి ఒక్కొక్కటి అన్వయించవచ్చు. అది అన్వయించడము న్యాయమా? అది assessment. That is one view I do not say that my assessment is the only correct assessment. I am not claiming that I may be wrong. But the assessment I made... కాబట్టి అది తీసుకుని రావద్దు. అందరి సలహాపైన సెలక్టు కమిటీని వేసుకొన్నాము దానిలో చర్చించవచ్చు. అనుమానాలు తీర్చుకోవచ్చు. ఏమైన సవరణలు చేయవచ్చు. ఈ ఒక్క రాష్ట్రానికే కాదు. దేశము మొత్తముపైన వున్న main objective ఇది. దీనిని ఎట్లా achieve చేయాలనేది question. ఏదో దీనిని పెట్టుకొని ఇంకొక విధంగా ఉపయోగించుకోడానికి వీలులేకుండా చేసుకోవచ్చు. నిన్న చెప్పాను. మరల report చేయవలసిన పని లేదు. That is more harmful to us than about the position in the country.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Special Powers (Press) Bill, 1958 be read a first time".

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Special Powers (Press) Bill, 1968 be refered to a Joint Select Committee consisting of 20 Members--15 members from the Assembly. viz,".

Sarvasri K. Brahmananda Reddy, Konda Lakshman Bapuji, P. V. Narasimha Rao, Bhanoji Rao, Smt. Jayaprada, P. Basi Reddy, P. Rajaratnam, M. M. Hasim, Kusumeswara Rao, Smt. Sarojini Pulla Reddy, G. Latchanna, K. Ramanadham, Ch. Rajeswara Rao, R. Satyanarayana Raju, B. Papi Reddy and five members from the Legislative Council", that this Assembly recommends to the Council that the Council do join the Select Committee and communicate the names of the Members to be appointed by the Council to the Joint Select Committee".

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Special Powers (Press) Bill, 1968 be referred to a Joint Select Committee consisting of 20 Members–15 members from the Assembly, *viz.*,

1. Sri K. Brahmananda Reddy.
2. Sri Konda Lakshman Bapuji.
3. Sri P. V. Narasimha Rao.
4. Sri A. V. Bhanoji Rao.
5. Smt. B. Jayaprada.
6. Sri P. Basi Reddy.
7. Sri P. Rajaratnam.
8. Sr. M. M. Hasim.
9. Sri Kusumeswara Rao.
10. Smt. Sarojini Pulla Reddy.
11. Sri G. Latchanna.
12. Sri K. Ramanadham
13. Sri Ch Rajeswara Rao.
14. Sri R. Satyanarayana Raju.
15. Sri B. Papi Reddy.

and five members from the Legislative Council—that this Assembly recommends to the Council that the Council do join the Select Gommittee and communicate the names of the Members to be appointed by the Council to the Joint Select Committee".

The Motion was adopted.

## DISCUSSION ON DROUGHT CONDITION

Mr. Speaker :—Now the House will take up discussion on draught conditions in the State.

శ్రీ వి. లింగారెడ్డి (మాచెర్ల) :— అధ్యక్షా, ఈ సంవత్సరం ఇంతవరకు వర్షం కురవలేదు. దానివల్ల ముఖ్యంగా నా నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో విపరీతమైన కరువు ఏర్పడిందని చెప్పటానికి నేను ఎంతో చింతిస్తున్నాను. వాస్తవంగా చూస్తే మా గ్రామాలలో ప్రజలు తిండికి, పశువుల మేతకు త్రాగే నీటికి ఎన్ని బాధలు పడుతున్నారో చూస్తుంటే నాకు ఎంతో కష్టం కలుగుతున్నది. ముఖ్యమంత్రిగారు

వెంటనే వారికి కావలసిన సహాయం చేయకపోతే ఆ గ్రామాల ప్రజలు ప్రాణాలు కోల్పోతారని మనవి చేస్తున్నాను. వాస్తవానికి నాగార్జునసాగర్‌వల్ల నా నియోజక వర్గానికి ఉపయోగం లేకుండా వుంది. కనుక ఇటువంటి ప్రాంతాలను కలెక్టరుగాని, ఇతర ఆఫీసర్లుకాని చూచి వారి కష్టాలు ఏమిటో స్వయంగా తెలుసుకొని సహాయపడ వలసిందిగా కోరుతున్నాను. పోయిన సంవత్సరం కరువు ఏర్పడింది. ఈ సంవత్సరం ఏర్పడింది అయినా అక్కడ శిస్తులుకాని, లోన్స్‌కాని వసూలుచేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వాటిని ఆపుదల చేయాలని ఆర్డర్లు పంపాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి దయవల్ల కరువు పనులు ప్రారంభమైనాయి. కాని అవి చాలవు. కనుక ప్రభుత్వం యింకా ఎక్కువ డబ్బు కేటాయించి గుంటూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు, ఎక్కువ సహాయం చేయాలి. వెంటనే అక్కడ కరువు పనులు ప్రారంభిస్తే రైతులు, కూలీలు బ్రతకటానికి ఆస్కారం ఏర్పడుతుంది. నీటి వసతులు లేక చాలా గ్రామాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కనుక అక్కడ నీటి సౌకర్యాలు కలుగచేయాలి వారు పశువులను పోషించుకోలేని పరిస్థితిలో వున్నారు కనుక పశువుల మేత ఉచితంగా సప్లయి చేయాలని కోరుతున్నాను.

(Sri V. Palavelli in the Chair)

కలెక్టర్లు కేవలం ఆఫీసులో కూర్చుని సమితి ప్రెసిడెంట్లను పిలిచి అందరూ తృప్తిపడే విధంగా విభజించి పనులు చేస్తున్నారు. అలా చేయటం న్యాయం కాదు. ఎక్కడైతే కరువు ఏర్పడిందో ఎక్కడైతే వాస్తవంగా ఎక్కువ అవసరమో ఆ ప్రాంతాలను కలెక్టర్లు స్వయంగా చూసి, అక్కడి శాసన సభ్యులతో సంప్రదించి కేటాయింపులు చేసి పనులు జరిపించాలని కోరుతున్నాను. మా ప్రాంతమైన మాచెర్లలో జొన్న, సజ్జ, వేరుసెనగ పంటలపై రైతులు ఆధారపడి వున్నారు. ఈ మూడు పైరులు దెబ్బ తిన్నాయి. అక్కడ రైతులకు అప్పులు యివ్వటంలో, ఇతర సహాయాలు చేయటంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అటువంటి గ్రామాలలో చౌకడిపోలు ఏర్పాటు చేయించాలి. ఆ కరువు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోకపోతే వారు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వుంది కనుక ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసికోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ, ఈశ్వరరెడ్డి :—అధ్యక్షా, రాయలసీమ చాలా వెనుకబడిన ప్రాంతమని it is a land of hunger అని మనవి చేస్తున్నాను. రాయలసీమలో కొన్ని రిసోర్సెస్ వున్నవాటిని సక్రమంగా ఉపయోగించుకోకపోవటంవల్ల, కావలసిన డబ్బు కేటాయించకపోవటంవల్ల అచ్చట చాలా కష్టపడుతున్నారు. రాయలసీమ రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా చాలా వెనుకబడిన ప్రాంతం అని అన్ని పార్టీలవారు ఏకీభవిస్తారు. కనుక రాయలసీమ అభివృద్ధికోసం డెవలప్ ఫండ్ అని 20, 25 కోట్ల రూపాయలు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. రాయలసీమ ప్రజలు కాలక్రమేణా అభివృద్ధి పంథాగురించి ఆలోచిస్తున్నారు. అక్కడ అవసరమైన సదుపాయాలు కలుగ చేయాలని కోరుతున్నాను. కొన్ని ప్రాంతాల్లో మాన్‌సూన్ ఫైల్యూర్‌వల్ల మరీ నష్టం సంభవించింది కొన్ని crops పూర్తిగా దెబ్బతిన్నాయి. అక్కడ క్రాప్ ఇన్సూరెన్స్

స్కీము వర్తింపచేస్తే బాగుంటుంది. డెన్మార్క్, స్విడ్జర్లాండ్ మొదలైన దేశాల్లో పడగండ్లకు కూడ ఇన్స్యూర్ చేసే పరిస్థితి వుంది. అటువంటిదే రాయలసీమకు వర్తింపచేస్తే రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేయవచ్చునని మనవి చేస్తున్నాను. New deal programme ఒకటి రూజ్‌వెల్టు తలపెట్టారు. ఆ విధంగా రాయలసీమకు కూడా ఒక సమగ్రమైన పథకం ఒకటి బృహత్తర పథకం, Master plan ను ఒకదానిని అమలుజరపకపోతే రాయలసీమలో అలజడి తప్పకుండా వుంటుందని నేను సాహసించి చెప్తున్నాను. రాయలసీమప్రాంతంలో అంతా పశువుల పాడి సంపద చాలా తక్కువగా వుంది. రాయలసీమలో అనేకమైన చాలా weak animals వున్నాయి. ఈ మధ్య వీటినిగురించి cow slaughter అనేటటువంటి కొన్నివిధములైన శాసనాలను కొన్ని రాజకీయపార్టీలవారు తీసుకువచ్చారు. కాని నాయొక్క view లో పనికిరాని పశువులను, bulks ను అటువంటివాటిని అన్నిటిని నశింపచేసి ఏదైనా మంచి breed ను తీసుకువచ్చేటట్లు ఒక సమగ్రమైన పథకాన్ని మనం ఆలోచించకపోతే మనకు పాల సమృద్ధి వుండదనిమాత్రం నేను మనవిచేస్తున్నాను తరువాత వ్యవసాయదారులకు సరియైన credit facilities యివన్నీ యివ్వకపోతే వారికి ఏ ఒక్క సదుపాయం వుండదు. Multipurpose Cooperative Societies అని పెట్టారు. కాని అవి సరిగామాత్రం పనిచేయడంలేదు. రైతులకు కావలసిన యిబ్బందులను తీర్చడం లేదు. ఈ Land Mortgage Banks తరఫునకూడా రైతులకు అప్పులిస్తున్నామని చెప్పడమేకాని, అవి వారికి సరిగా అందడంలేదని మీకు మనవిచేస్తున్నాను. తరువాత పరిశ్రమలగురించి ఒక మాట చెప్పాలి. నూనెగింజలు ప్రత్తి, యిటువంటివన్నీ రాయలసీమలో విరివిగా పండుతున్నాయి కాని వాటికి కావలసిన సదుపాయాలనుమాత్రం మన ప్రభుత్వంవారు యివ్వడంలేదు. అందువల్ల ఈ పరిశ్రమలుకూడా చాలా అధ్వాన్నపరిస్థితిలో వున్నాయి. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో చాలా క్షామ పరిస్థితులు వున్నాయని మంత్రిగారు మొన్ననే సెలవిచ్చారు. అట్లాగే చిత్తూరు జిల్లాలోకూడా ఒకవేళ ఉంటే వుండవచ్చునుకాని. ఆ reasons ను మనం ఏదయినా మంచిదశలో జరిపించుకొనేదానికి అవకాశంకూడా ప్రభుత్వం యివ్వలేకపోతూవుంది అధ్యక్షా. ఇది చాలా శోచనీయమయిన విషయం. తరువాత సౌకర్యాలవిషయం మీముందు పెట్టవలసిన పని వుంది. ఈ రవాణా సౌకర్యాల విషయంలో, రాయలసీమలో అనేక ముఖ్యమయిన పట్టణాలు అనేకమున్నాయి. ఉదాహరణ ప్రొద్దుటూరు ఒక పెద్దపట్టణం. దానికి యెటువంటి రవాణాసౌకర్యాలు అసలు లేనేలేవు. అక్కడికి రయిల్వే వసతి అసలేలేదు. యేదో బస్సులు వున్నాయి కాని ఈ రయిల్వేకూడలనేటటువంటిది అక్కడ నిర్మించేదానికి అవకాశాలు లేకుండా వున్నాయి. దానివలన అక్కడ పరిశ్రమలు చాలా వెనుకపడివున్నాయి. ప్రొద్దుటూరుకు నంద్యాలమీదుగా కర్నూలు మొదలయిన ముఖ్యప్రాంతాలున్నాయో వాటన్నింటికి ఒక National Highway మాదిరిగా ఒకటి నిర్మిస్తే ప్రత్తి, నూనెగింజలు యిటువంటివన్నీ సరఫరాచేసుకొనేదానికికాని అక్కడినుండి ఖనిజ, లోహ సంపత్తినంతా మనం సక్రమంగా పంపిణీ చేసుకుంటూ పరిశ్రమలకు అందించేటట్లుచేయవచ్చునని నేను మనవి చేస్తున్నాను. ఇక drinking water facilities చూస్తే రాయలసీమలో ఎక్కడాకూడా

సరియైన స్థితిలో లేవు. పలుచోట్ల, ముఖ్యంగా ఆలూరు మొదలయినటువంటి ప్రాంతాలలో drinking water facilities లేవని పదే పదే మన శాసనసభ్యులు చెప్తూంటే మన Government నిద్రపోతూ వుంది. ఈ విషయంలో H·gh Power Thermal station either at Cud 'apah or at Nand, al నిర్మించకపోతే ఆ ప్రాంతాలు, అచటి పరిశ్రమలు అభివృద్ధి చెందేదానికి అవకాశం ఏమీ వుండదు. ముఖ్యంగా పరిశ్రమలు అభివృద్ధిచెందాలంటే కావలసిన ముఖ్యమయిన విద్యుచ్ఛక్తి రవాణా సౌకర్యాలు తప్పకుండా వుండాలి. అందుకుగాను కనీసమయిన సౌకర్యాలయినా రాయలసీమవాసులకు కల్పించకపోతే ఆ వెనుకబడిన రాయలసీమప్రాంతాన్ని మంచి ప్రదేశంగా యెప్పుడయినా చేస్తారో అది మనయొక్క జన్మలో చూడలేమేమోనని ఆ భయంకూడా నాకు వుంది. వీటన్నిటికి సరియైన బృహత్ప్రథకం కావలసివుంది. Rayalaseema Development B:ard అని వుండింది. కాని అది సమగ్రంగా పని చేయలేదు ఆ development fund అని 20, 30 కోట్ల రూపాయలతో ఒక నిధిని సేకరించి వెనుకబడిన ప్రాంతాలకంతా ఆ డబ్బును వినియోగించి, surplus గా ఉంటే ప్రాంతాలనుంచి సరకులను కాని సప్లైచేస్తే ఏదోరానున్న రోజులలోనైనా మనం మంచి రోజులు చూడగలుగుతామని నేను మనవిచేస్తూ ఈ అవకాశం యిచ్చిన దానికి thanks చెప్తూ ముగిస్తున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :—అధ్యక్షా, ఇప్పుడు ప్రస్తుతం దేశంలో వుండే ప్రాంతాలలో ముఖ్యంగా గోదావరి ప్రాంతాలలో కూడా వున్న మెట్ట ప్రాంతాలలో ఈ ఒక్క సంవత్సరమే కాదు యిప్పటికి 10 సంవత్సరాల నుంచి కరువు తాండవిస్తున్నది. అయితే ప్రభుత్వం వారు కూడా ఏదో కొద్ది సహాయం చేస్తున్నారు కాని ఈ సహాయంవల్ల ఎట్టి ప్రయోజనం కూడా లేదు ఒక East Goda ary లోనే కాకుండా యావత్తు ఆంధ్ర దేశంలోనూ కూడా కష్టాలున్నాయి, మరి ఆ కష్టాలను నివారించడానికి కూడా ప్రభుత్వం యింకా కొన్ని చర్యలు తీసుకుంటు న్నారు. సంతోషమే. కాని అట్లా తీసుకొనే సందర్భంలో కొంత యోచన అవసరం. అదెట్లాంటి యోచన? వెనుకబడిన ప్రాంతాలలో ఏది బాగా వెనుకపడి ఎంత తొందరగా అక్కడి వారిని ఆదుకోవలసినటువంటి పరిస్థితులు ఏ ప్రాంతంలో వున్నాయో ఆ ప్రాంతాలలో కూడా. ఏయే గ్రామాలలో ఒకపూట కూడా తిండిలేనటు వంటి దురవస్థలున్నాయో, త్రాగడానికి కూడా కొంచెమైనా నీరు లేనటువంటి దుర వస్థలోనున్నటువంటి గ్రామాలకు అటువంటి గ్రామాలున్న ఆంధ్రదేశంలోనున్నటువంటి అన్ని ప్రాంతాలకు ఎట్లాంటి సత్వర సహాయం చేయాలి? అనేటటువంటి విషయాన్ని యోచనచేసి, విచారణచేసి చేయవలసినటువంటి అవసరం వున్నది. అయితే ఈ సందర్భంలో ఒకటి మనవి చేయదలచుకున్నాను. East Godavary లో కరువు వున్నదని అంటే యిది హాస్యాస్పదంగా కన్పించవచ్చు. కాని East Godavary లో మెట్ట ప్రాంతమైనటువంటి పిఠాపురం, ఆపైన వున్నటువంటి గొల్లప్రోలు, వగైరా మెట్ట గ్రామాలన్నిటికీ కూడా 20 సంవత్సరాలై స్వాతంత్ర్యం వచ్చినప్పటికి కూడా, కనీసం మంచి నీరు కూడా యివ్వలేని ఈ పరిస్థితులు ఎందుకు వచ్చాయని ఒకసారి యోచన చేస్తే కొంతవరకు పరిస్థితి అర్థంకాగలదు. అయితే మేము

ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. కాని ఈ సంవత్సరం మాత్రం ప్రభుత్వం వారు ఈ drought affected area కు, ఈ మెట్ట ప్రాంతానికి కొంత డబ్బు యివ్వడం, మంచి నీళ్ళకు ఏదో కొద్ది ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఆ సహాయం కొన్ని ఊళ్ళకు లభ్యమైంది. కొన్ని ఊళ్ళకు లభ్యం కాలేదు. అయినప్పటికీ యిచ్చిన ఈ సరిపోనటువంటి డబ్బును అట్లాంటి వెనుకబడి వున్నటువంటి ప్రాంతాలకు రేపు october వరకూ వున్నటువంటి గడువులో యింకా కొంచెం ఎక్కువగా చేసి యివ్వడానికి కూడా సంకల్పించాలని కూడా మనవిచేస్తున్నాను. ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాలలోనూ కష్టాలున్నప్పుడు, ఆయా ప్రాంతాలన్నిటిలోనూ కష్టాలన్నీ ఒకసారిగా ప్రభుత్వం తీర్చాలని చెప్పినంత మాత్రాన వారు అట్లా చేయగలలనుకోవడానికి వీలులేదు, అది కష్టమేమో, ఒట్లాకాదు. నేను ముందు చెప్పిన విధంగా ఎవరు ముందు ఆపత్సమయంలో వున్నారో, గ్రామములు విడిచిపెట్టిపోతారు అనేటటువంటి భావం తీసుకుందేటూ. అక్కడ ప్రభుత్వం అక్కడ నియోగించిన పెద్దలు, ఉద్యోగులు యిచ్చేటటువంటి సలహాలు ఎంతవరకూ సమంజసమో, వాటిని, తరువాత అక్కడ వున్నటువంటి శాసన సభ్యులు యిచ్చేటటువంటి సలహాలను దృష్టిలో పెట్టుకొని వాటిపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి ఆయా కష్టాలను మనస్సులో నిడుకొని అన్ని విషయాలకు కూలంకషంగా చర్చించిన మీదట తద్వారా సహాయం చేయడం అవసరమని మనవిచేస్తున్నాను. పంటలు లేవు. ఉన్నా కష్టంఅంతా సీతమ్మవారి సోకంలో వుంటున్నది. దీనిని ఎట్లా పరిష్కరించాలి అనేదానికి నేను కొన్ని points చెబుతున్నాను. మంత్రిగారు note చేసుకోవాలని కోరుతున్నాను రైతాంగం Co-operative Societies ద్వారా తీసుకున్న అప్పులను కొంతకాలం, వారి పరిస్థితులు బాగుపడే వరకు వాయిదా వేయాలి. మామిడి తోటలు వేయడానికి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకొనడానికి తీసుకున్న తక్కవి అప్పులు, అనేక రకాలైన అప్పులు, మరి కాలానుగుణంగా; బుద్ధి పూర్వకంగా ఎవరు చేసిన తప్పుకాదు, దైవ సంకల్పంద్వారా, భగవంతుడు కూడా వారిమీద దయ చూపించలేదు; అట్లాంటి కష్ట పరిస్థిల్లో ప్రభుత్వ బాధ్యత ఉన్నది కనుక, తీసుకున్న అప్పులను కనీసం కొంతకాలం, మంచిరోజులు వచ్చేవరకు వాయిదా వేయాలని ఆయా జిల్లా Collectors కు ఆదేశం యిప్పించవలసిందిగా ప్రార్థన. ఇందులో ఒక కష్టం ఉన్నది. మెట్ట area లో తినడానికి తిండిలేదు, త్రాగడానికి నీరులేదు. అటువంటప్పుడు ఆ co-operetive societies వారు వాజ్యం వేసి, ఉన్నటువంటి బిందె, ముంతలు బయటవేస్తే ఆ దుఃఖంతో బాధపడుతున్నారు. డబ్బులేదు, కనుక వారు కొంత ఆగండి అంటే లేదు, మాకు అట్లా rules లేవు, మేము ఏ పరిస్థితుల్లోను అగడానికి వీలులేదు అంటున్నారు. అట్లాంటి పరిస్థితుల్లో కొంచెం time యిచ్చి వారిని రక్షించాలి. ఇప్పటికీ మా ప్రాంతంలో వర్షాలులేవు. మా ప్రాంతంలోనే కాదు, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోనే అట్లా ఉన్నది. రైతులకు పరపతి సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వంవారు సన్నద్ధమైతే కొంతవరకు వారి కష్టాలను తీర్చగలం. ప్రభుత్వం వారు చేస్తారు అనుకోండి. ప్రభుత్వం మాత్రం ఎంత కష్టాన్ని నివారించగలదు? వీలైనంతవరకు తొందరలో స్వల్పంగా అయినా సహాయపడి వారి బాధను నివారించాలి. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వంవారు జిల్లా కలెక్టర్లకు ఆదేశం

యిచ్చినపుడు బాకీలను వాయిదా వేయించడం, వారికి కావలసినటువంటి మంచినీరు యేర్పాటుచేయాలి. ప్రతిగ్రామంలోను మంచినీరు కావాలి అనేది ప్రధానసూత్రంగా పెట్టుకుని గ్రామాల్లో గొట్టపు బావులద్వారా నీరు supply చేయాలి. రైతులకు నీరు ఎక్కడ వస్తుందో తెలియదు కనుక భూగర్భ పరిశోధకులను పంపి, ఎక్కడ నీళ్ళు పడతాయో సలహాలు యిచ్చి, దానికి కావలసిన boring sets ను రైతులకు వరపతి కల్పించే విధంగా డబ్బును మంజూరుచేయడం చాలా అవసరం. East Godavary లో గోదావరి పల్ల మొత్తం జిల్లా అంతా సేద్యంకాదు మెట్ట ప్రాంతాలైన తుని, పిఠాపురం, పెద్దాపురం మొదలైన మెట్టప్రాంతాలకు ఏలేరు reservoir యొక్క ప్రాముఖ్యత చాలా ఉన్నది. దానిగురించి అనేకసార్లు ప్రభుత్వానికి చెప్పడం ప్రభుత్వం ఒక మంచి పద్ధతిని అనుసరిస్తున్నట్లు తెలుస్తున్నది. Betterment tax ను యివ్వడానికి అక్కడ రైతులు ఏక కంఠంతో మీ నిర్ణయాలకు బద్ధమైఉన్నారు కనుక ఈ ఏలేరు reservoir ను ఎంత తొందరగా తీసుకుంటే అంత మంచిది కనుక అన్ని గ్రామాల ప్రజలకు వారి కష్టాలను, జీవిత సమస్యను తీర్చిన కీర్తి ప్రతిష్ఠలు ప్రభుత్వానికి కలుగుతాయి కనుక అది వెంటనే చేపట్టాలని మనవిచేస్తున్నాను. ఈ ఏలేరు reservoir కు అభ్యంతరం పెట్టవలసిన అవసరంలేదు. ఎందుచేతనంటే వారు కోరిన విధంగా betterment tax కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. మీరు చేసే కార్యక్రమాలు తొందరగా చేస్తే వారి కష్టాలు గడుస్తాయి ఆ తాలూకా ప్రజలకు జవనభృతి కలుగుతుంది. కనుక ఏలేరు reservoir కు బహుళ ప్రాముఖ్యతను యిచ్చి, మీ నిర్ణయాలకు మేము కట్టుబడి వుంటామని bonds పైన సంతకాలు పెట్టడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు, betterment tax advance గా యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు కనుక, అది నిర్ణయమైన Project కనుక దానిని తొందరలో చేపట్టవలసిందని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు మీకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : — అధ్యక్షా. ఈ కరువు గురించి చాల బాధతో చెప్పవలసివస్తున్నది. నల్లగొండ జిల్లా గడచిన 3 సంవత్సరాలనుంచి వరసగా కరువుకు గురి అవడమే కాకుండా, ఇపుడు ఇది 4వ సంవత్సరం, మొత్తం జిల్లా లోనే ఒక్క చెరువులోను, కుంటలోను నీరులేదు. చాలా ప్రాంతాల్లో విత్తనాలు వేయలేదు. కొన్నిచోట్ల వేసినా అవి ఎండిపోతున్నాయి. పశువులకు మేతలేదు, కరువు ప్రారంభం అయిన సంవత్సరమే దాదాపు 2,000, 3,000 ల పశువులు చనిపోయినాయి. గత సంవత్సరం కూడా అదే పరిస్థితి. ఈ సంవత్సరం ఆంతకంటే తీవ్రమైన పరిస్థితి వచ్చింది. దానికి పరిష్కార మార్గం ఆలోచించాలి. ఇప్పుడు పశువులకు మేత, మనుషులకు తినడానికి తిండి, త్రాగడానికి నీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడి, చాల తీవ్రమైన పరిస్థితి ఏర్పడింది అని నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వం ఈ సంవత్సరం చేసిన సహాయం చాల తక్కువ అని, చాల పరిమితమైనదని మాత్రం చెప్పగలను. ఒక సమితి area లో 70 గ్రామాలు వుంటే, మీరు యిచ్చిన సహాయం 5 గ్రామాల్లో కొన్ని పనులు చేపట్టడానికి మాత్రమే సరిపోతుంది. మిగతా 65 గ్రామాల్లోని labour ను ఎట్లా feed చేయాలి? అది ఒక serious issue.

అందుకొరకు నేను suggest చేసేది ఏమంటే ప్రధానంగా అక్కడ irrigation wells ద్వారా వ్యవసాయం జరుగుతున్నది. అందుచేత ఆ irrigation wells కు ఎక్కువగా అప్పులు యిస్తే ప్రతిగ్రామానికి ఉపయోగంగా వుంటుంది. అటు కూలీలకు పని దొరుకుతుంది, ఇటు రైతాంగము ఎకరమో, అర ఎకరమో తడుపుకుని కనీసం పశువుల మేత సాదుకొనడానికైనా వీలు అవుతుందీ అని చెబితే, సరేనని రెవిన్యూ మంత్రిగారు ఒప్పుకున్నారు. కాని Finance Secretary అడ్డు పడుతున్నారు, అని ఇప్పటికి దాదాపు ఏప్రిల్‌నుంచి ఈ Secretary, ఆ Secretary దగ్గర ఉన్నది తప్ప అది మాత్రం క్రిందకు వెళ్ళే పరిస్థితిలేదు. మేము చాలా ఇబ్బందికి గురికావలసివస్తున్నది దీనికి-తోడు Co-operative బకాయిలు అన్నీ బకాయిలు వసూలు కావలసిందే. పండినా పండకపోయినా అని జప్తులు పెట్టడం చాలా ఘోరంగా జరుగుతున్నది. అట్లాగే ఈ ఒక్క సంవత్సరం 75 లక్షలు వసూలు చేశారు. ఇప్పటికైనా ఆగండి. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అవి Collector చెప్పినా దానిని ఖాతరు చేయకుండా ఎగబడి వసూలు చేస్తున్నారు. అసలు వారికి గడవడమే కష్టంగావుంటే అప్పుల వసూలు కార్యక్రమంచేపట్టడం చాలా దుర్భరంగా ఉన్నది అందుచేత అన్ని రకాల అప్పుల వసూలీను ఆపాలి. ప్రతి గ్రామంలో fair price shops పెడితే పెట్టినప్పటికిని జనం కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నారు కనుక కొనడానికి కొన్ని పనులు కల్పించాలి. ప్రధానంగా బావులకు అప్పులు యివ్వడం ద్వారా అన్ని గ్రామాల ప్రజలకు ఎక్కువ పనులు కలుగడానికి అవకాశం వుంటుంది కనుక కనీసం మా జిల్లాకు 10 లక్షల రూపాయలు అయినా ఈ బావులకు ప్రత్యేకం క్రింద యిచ్చి అది వారం రోజుల లోపల release చేయాలి. ఇప్పటికే వేసిన పైర్లు ఎండిపోయినాయి. ఆరుద్రకార్తి పూర్తి అయిపోయింది. నార్లు ఎండిపోయాయి. పనికిరాకుండా పోయాయి. ఇప్పుడు నారు పోసుకోడానికి అవకాశం లేదు. మొత్తంగా పైర్లు దెబ్బతినే పరిస్థితి ఉన్నది. కాబట్టి కనీసం పశువుల మేతకైనా కనీసం బావుల్లో యిన్ని నీళ్ళువుంటే బాగుంటుంది. అట్లాగే immediate గా సహాయంచేసి, ధాన్యం చౌక depot లు కూడా ప్రతి గ్రామంలో పెట్టాలని నేను కోరుతున్నాను. ఇక్కడ Revenue మంత్రిగారుకూడా లేరు మనం కరువు పరిస్థితి గురించి చర్చిస్తున్నాం. చర్చ చర్విత చర్వణంగా తయారైంది. ఎప్పుడు ప్రభుత్వం ఎక్కడైతే కరువు పరిస్థితులు ఉన్నాయో ఆ ప్రాంతాల శాశ్వత కరువు నివారణకు పథకాలు వ్రాయడంలోనే కాలం గడచిపోతున్నది. మా ఆవేదనకు వెళ్ళి బుచ్చు కొన్నంత మాత్రాన పని జరుగడం లేదు. దీనికి తప్పని సరిగా వెంటనే పూనుకొని కార్యరూపం ధరించితేనే తప్ప దీనికి పరిష్కార మార్గం ఏర్పడదు. ఇట్లా మేము అనడం, మీరు వినడం తరువాత ఎవరికివారు లేచిపోవడం, చెప్పానని నాకుతృప్తి, విన్నానని మీకుతృప్తి తప్పితే ప్రయోజనం ఏమీలేదు. కాస్తో, కూస్తో, కార్యరూపంలోకి వస్తేనే, దానివల్ల ప్రయోజనం కలుగుతోంది. కనుక ఆ విధంగా ప్రభుత్వం గుర్తిస్తుందని చెప్పి నేను శెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ కె. నాగన్న (షాద్‌నగర్) :—అధ్యక్షా ! కరువు పరిస్థితులను గురించి క్షామ పరిస్థితులను గురించి చాలా మంది మిత్రులు తెలిపినారు. ఇప్పుడు

ఆంధ్రప్రదేశ్‌లో చాలాజిల్లాలలో ఈ క్షామ పరిస్థితులు ఏర్పడినవి ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లాలో యింత వరకూ విత్తనాలు కూడ వేయలేదు. పునాస కాపు ఈ సరికే విత్తులు వేసి, మొలచి, పైర్లు కావలసిన విషయం. అటువంటిది యింత వరకూ విత్తనాలు వేయలేదు: వేసినాగాని సరైన పంట పండదేమోననే నిరాశ వుంది. నా నియోజక వర్గమైన షాద్‌నగర్‌లో ఎలాంటి నీటి వనరులు లేవు. బావుల క్రింద కొన్ని పైర్లు వేసినా, బావులకు ఎటువంటి విద్యుచ్ఛక్తి సరఫరా లేకందువల్ల పంటలు ఎండి పోతున్నాయి. వర్షములు ఒక చెలకపై బడి ఒక చెలకపై పడలేదు. ఒక గ్రామంలో సగం వర్షం పడితే మిగతా సగం గ్రామంలోనూ వర్షం పడలేదు. వేసిన పైర్లు కూడా ఎండి పోతున్నాయి. ఈ కరువు కాటకాల గురించి ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అక్కడ వుండే రైతులకు ఎటువంటి యిబ్బందులూ లేకుండా సాయం చేయాలని, ఆ ప్రాంతంలో కరువు పనులు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా! రాష్ట్ర మొత్తంగా గత సంవత్సరం కరువుతో బాధ పడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం అంతకంటే తీవ్రమైన పరిస్థితులు మన రాష్ట్రానికి దాపురించాయి. తెలంగాణా నుంచి గాని రాయలసీమ నుంచిగాని, సర్కారు జిల్లాలలో మెట్ట తాలూకాలనుంచి వచ్చిన రిపోర్టులు చూస్తే అన్నీ ఒకే విధంగా వున్నాయి. వర్షాలు పడలేదు. ఎక్కడైనా చెదురు మదురుగా పడినప్పుడు వేసిన పైర్లు కూడా ఇప్పుడు ఎండి పోతున్నాయి అనే వార్తలు సర్వత్రా వస్తూంటే చూసి ఖిన్నులుగాని వారు వుండరని నేను భావిస్తున్నాను ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే మన రాష్ట్రానికి తీవ్రమైన ప్రమాదం వస్తుందని వేరే చెప్పనక్కర లేదు. ఇప్పటికే జొన్నపైరు పోయింది. కొఱ్ఱ పైరు వేయటానికి వీలు లేకుండా పోయింది మాగాణి ప్రాంతాలలో చెరువుల క్రింద వేయవలసిన వరి మళ్ళు ఇంత వరకు వేయలేదు. కాలం దాటిపోతుంది. ఇప్పుడు వర్షాలు కురిసిన కూడా మెట్ట ప్రాంతాల్లో పంటలు పోయినట్లే భావించాలి. అంతే కాకుండా రాష్ట్రంలో పశువుల గ్రాసం చూస్తే చాలా తీవ్రమైన బాధాకరమైన విషయం. రైతు ఒక మోపెడు సజ్జచొప్ప 5, 6 రూపాయలకు కొనుక్కుంటున్నాడంటే పరిస్థితి ఊహించుకోవచ్చు, వరి గడ్డి, బండి 90 రూపాయల నుంచి 100 రూపాయల వరకు అమ్ముతున్నది. రైతు తన తిండి కంటె కూడా పశువుల గ్రాసమునకు నానా అవస్థలు పడుతున్నాడు. దీన్ని వెంటనే ఆదుకోవాలి. చాలా చోట్ల మంచినీటికి కూడా కరువుగా వుంది. ఇటువంటి పరిస్థితులలో ఏమి చేయాలి? రైతాంగానికి మొదట పశుగ్రాసం supply చేయాలి. అడవులలో కూడా వర్షాలు పడలేదు కాబట్టి అక్కడ కూడా గడ్డి లేదు. కాబట్టి సర్కారు జిల్లాలనుంచి గడ్డిని subsidy basis పైన ఇటు రాయలసీమకు ఇతర తీవ్ర పరిస్థితులు ఏర్పడ్డ ప్రాంతాలకు పశుగ్రాసం అందజేయాలి. అట్లాగే ఎక్కడైతే మంచి నీటికి తీవ్రమైన కటకట వుందో అక్కడకు miss ను తరలించాలి. అంతే కాకుండా కరువు పరిస్థితులు వచ్చినప్పుడే కొంత మంది లాభాలు గుంజుకోడానికి చూస్తారు. గ్రామ సీమల్లో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి కిలో 125 పైసల నుండి 135 పైసల వరకు వుంది అంటే ఏమనుకోవాలో అర్థం కావడం లేదు. ఆంధ్ర రాష్ట్రం ఆహార పదార్థాలకు మిగులు

రాష్ట్రమని చెప్పుకుంటూ మనమే ఇతర రాష్ట్రాలకు supply చేస్తూ మనకు కరువు వచ్చినప్పుడు కిలో 125 పైసల నుంచి 135 పైసల వరకు కొనవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయంటే కరువు ఎంత తీవ్రరూపంలో వుందో ఊహించుకోవచ్చు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి. కరువు పనులు కల్పించాలి. రాష్ట్రంలో కరువు పనులు చాలా nominal గా వున్నాయి. కరువు పనులు ఇచ్చినా గాని దానిని చూసే నాథుడు వుండడు. Contractor కు ఇస్తే అతనే కాజేస్తాడు తప్ప కూలీలకు దక్కనివ్వడు. కాబట్టి దాని ఉద్దేశ్యమే తారుమారవుతున్నది. కనుక కరువు పనులు ఇచ్చినచోట ప్రభుత్వమే department ద్వారా ఆ పనులను ప్రారంభించి నెరవేర్చాలని మనవిచేస్తున్నాను. ఇటీవల పేపరులో చూచినాను — ఒక కోటి రూపాయల కరువు పనులకు కేంద్రప్రభుత్వం మంజూరుచేసిందని. దానిని వెంటనే ఆయా జిల్లాలకు కేటాయించి పనులు ప్రారంభించాలి. కరువుపనులు ఎక్కడయితే సక్రమంగా జరగడంలేదో తెలుసుకొని ఇచ్చినమైన చర్యలు తీసుకోవాలి కొన్నిచోట్ల కరువు పనులు Contractors కు ఇస్తే ఆ Contractors పనులు చేయకుండా బిల్లులు తయారుచేసుకొనే పరిస్థితికూడా ఉన్నది. ఉదాహరణకు కర్నూలు జిల్లా, మార్కాపురం తాలూకా గజ్జలకొండ ప్రాంతంలో కరువుపనులు ఇస్తే అక్కడ రాళ్లు తీసి మళ్ళీ ఆ రాళ్ళను అక్కడే పెట్టి కరువు పనులను నెరవేర్చుకుంటున్నారంటే డబ్బు ఎలా వృథా అవుతున్నదో అర్థమవుతున్నది. అందువల్ల కరువు పనులు సక్రమంగా జరిగేట్లుగా department ద్వారా జరిగేట్లుగాచూడాలి. అంతేకాకుండా రైతు ఈరోజు దిక్కు తెలియనిస్థితిలోవున్నాడు. అతనికి వెంటనే తక్కావి రుణాలుఇవ్వాలి. తక్కావి రుణాలు ఇచ్చేటప్పుడు పెట్టే conditions రైతుకు వీలయినంత అనుకూలంగా వుండాలి. కొంతమంది రైతులు మనం పెట్టే conditions ప్రకారం రుణాలు తిరిగి ఇచ్చుకోలేని పరిస్థితులలో వుండవచ్చు. కనుక ఆ conditions ను liberalise చేయాలి. చేసి తక్కావి రుణాలు వెంటనే ఇవ్వాలి. పశుగ్రాసంకోసం. తన జీవనోపాధి కొరకు, వర్షము పడిన వెంటనే విత్తుకోవడంకోసం, తక్కావి రుణాలు రైతులకు యివ్వాలి. ఎప్పుడు కరువు వచ్చినా తాత్కాలికంగా ఉపశమనం గురించి మాట్లాడడం మినహా మనం చేసేది ఏమీ వుండడము లేదు. శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలి. కరువు తీవ్రంగా వున్న చోట statutory powers తో Board ను వేయాలి. దానికి funds వుండాలి. మనం అన్ని ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా చూసి ఏ ప్రాంతం అయితే శాశ్వతంగా కరువుతో బాధపడుతున్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకోకుండా అన్ని ప్రాంతాలను ఒక్కలాగేచూస్తే పిడుగుకు బియ్యానికి ఒకే మంత్రం పెట్టినట్లుగా వుంటుంది. అలా కాకుండా, ఏవైతే శాశ్వతంగా drought affects తో బాధపడుతున్నాయో రాష్ట్రంలో వాటికి ఒక Board నిర్మించి వాటికి నిధులను కేటాయించి, దానికి statutory powers యిచ్చి ఈ కార్యక్రమాన్ని శాశ్వతంగా అమలుజరిగేటట్లుగా చూడాలి. ఇది ఒక రాష్ట్ర ప్రభుత్వముతో అయ్యేది కాదు. కాబట్టి కేంద్ర ప్రభుత్వంపైన వొత్తిడి తీసుకురావాలి. కేంద్రం పైన పెద్ద ఎత్తున మనం వొత్తిడి తీసుకువచ్చి దేశంలో 60 per cent ప్రాంతము ఆంధ్ర రాష్ట్రంలో, ఆశ్చర్య పడతారేమో, మిగులు ప్రాంతము అయినప్పటికీ, మన రాష్ట్రములో 60 per cent కరువు ప్రాంతముగా ఉన్నది. ఇది కేంద్ర ప్రభుత్వపు

లెక్కల ప్రకారం తెలుస్తున్న విషయం అన్నమాట. అందువల్ల Board ను ఏర్పాటు చేసి దానికి నిధులు కేటాయించి దానికి తగిన అధికారాలు దఖలుపరచాలని మనవి చేస్తున్నాను. అంతేకాదు, అధ్యక్షా. మరి కాంగ్రెసు చెప్తుతూ ఉంటుంది. చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. బొంబాయిలో A. I. C. C. meeting జరిగినప్పుడు అనుకొంటాను. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు Election Board కు అత్యధిక majority తో ఎన్నికైన తరువాత కర్నూలుకు వచ్చారు. వచ్చిన తరువాత ఒక బహిరంగ సభ పెట్టారు. పెట్టినప్పుడు, మేము ఇక్కడ పెద్ద తీర్మానం చేశాము. ఏమిటంటె, famine వచ్చినప్పుడుగాని, లేక ఇతరత్రాగాని రైతులకు పంటలు పోయినట్లయితే, దానికి Crop Insurance Scheme అని పెడుతున్నారు. ఇది మేము A. I. C. C. సభలో తీసుకొన్నటువంటి విశాలమైనటువంటి అంశము, ఆ తీర్మానాన్ని అమలు జరుపుతామనిచెప్పారు. వారు వెళ్ళారు, వీరువచ్చారు. వీరి హయాములోకూడా ఆ Crop Insurance Scheme గురించి, దానికి ఏ విధంగా ఉండాలనేది కూడా ఆలోచన చేయడంలేదు. అధ్యక్షా, అడిగినప్పుడల్లా, చెప్తుతూ ఉంటారు, కేంద్రం ఆలోచన చేస్తుందని కేంద్ర ప్రభుత్వము ఆలోచన చేస్తే, మరి రాష్ట్ర ప్రభుత్వము ఆలోచన చేయడానికి వీలులేదా, ఆలోచన చేయదా! ఇదంతా, ఈ కరువు అంటే కేంద్రానికి సంబంధించింది కాదు. ఇక్కడ మనము బాధపడుతూ ఉండేది కాబట్టి మన బాధలు, మన పరిస్థితులు కేంద్రానికి చెప్పి కేంద్రంపైన పెద్ద వొత్తిడి తీసుకు వచ్చి ఈ పరిస్థితుల నుంచి మనం బయట పడాలి. అధ్యక్షా, ఈ రోజున పెద్ద పెద్ద projects ఉన్నాయి. ఈ రోజున మనం చూస్తున్నాము ఆ ప్రాజెక్టుల క్రింద మాత్రం ఈ రోజు నీరు మనకు అగుపడుతున్నది. అట్లాంటప్పుడు, రాయలసీమలో తుంగభద్ర దిగువ కాలవ అదే విధంగా పులివెందల కాల్వ వగైరాలు తీసుకొన్నట్లయితే శాశ్వతంగా బాధ పడుతూ ఉండేటటువంటి కరువు ప్రాంతానికి కొంత నీటిని ఇచ్చి మనము పంటకు వసతిని కలిగించిన వాళ్ళము అవుతాము కదా. ఆమేరకు కరువును నివారించిన వారము అవుతాము కదా. ఆదే విధంగా ఇక్కడ తెలంగాణా తీసుకొంటె పోచెంపాడు ప్రాజెక్టు ఉన్నది. దానికి నిధులు లేవు అంటారు. దానికి నిధులు కేటాయించి దానికి తీసుకొన్నట్లయితే, కొన్ని లక్షల ఎకరాలు భూమి వస్తుంది. ఇక్కడ కరువుతో బాధపడేటటువంటి ప్రాంతానికి సహాయం చేసిన వాళ్ళము అవుతాము. అదే విధంగా శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టు తీసుకొన్నట్లయితే, దానిని అమలు జరిపినట్లయితే, అక్కడ ఉండేటటువంటి కరువు ప్రాంతాన్ని ఆదుకొన్న వారము అవుతాము, ఈ విధంగా శాశ్వతంగా కరువు నివారణకు పథకాలు మీకు లేవనా, కాని డబ్బు లేదంటారు. డబ్బు లేదని చెప్పడం సులభమే, కాని దానిని ఏ విధంగానైనా సేకరించు కోవాలి. అందువల్ల తప్పనిసరిగా ఈ కరువు పరిస్థితుల నుంచి తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా బయట పడాలనేటటువంటి పట్టుదలతో మనము పథకాలను అమలు జరపాలని చెప్పినప్పుడల్లా, అధ్యక్షా, Master Plans అంటారు. ముఖ్యమంత్రిగారు చెప్తుతారు, తిరుపతి మహాసభ జరిగింది అక్కడ. 400 కోట్లని దక్షిణాది రాష్ట్రాల కంతకు అంటారు. మనకు వచ్చేసరికి 10 కోట్లు రూపాయలైన తీసికురాగలుగుతాము

అంటారు. ఆఖరికి నాలుగు పంచవర్ష ప్రణాళికలో చూస్తే కేటాయింపులు 10 లక్షలు మాత్రమే. ఈ నామకార్తము కేటాయింపులతోటి మన రాష్ట్రములో శాశ్వతంగా కరువు కాటకాలతో బాధపడేటటువంటి ప్రాంతాలను ఏ విధంగా మనము కరువు నుంచి బయట వేస్తామో అర్థం కావడంలేదు. అందువల్ల ప్రభుత్వము తాత్కాలికంగా ఉపశమనలు మాత్రము చేస్తూ ఉంటె మాత్రం ఇది పరిష్కారం కాదు. అట్లా చేసినట్లయితే కాంగ్రెసు ప్రభుత్వము ఉన్నంత కాలము కరువుకు పరిషారం లేదని ప్రజలు భావిస్తారు. కాబట్టి మీరు తీవ్రంగా ఆలోచన చేయండి. తాత్కాలికంగా కాకుండా, శాశ్వతమైనటువంటి చర్యలు తీసుకోవలెను. అలా కాకుండా ఉంటె, మనము మన రాష్ట్రానికి చాలా అన్యాయం చేసినవాళ్ళము అవుతామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎం. చిన నాగయ్య (పత్తిపాడు) : అధ్యక్షా, ఇప్పుడు మనముందు ఉన్న క్లిష్ట పరిస్థితులు ఏమిటంటె, కరువు దేవత పూర్తిగా మనరాష్ట్రములో తాండవమాడు తున్నది. పొరుగు రాష్ట్రాలైన మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాలలో, వారికి ఉన్నటువంటివి ఏవైనా పోయి మన పాలిట, మనమీద ఈ కరువుదేవత దృష్టిని కేంద్రీకరించిందని అనుకోవలసివస్తుంది. పోయిన సంవత్సరము కూడా ఈలాగె, మన ఆంధ్ర ప్రదేశ్‌లో సర్కారు జిల్లాలలో కొన్ని ప్రాంతాలలోను, రాయలసీమలోను తీరని కరువును అనుభవించి ఉన్నాము. పశువులకు మేతలేక, మనుష్యులకు తిండిగింజలు లేక అనేక కష్టనష్టాలకు గురి అవుతూ వచ్చాము. ప్రభుత్వము పశుగ్రాసము ఏదో కొంత supply చేయడము అది సరియైన రీతిగా జరగకపోవడం కూడా జరిగింది. అయితే ఇప్పుడు కూడా కొన్ని ప్రాంతాలలో, చాలా గ్రామాలకు, కొన్ని జిల్లాలలో ఎక్కువగా మంచి నీళ్లు త్రాగడానికి కూడా వసతిలేకుండా బాధపడుతున్నారు. గుంటూరు జిల్లాలో కూడా కొన్ని ఆటువంటి ప్రాంతాలు ఉన్నాయి. నాగార్జునసాగర్ గాని, Buckingham canal గాని దగ్గరగా ఉన్నప్పటికి కూడా ఇప్పటికీ పీపాలు కట్టుకొని కొన్ని గ్రామాలలో, తాలూకాలలో కూడా 5, 6 మైళ్లనుంచి బావులనుంచి నీరు తెచ్చుకొంటున్నారు. అంటె హాస్యాస్పదంగా ఉన్నది. ఈ రోజులలో మరి కరువు దేవత మనలను భ్రమించి వస్తున్నదేమో ఈ రాష్ట్రానికి అని అనుకోవలసివస్తుంది. ఇప్పుడేదో కరువుపనులకు ఆ యా జిల్లాలలో ఇంతడబ్బు అని ఖర్చు పెట్టడానికి, కూలీలకు, ఇతరత్రా కాయకష్టం చేసేవాళ్లకు పనికల్పించేదానికి అనేక రకాలైన schemes ఉన్నాయి. అయితే అది సరియైన రీతిలో నడిపించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉన్నది. ప్రభుత్వము ఇంకా అజ్మాయిషీ చేయవలసిన పరిస్థితులు ఉన్నాయనేది కూడా తమదృష్టికి తీసుకురావడం అవసరమని తీసుకొని వస్తున్నాను. ఎందుకంటె Famine Relief Fund అని ఇంత amount అని, 50 వేలు రూపాయలు ఈ జిల్లాకు ఇస్తున్నామంటె మరి అది ఏ రూపకంగా Collector ఖర్చుపెట్టాలనే విషయంలో కరువు ప్రాంతాలుగా declare చేసినటువంటి ప్రాంతాలలో ఆ ధనాన్ని ఎక్కడ ఏ పరిస్థితులలో ఏ విధంగా ఎంత ఖర్చు పెట్టవలసిన ఆవసరము ఉన్నదనే విషయంలో కనీసం ఆ ప్రాంతాలలో ఉన్న శాసనసభ్యులయొక్క సలహాలు పాటించి అది సరియైనరీతిగా ఉపయోగించేందుకు ప్రభుత్వము కలెక్టర్లకు ఆదేశాలను ఇవ్వవలసియున్నదని నా సూచన. ఇప్పుడు

ఏదో ఒక లక్ష రూపాయలు దాకా మన Central Government ఇచ్చినట్లుగా తెలుస్తున్నది. ముఖ్యంగా రాయలసీమలో పూర్వంనుంచి historical గా అనేక సంవత్సరములుగా కరువు ఏర్పడుతూ వచ్చిన ఘట్టాలు ఎక్కువగా ఉన్నాయి. అలాంటప్పుడు ఏ పరిస్థితులలో వేటికి ఎక్కువ అవకాశాలు ఇవ్వాలనేటటువంటిది ఒక ప్రాతిపదికగా ప్రభుత్వమువారు యోచన చేసుకొని ఆ విధంగా వారికి ఇవ్వడంకూడా ధర్మం. ఇంత వరకు పొలాల్లో విత్తనాలువేసే పరిస్థితి ఏర్పడలేదు. ఇప్పుడు పశుగ్రాసంకూడా దొరకకుండా చాలా క్లిష్టపరిస్థితులు ఉన్నాయి. కనుక ప్రభుత్వంవారు వెంటనే పశువులకు మేత supply చేసేదానికి చర్యతీసుకొని వెంటనే జిల్లాలకు పశుగ్రాసం కొరకు ప్రత్యేకమైన allotments చేయించి ఆ ప్రాంతాలకు అందజేస్తే ఆ పశువులయొక్క క్షుద్బాధ తీరుతుంది రైతులకు ఆ విధంగా తోడ్పడగలరని, కనుక ఈ విషయంలో ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధవహించవలెనని కూడా ఇది తమ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. అయితే ఈ పనులకు, ఇందాక సుబ్బయ్యగారు చెప్పినట్లు, ఆ డబ్బు contractors కు ఇస్తే అది సరియైన రీతిగా అందరికి అందుబాటు కావడంలేదు. అనే విషయాన్ని గుర్తుంచుకొని సరియైన పద్ధతులలో ప్రభుత్వంవారు ఆ పనులను జరిపించినట్లయితేనె అందరికి సరిగా అందుబాటు అవుతుందని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా కృతజ్ఞత తెలియపరుస్తున్నాను.

## HALF AN HOUR DISCUSSION ON QUESTION NO 2715
## regarding Banjar lands in Rebaka village.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, నిన్న Revenue Minister గారు ఈ రేబాకా అనే గ్రామంలో 250 ఎకరాలకు అక్కడ ఉన్నటువంటి భూస్వామికి Revenue Board వారు పట్టా ఇచ్చినట్లుగా నిన్న ప్రశ్నోత్తరాలలో చెప్పారు. ఇక్కడ సమస్య-ఒక చిన్న గ్రామంలో 250 ఎకరాలకు ఒకరికి పట్టా యిస్తే అది పెద్ద సమస్య ఏమిటి అని ఎవరైనా అనుకోవచ్చు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (నర్సీపట్టణం) :— అది ఎప్పుడో 30 సం॥లు లప్పుడు పట్టా యిచ్చి యుంటారు —

శ్రీ కె. గోవిందరావు :— ఇది కేవలం చుట్టాలకు బంధువులకు సంబంధించిన సమస్యగా చూడకూడదు— రాష్ట్రం మొత్తంపైన చూడవలసిన సమస్య. (interruption) అధ్యక్షా, రాజుగారు సహజంగా దీనికోసం బాధ పడుతున్నారు. వారిని తరువాత మాట్లాడమనండి. ఇది కేవలం ఒక చిన్న గ్రామానికి సంబంధించిన సమస్యగా చూడటానికి వీలు లేదు. రెవిన్యూ బోర్డు పట్టాలు యిచ్చే విధానం— Estates abolition జరిగిన తరువాత బంజర్ల విషయంలో గాని, forest lands విషయంలో గాని ఏ విధంగా పట్టాలు confirm చేస్తూ వచ్చారో, తమకు గాని తమ బంధువులకు గాని, పెద్ద అధికారము తమకు Act ప్రకారం వచ్చిన అధికారాలకు మించి, వాటిని దాటిపోయి, ఆ గీతలు చెరిపి, ఏ విధంగా assignment చేశారో చెప్పడానికి యిది తార్కాణంగా చెబుతున్నాను. రాష్ట్రంలో రెవిన్యూ బోర్డు పరిపాలన ఏ విధంగా సాగినదో, Estates abolition జరిగిన తరువాత assignment విధానం ఏ విధంగా జరిగిందో, తప్పుడు పట్టాలు ఏ విధంగా యిచ్చారో— దానిని గురించి ఉదాహరణకు మనవిచేస్తున్నాను— మంత్రిగారు కూడ చెప్పారు. అసలు రెవిన్యూ బోర్డుకు పట్టా

యిచ్చే అధికారం ఉన్నదా, లేదా ? Revisionary right ఉన్నదా, లేదా ? అధికారం లేకుండ యీ పని చేసియుంటే ఎవరు బాధ్యులో ఈ case లో fact ని చెబుతున్నాను. Malign చేయడానికి దురుద్దేశంతో చెబుతున్నది కాదు. Facts మీద ఆధారపడి చెబుతున్నాను. ఎలమంచిలి తాలూకా రేబాకా గ్రామంలో—షుమారు 250 ఎకరాలకు పట్టా యిచ్చారు—ఆ గ్రామంలో forest ను అనుకొన్న బంజర్లు—unreserved forest—చెముడు ఎస్టేటులో ఉన్న ఏరియా. Estates abolition జరగకముందు 20 సంవత్సరాలనుంచి రైతాంగం సాగు చేసుకొంటూ వచ్చారు. అడివిబీడు–unreserved forest లాంటిది. Estates abolition జరిగిన తరువాత రైతులు సాగు చేస్తున్నట్లు village record లో ఉన్నది. ఆ సందర్భంలో దానిని settlement officers సర్వే సెటిల్‌మెంట్ సందర్భంలో పొరపాటున reserve forest గా include చేశారు. తరువాత Asst. Settlement Officer—సెక్షన్ 63 క్రింద యిది ఫారెస్టు భూమా కాదా, లేక రైతుల భూమా, ఎంక్వైరీ చేశారు. ఏమి తేలినదంటే—Reserve Forest అని ఉన్నది కాబట్టి reserve forest అని డిసిషన్ యిచ్చారు. ఆ డిసిషన్ అయిన తరువాత, ఆ land కు పట్టా యివ్వబడిన కంకిపాటి చినరాజంరాజుగారు, Retd ప్లీడర్, నివాసం విశాఖపట్టణం, సెటిల్‌మెంట్ ఆఫీసరు యిచ్చిన ఆర్డరుకు డైరెక్టరు సెటిల్‌మెంట్సుకు Act ప్రకారం అప్పీల్ చేశారు—అది forest land కాదని, రైతు లేండ్ అని అప్పీల్ చేశారు. దానిపైన డైరెక్టరు సెటిల్‌మెంట్సు—అది forest land అని decide చేశారు—దానిపైన Revisionary right, Act ప్రకారం ఉన్నది. కాబట్టి Revenue Board కు వెళ్ళారు. అక్కడ ఇది రైతు లాండ్ అని, reserve కాదని చెబితే సమస్య ఉండేది కాదు. కాని వారు చెప్పింది–ఇది forest land కాదు, రైతులాండ్ ఫలానా వారికి పట్టా యిస్తున్నాము—(యిది extraneous factor) రెవిన్యూబోర్డు పట్టా యిచ్చారు. అయితే రెవిన్యూబోర్డుకు పట్టాయిచ్చే అధికారం ఉన్నదా ? Section 7 of the Estates Abolition Act says :

"The Board of Revenue shall have power.

(a) to give effect to the provisions of this Act and in particular to superintend the taking over of estates and to make due arrangements for the interim administration thereof ;

(b) to issue instructions for the guidance of the Director, District Collectors, Settlement Officers and Managers of Estates ; దానికి అభ్యంతరం లేదు.

(c) to cancel or revise any of the orders, acts or proceedings of any Settlement Officer other than those in respect of which an appeal lies to the Tribunal or of any Manager." This is most important. దేనిమీద revisionary power ఉన్నదో దానిపైన తప్పకుండ, వారి అధికారం ఉపయోగించి డెసిషన్ యివ్వవచ్చును. కాని దేనిమీద revisionary right లేదో దానిపైన వెళ్లుటకు అధికారం లేదు. Estates abolition తరువాత సెక్షన్ 11 క్రింద ఒక రైతుకు పట్టా యివ్వాలంటే ఎవరు యివ్వాలి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీ టైము అయిపోయింది.

శ్రీ వి. బి. రాజు :—వారు ఒక్కరే detailed గా చెబితే points అన్నీ చెప్పమనండి.

శ్రీ కె. గోవిందరావు : . నేను చెప్పవలసినది చెబుతాను. పట్టా ఎవరు యివ్వాలంటే settlement operation అయిన తరువాత Assistant Settlement Officer enquiry చేసి యివ్వాలి. దానిమీద అప్పీలు ట్రిబ్యునల్‌కు ఉంటుంది. Special tribunal ఉన్నది. ఫలానా ఆసామికి యివ్వడానికి వీలులేదని appeal చేయవచ్చును. Tribunal decide చేస్తుంది. అది ఒక పద్ధతి. Section 15 యింకొకటి ఉన్నది. దానిక్రింద estate land holder ఎవరైతే జమీందారు ఉన్నారో అతని స్వంత సేద్యమునకు సంబంధించిన సెక్షన్ అది. దానిమీద కూడ appeal tribunal కే ఉన్నది. Section 56 క్రింద ఇంకో petition కూడ పెట్టడానికి అవకాశం ఉన్నది. Assistant Settlement Officer పట్టా యిచ్చిన తరువాత ఎవరికైనా తగువు ఉండే మాట అయితే section 56 క్రింద ఒక పిటిషన్ పెడితే దానిమీద కూడ appeal tribunal కే. ఇటువంటి పరిస్థితులలో రెవెన్యూబోర్డుకు ఎవరికి పట్టా యివ్వాలనో చెప్పడానికి ఈ షణ్మాత్రం కూడ హక్కులేదని నేను స్పష్టంగా తెలియపరుస్తున్నాను. అందుచేత ఈ జరిగినటువంటి enquiry, సెక్షన్ 63 క్రింద forest land అవునాకాదా అని. కొబ్బరిచెట్లు ఎందుకు ఎక్కువయ్యా అంటే దూడ గడ్డికోసం అంటే ఏమి చెప్పాలి ?

శ్రీ వి. బి. రాజు : —మీరు చెప్పారు మొట్టమొదట బి. మెమో కూడ యిస్తున్నారని. అది ఏ land అని బి. మెమో యిస్తున్నారో చెపుతారా ? ఏ సర్వేనంబరు అది ?

శ్రీ కె. గోవిందరావు :—S. No. 2.

శ్రీ వి. బి. రాజు : —అది ఎన్ని ఎకరాలు ?

శ్రీ కె. గోవిందరావు ; —అది కొన్ని వందల ఎకరాలు ఉన్నది.

శ్రీ వి. బి. రాజు :—ఈ 250 ఎకరాల లోపల లేదా ?

శ్రీ కె. గోవిందరావు :—250 ఎకరాలలో ఉన్నది.

శ్రీ వి బి రాజు :—ఒక point clear చేయాలి. ఇది forest land అని assume చేస్తున్నారా లేకపోతే ryoty land అని assume చేస్తున్నారా ?

శ్రీ కె. గోవిందరావు :—ఎవరు ? నేను చెప్పేది unreserved forest, poramboke.

శ్రీ వి బి. రాజు :—ఆ బి. మెమోలు యిచ్చినది ఏవి ?

శ్రీ కె. గోవిందరావు :—మొట్టమొదట unreserved forest గా నమోదు అయి ఉన్నది. దాని తరువాత survey settlement orders వచ్చినప్పుడు reserved forest అని వ్రాశారు. అయినప్పటికీ కూడ బి. మెమోలు book చేశారు. రైతు సాగు చేసుకుంటున్నా బి. మెమోలు book చేశారు.

శ్రీ వి. బి. రాజు :—అంటే తప్పుగా book చేశారన్నమాట.

శ్రీ కె. గోవిందరావు :—తప్పు అనండి, ఏదైన అనండి. వారు సాగు చేసుకుంటున్నారు.

Sri V. B. Raju :—I want actual information ......

శ్రీ కె. గోవిందరావు :— సాగు చేసుకుంటున్న వారి పేరు అక్కడ వ్రాస్తారు. రైట్‌గా చేశారో, తప్పుగా చేశారో వారిని అడగండి. అది నాకు సంబంధం లేదు. బి. మెమో book చేశారు. Section 11 క్రింద, section 15 క్రింద, section 56 క్రింద, ఏ పద్ధతిలో చూసినప్పటికీ కూడ tribunal కు వెళ్ళాలిగాని Revenue Board దగ్గర పట్టాకోసమని మీరు ఏ రకమైన petition పెట్టడానికి వీలులేదు. ఒక వేళ పెట్టినా దానిని ఎంటర్‌టైన్ చేయడానికి వీలులేదు. ఈ పరిస్థితులలో ఏ విధంగా వీరు యిచ్చారు అనేది first point అయిపోయింది. Next point, దీనికి ఏదైన పొరపాటున చూసి చూడకుండా అనుకోకుండా. పట్టా 250 ఎకరాలకు యిచ్చారు. ఏ కారణంవల్ల జరిగింది. పోనీ ఏదో చిన్న పొరపాటు by mistake చేశారంటే నేను తప్పకుండా అంగీకరించి ఉండేవాడిని. కాని section 7 క్రింద బాధ్యత కలిగి నటువంటి, రెవెన్యూ బోర్డులో అనేక సంవత్సరాలు అనుభవం కలిగిన వ్యక్తి. దీనికి ఎవరైతే అధికారులు ఉన్నారో, ఎవరైతే దీనికి బాధ్యత వహించి ఉన్నారో వారి powers ఏమిటో వారికి తెలుసును. ఏ మాత్రం కూడ right లేనటువంటి విషయంలో Assistant Settlement Officer చేయవలసిన పని, tribunal చేయవలసిన పని, అందులో నీవు ఎందుకు వ్రేలు పెట్టావు అని అడుగుతున్నాను. రైతులకు బి. మెమోలు right గా book చేశారా, తప్పుగా book చేశారా అది వదలివేయండి. రెవెన్యూ బోర్డు పట్టా ఎందుకు యిచ్చినది. ఏ section ప్రకారము ఇచ్చినది. ఏ right వారికి ఉన్నదని అడుగుతున్నాను. బంధుత్వం వలన యిచ్చారా ? Powers ఉన్నాయని యిచ్చారా ? Powers misuse చేసి యివ్వాలనే ఉద్దేశ్యంతో deliberate గా intentional గా యిచ్చారు. అలా intentional గా యిచ్చి నట్లయితే దీనికి బాధ్యులైన ఆఫీసరులపై ప్రభుత్వం తీసుకొనే చర్య ఏమిటి ? ఏ విధంగా రెవెన్యూ బోర్డువారు యిచ్చారు. ఆ పట్టా మా అందరి ముందు పెట్టించండి. ఏ petition ప్రకారం యిచ్చారో మేము చూస్తాము. ఇవన్నీ కొంచెం జాగ్రత్తగా ఆలోచించవలసిన సమస్యలు. ఇది కేవలం పొరపాటున చేశారని కాదు. నాకు తెలిసిన సమాచారం ఏమిటంటే—రెవెన్యూ బోర్డులో చాల బాధ్యత కలిగినవారు ఇవ్వాళ అంతకంటే చాల పెద్ద అధికారంలో కూర్చున్న వారు. వారికి కావలసిన వియ్యంకుడు గదా అని వారికి పట్టా యిచ్చే మాట అయితే మన రాష్ట్ర పరిపాలన సమర్థవంతంగా సాగినట్లేనా ? ఇంకా యిలాంటివి ఎన్ని జరిగినాయో ? ఇది ఒకటి. I am only saying one thing. Many thousands of acres have been taken away like this in one form or other. I will substantiate my case later. యివ్వాళ ఈ ఒక్క case నేను చూపిస్తున్నాను. Specific గా అడుగుతూ ఉంటారు వారు. మేము ఏదైనా చెపితే specific గా లేకుంటే "Officers are very defenceless, they cannot say anything; show me a specific case." Here is a specific case. How is it that he has gone beyond his limits and powers to give patta in favour of this gentleman ? ఆఖరికి నా request ఏమంటే- మొదటి విషయం గవర్నమెంటువారు ఆ పట్టాను cancel చేయించండి. Act లో 68 section ప్రకారం ఏదైనా యిటువంటి సమస్యలు

వచ్చినప్పుడు వారికి అధికారం ఉన్నది. ఆ పట్టాను ముందు రద్దు చేయించండి. రైతులకు న్యాయమైన హక్కు యిప్పించండి. ఎవరు దీనికి బాధ్యులో తప్పనిసరిగా పూర్తిగా విచారణ చేయించండి. ఆ enquiry చేసేటప్పుడు మాలాంటి వారి దగ్గర కూడ Statement తీసుకొని ఆపైన మీ యిష్టం వచ్చిన నిర్ణయం చేయమని కోరుతూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, మేము అప్పుడప్పుడు చాల delicate position లోకి enter అవుతున్నాము. చాల సమర్థులుగా మనమంతా గౌరవించుకొని రాష్ట్రం యొక్క గౌరవంగా చెప్పుకోదగిన వ్యక్తులుగా అవుపడతారు. నిజంగా ఉన్నారు కూడ వారికి అభినందనలు. కాని కొన్ని సందర్భాలలో చాల low level పనులు చేయడం జరుగుతుంది. దానికోసం నమస్కారం చేసేటట్లా, దీని కోసం బైటపెట్టేటట్లా అంటే కడుపులోకి పెడితే కాళ్ళమీద పడ్డట్లు అవుతున్నది. పేర్లన్నీ దాచిపెట్టి అడిగితే లాభం లేదు. ఎమ్. టి. రాజుగారు రెవెన్యూ బోర్డు మెంబరుగా ఉండగా ఈ కథ జరిగింది. ఇది ఒక్కటే కాదు జరిగింది. ఇది ఒక్కటి అయితే బాధపడను. సంజీవరెడ్డిగారు యిక్కడ Chief Minister గా ఉండగా....

శ్రీ కె. గోవిందరావు :— కథ కాదు. fact.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నేను కథ అని చెప్పడం లేదు. ఒక్కొక్కసారి కథలు అయిపోతున్నాయి. ఏమి చేస్తాము. మంతెన రమణమ్మా యమ్మగారు అనే పేరుతో మట్టిపాలెంలో ఉన్న పొలం ఆక్రమణ చేస్తే అది క్రింది కోర్టులో appeal చేస్తే ఆమెకు వ్యతిరేకంగా judgment యిచ్చారు. ఆ తరువాత డిప్యూటి కలెక్టరు దగ్గరకు వెళ్ళింది. డిప్యూటి కలెక్టరు కూడ వీళ్ళు అనుకొన్నదానికి వ్యతిరేకం చేశారు. జాయింట్ కలెక్టరు దగ్గరకు వెళ్ళింది. final గా judgment వీళ్ళకు వ్యతిరేకం చేశారు. చేస్తే వెంటనే Revenue Board నుంచి అక్కడికి telegram యిచ్చి ఆ case కు సంబంధించిన record అంతా యిక్కడికి పంపించ మన్నారు. ఆ record వచ్చినది. tribunal కో, High court కో ఎక్కడికో వెళదామనే అభిప్రాయంతో నకళ్ళు అడిగారు. నకళ్ళు అడిగితే జాయింటు కలెక్టరు నా దగ్గర report లేదయ్యా అంటారు. Revenue Board ను అడిగితే మేము యివ్వము అంటారు. రామచంద్రారెడ్డిగారు మినిష్టర్‌గా ఉండగా చూపించాము. నేను ఏమి చేసేదండి అన్నారు. అయ్యా, రెవెన్యూ మినిష్టర్‌గారు ఏమి చేయకపోతే మేము ఏమి చేస్తాము అన్నాము. దీనిమీద serious చర్చ జరిగింది. చర్చ జరిగినప్పుడు సంజీవరెడ్డిగారు అన్నారు. ఆ ఒక్క point అయితే నేను తేలుస్తాను. అన్నారు. నాకు ఏ point తేల్చనక్కరలేదు. ఆ నకళ్ళు నాకు యిప్పిస్తే చాలు అని చెప్పాను. ఇది ఒక సంఘటన కాదు. విశాఖపట్టణం town లో railways అన్నీ మారి క్రొత్త క్రొత్త రైళ్లు రాబోతున్న పరిస్థితిలో అక్కడ ఒక area లో highways రాబోతున్నది. ఆ Highways రాబోతున్న ప్రాంతంలో స్థలం కొని గోపాలరావు అనే Sanitary Inspector కు power of attorney యిచ్చి ఆయనను అమ్మ మన్నారు. ఆయన అమ్మినటువంటి, నంబర్లతోసహా నేను అసెంబ్లీలో తీసుకువచ్చి questions క్రింద యిచ్చాను. ఎందుకు అమ్మినారు ? మునిసిపాలిటివాళ్ళకు కావాలని వాళ్ళకు అమ్మినారు. కారణం ఏమిటి ? ఇది Highways క్రింద తీసుకో

పోతున్నారు. Highways తీసుకోబోయేటప్పుడు compensation చాల ఎక్కువగా రావాలి. దానికోసం free గా యిచ్చినట్లు కొన్ని కేసులు ఉండాలి. అందుకు మునిసిపాలిటీకి, తక్కిన వారికి గజాల ప్రకారంగా అమ్మినారు. ఈ అమ్మిన దాని మీద power of attorney ఉన్నదా అని అడిగితే ఉన్నది. కాదనలేక పోయారు. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి ? పెద్ద ఆఫీసరులుగా ఉండి చేస్తే మాకు రెండిందాల బాధ వేస్తున్నది. వారికి నమస్కారం చేద్దామని ఉన్నది. ఈ చిన్న వాటిలో ఎందుకు యిరుక్కున్నారా అని బాధగా ఉన్నది. ఇదికూడ అట్లాంటిదే. ఇప్పుడు వారు చెప్పిన రేపాక దానిలో రెండు పాయింట్స్ ఉన్నాయి. ఒకటి, రెవెన్యూ బోర్డుకు వచ్చిన అప్పీల్‌కు మించినటువంటి grant యివ్వడానికి అధికారం ఉన్నదా ? అక్కడ వాళ్ళను అడిగింది ఏమిటి ? ఇది forest area యా, లేక land revenueలో ఉన్నదా ? వ్రాసి యిచ్చినది కాగితం మీద దొరికింది. రెండవది, 250 ఎకరాలు ఒక్కసారిగా యివ్వడానికి మన Ceiling Act ఏమైనది ' ఇవన్నీ ఏమైపోతున్నాయి వారికి అంతకన్నా తక్కిన చోట్ల ఏక్కడా లేదా ? Record లేదా ? ఎవరూ చూడడంలేదా? ceiling ఉన్నదనే పేరుతో తీసుకొన్న వాటికి డబ్బు యివ్వకుండా పొలం కూడ పాడుబెట్టి— (interruption) యిచ్చేటప్పుడైనా జ్ఞాపకం లేదా గవర్నమెంటుకు? అంతకుముందు ఉన్న భూములు ఎన్ని ఉన్నాయి? కొనుక్కోడానికి వీలు ఉన్నదా అనేది కూడ నిర్బధం ఉన్నది. Ceiling Act లో మరచిపోవద్దు అవన్నీ ఏమైపోయినాయి ? కనుక ceiling Act పోయింది. Land revenue decision చేయడానికి చేసిన Estate Land Act పోయింది. తరువాత యిప్పుడు వచ్చిన పరిస్థితి individuals కు, దగ్గరవాళ్ళకు యివ్వడం జరుగుతోంది. ఈ మాదిరిగా పెద్దవాళ్ళు nepotism చేస్తే, చిన్నవాళ్ళము ఏమి అంటాము ఎవరికి చెప్పుకుంటాము? ఇంకా ఉన్నాయి. మీకు కధకు కావాలంటే మేము చాల తీసుకువచ్చి చెప్పగలము. 50, 60 వేల వరకు ఉన్నాయి. నీళ్ళు యిచ్చేటప్పుడు కూడ ఏ కాలవకు ముందు యివ్వాలి అనేది. క్రింద జనాన్ని అంతా అంటగట్టి అఖరకు యిచ్చినటువంటిది. రేలంగి canal సంగతి ఉన్నది. మరచిపోవద్దు. 1,000 ఎకరాలు దానిక్రింద ఉన్నది ఆఫీసర్సు యీ విధంగా తమ యిష్టంవచ్చినట్లుగా యివ్వడం చాలా ప్రమాదం అవుతుంది. గవర్నమెంటు తగు హెచ్చరిక గనుక చేయకపోయినట్లయితే, గవర్నమెంటు హయ్యెస్ట్ ట్రస్ట్ గనుక, ఆ ట్రస్ట్ వేరేరకంగా ప్రవర్తించినట్లయితే ప్రజలకు దానిపై నమ్మకం పోతుంది. ఈ విధంగా చేయడం డిసీట్ క్రిందకు వస్తుంది. highest trust పై గనుక ప్రజలకు నమ్మకం పోయినట్లయితే ఏమి జరుగుతుందో తమకు తెలుసు. ఇది జాగ్రత్తగా దృష్టిలోకి తీసుకుని ఆలోచించమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, గోవిందరావుగారు వివరంగా చెప్పారు. ఈ జబ్బు జమీందారీలు వుండగానే ప్రవేశించింది. కొన్ని వందల, వేల ఎకరాలు, బినామీ ట్రాన్స్‌ఫర్స్ క్రింద, అంతకుముందు సాగులో వున్నట్లుగా దొంగ రశీదులు పుట్టించి అమ్ముకోవడం జరిగింది. దరిమిలా యీ పెద్ద పెద్ద భూ ఖండాలకు పైన పలుకుబడిగలవారు, పెత్తనం గలిగినవారు దొంగతనంగా పట్టాలు తెచ్చుకున్నారు. సర్వే సెటిల్మెంటు డిపార్టుమెంటును వేస్తే, యీ డిపార్టుమెంటు దోచుకునే డిపార్టు

మెంటుగా తయారైంది. నాలుగైదెకరాలు, సెంటూ కుంటా వుంది సాగు చేసుకుంటూ పొట్టపోసుకుంటున్నవారు తమకు పట్టాలు యివ్వమంటే, వారి గోడు వినేవాడు లేదు. ఎక్కడనో ఆ జిల్లా కాని వారికి, ఆ తాలూకా కాని వారికి, ఆ గ్రామంలో లేని వారికి 400, 500 ఎకరాలు యిచ్చేస్తూ వుంటే, యిదేమిటంటే విచారించే దిక్కు లేదు, ఇంకేమి చేయాలి? 22-1-65 న 'బిగ్ బ్లాక్స్ కెనాట్ బి గ్రాంటెడ్' అని ఒక జి. ఒ. యిచ్చి వున్నారు, అది బుట్టదాఖలు అయినట్లేనా? అని అడుగుతున్నాను. దర్శి తాలూకాలో 700 ఎకరాలున్న ఒక సర్వే నంబరులో—లోగడ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ పెట్టాలని, ప్రస్తుతం యిక్కడ డెప్యూటీ సెక్రెటరీగా వున్నవారు మాకు కలెక్టరుగా వుండగా, వారు జిల్లా రిజిస్ట్రార్, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, ఫారెస్టు ఆఫీసర్స్ తనిఖీ చేసిన దానిని, అసిస్టెంటు సెటిల్మెంట్ ఆఫీసర్‌గారు—అసిస్టెంటు సెక్రెటరీగా తరువాత బోర్డుకు ట్రాన్స్‌ఫర్ అయినారు; 28-2-68 న చార్జ్ యిస్తూ, ఆ రోజు రాత్రికి రాత్రి తెనాలి తాలూకాలోని వారికి 531 ఎకరాలు, కందుకూరు తాలూకాలోని వారికి 231 ఎకరాలూ యిచ్చేస్తూ ఉత్తర్వు వేసేశారు ఆ మహానుభావుడు. పూర్వం జమీందారులు యిచ్చే మాన్యాలు లాగా, యిప్పుడు యీ విధమైన రాజకీయ మాన్యాలు ఎక్కువయినాయి. దీనికి ఎవరికి అప్పీలు చేసుకోవాలి? విచారించే వారెవరు? గవర్నమెంటు వారే నీతి నిజాయితీ పోగొట్టుకున్నప్పుడు యింక చేసేదేమిటి? ఇది ఒక్కటే కాదు. యిటువంటివి చాలా వున్నాయి. మూడు నెలల క్రిందట నేను కలెక్టరుకు అర్జీ యిచ్చాను. వీటికి సంబంధించి ఒక సర్వరోగ నివారిణి ఆలోచించకపోతే మాత్రం లాభం లేదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు :—అధ్యక్షా, మా జిల్లాలోని కొన్ని గ్రామాల గురించి గోవిందరావుగారు చెప్పారు. నాకు తెలిసినంతవరకు వాటిగురించి కొన్ని విషయాలు మనవిజేస్తాను. నేను గత పన్నెండు సంవత్సరాలలో ఆ నియోజక వర్గంనుంచి రెండు టర్మ్స్ యం.ఎల్.ఎ గా ఎన్నికై వచ్చాను. ఆ వ్యవహారంలో కాగితాలు, ఆ పద్ధతులు ఎట్లా వున్నాయో నాకు తెలియదుగాని, ఆయన మిలిటరీ ఉద్యోగస్థుడు, చుట్టరికం చొప్పున వారికి యిచ్చేశారు అని చెప్పడం మాత్రం కేవలం అన్యాయమని మనవిజేస్తున్నాను. వారి తాతగారు, రాజం రాజాగారు. ఆ జమీందారీకి సంబంధించి, అక్కడ తోటలు కూడా వున్నాయి. దరిమిలా అబాలిషన్ ఆక్టు వచ్చిన తరువాత ఆ కాగితాలలో, ఉద్యోగులు పట్టాలు యివ్వడంలో ఏమీ మార్పులు జరిగాయో నాకు తెలియదుగాని, నేను పుట్టకపూర్వం నుంచీ కూడా అక్కడ తోటలు వున్నాయి. నాకు చిన్నతనం నుంచీ తెలుసు. నేను వేటకు కూడా వెళ్లేవాడిని. అవి రాజం రాజాగారి భూములని నాకు పూర్తిగా తెలుసునని మనవిజేస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఇందులో లా, ఫాక్ట్, ప్రొప్రైటీ అన్నీ యిమిడి వున్నవి. ముఖ్యంగా యిది అడ్మినిస్ట్రేటివ్ ఆక్టు; అడ్మినిస్ట్రేటివ్ యాక్షన్. గోవిందరావుగారు దీని చరిత్ర చెప్పారు. నిన్న కూడా నేను మనవిజేసి వున్నాను. ఈ విషయంలో సంపూర్ణమైన పరిశీలన ప్రభుత్వం చేస్తుందని చెప్పాను. మెయిన్ ఫైల్ కోసం నేను అడిగాను. అది నేను సంపూర్ణంగా పరిశీలన చేస్తాను. చర్చలో కొన్ని విషయాలు వచ్చాయి. వాటికి, నాకు తెలిసినంతవరకూ సమాధానంగా చెప్పడం మంచిది కూడా. మనం సత్యానికి దగ్గరగా రావడం అవసరం. ఎందుకంటే—

న్యాయాన్ని దృష్టిలో పెట్టుకునిగాని, దేనిపైనా చర్య తీసుకోనకూడదు. నేను ప్రభుత్వ పక్షాన ఆ హామీ యిస్తున్నాను. వ్యక్తులు ఎంత పెద్ద వారైనప్పటికి, న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని చేయడమే తప్ప ఇంకొక విధానం కాదని మనవిజేస్తున్నాను. అవసరమైతే నేను మెంబర్సును కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవడానికి సిద్ధంగా వున్నాను. In 1953, the Government have notified certain lands in Rebacca village, Yelamanchili taluk, Vizagapatnam, as reserved lands under the provisions of the Forest Act, i. e., section 26 of the Madras Forest Act. The Government have notified that those lands are forest lands. Then what happend later on was that contention was contested by some people and Mr. C. K. Appala Raju contested that view.

The only thing that is open to the aggrieved party or anybody who is affected is to go before the Assistant Settlement Officer, Anakapalli. The working plan officer, Vizagapatam, filed an application under Sec. 67 of the Estates Abolition Act before the Assistant Settlement Officer also. The Assistant Settlement Officer after due enquiry into the matter decided that all the lands under dispute except a mango tope and some other scattered bits constituted the forest. The Assistant Settlement Officer gave the verdict in that manner and all these bits of land under cultivation would be excluded from the forest area. ఆ అవార్డులో మామిడితోట వున్నదని చెప్పారు. తతిమ్మా అంతా ఫారెస్టు ఏరియా అన్నారు.

శ్రీ యస్. వేమయ్య : —ఎక్స్టెంట్ ఎంత ?

Sri V. B. Raju —I do not have the details of the area. I am giving broad details. If we give too many details, we will lose the perspective.

అసిస్టెంట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ దగ్గర అయిన తరువాత, నెక్స్ట్ స్టేజ్ ట్రిబ్యునల్‌కు వెడుతుంది. ట్రిబ్యునల్‌కు పోవాలిగాని, రెవిన్యూ బోర్డు మెంబర్ దాకా ఎందుకు వచ్చింది ? అన్నారు. సెక్షన్–63 క్రింద చర్య తీసుకున్న తరువాత, ఇతర అధికారులు చర్యతీసుకోవాలి.

The Settlement Officer and the Director of Settlement also would come into the picture then. After that the Revenue Board comes He went to file the revision before the Director. The Director of Settlement confirmed the finding of the Assistant Settlement Commissioner.

ఆయన ఏవిధంగా యిచ్చారో, దానిని డైరెక్టర్ కూడా కన్‌ఫర్మ్ చేశారు.

Then, against the orders of the Director of Settlement, the claimant filed a revision before the Board of Revenue.

The Board of Revenue asked the Assistant Settlement Officer, Anakapalli, to inspect the fields in question and submit a detailed report on the actual extent under occupation of the revision petitioner. The Assistant Settlement Officer reported that the land in question is 250 acres in extent i. e., entirely under the possession of the clai-

mant, that in an extent of about 50 acres there is mango garden, that the land is partly cultivated and partly waste and that even the uncultivated portion of the land is cultivable....He is the same person or a different person? ఇది అదే సెటిల్మెంటు ఆఫీసరో, యింకొకాయనో నాకు తెలియదు. అది నేను చూచుకోవాలి. కాని డిసిగ్నేషను ఒక్కటే.

Then the Board of Revenue basing on that, allowed the claim of the Revision petitioner. Unless I get the main file.. .. .. అసలు అపీలు వచ్చింది సెక్షను 63 క్రిందనా, లేకపోతే 11-ఎ. క్రింద పట్టా యివ్వమనా ? ముందు ఆపీలు పిటిషను దేనికోసం వచ్చింది ? under what section, and what prayer? గోవిందరావుగారు చెప్పింది చాల క్రూషియల్ పాయింటు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—సెటిల్మెంటు ఆఫీసరుయొక్క జడ్జిమెంటుకు అగ్రీ అయి పంపించారు అని....

శ్రీ వి. బి. రాజు :— సెక్షను 63 క్రింద వచ్చినప్పుడు రాయితీలాండు అని డిక్లేరు చేసినప్పుడు బోర్డుకు 11-ఎ. క్రింద Suo moto పట్టా యివ్వమని చెప్పే అధికారం వుందా అనేది చూడాలి. we have to examine whether it is a point of fact; point of law and propriety. I must answer the point of law. I have to see the petition and the exact details. As you very well know, Sir, the Government functions under law. కనుక బోర్డుకు సెక్షను 63 క్రింద ఆపీలు వచ్చినట్లయితే-నేను పిటిషను చూడాలి-వస్తే, 11-ఎ. క్రింద పట్టా యివ్వమని చెప్పడానికి బోర్డుకు అధికారం వుందా లేదా అనేది యిప్పుడు చూడవలసివుంటుంది. గవర్నమెంటు బాధ్యత ఏమంటే లెజిస్లేటివ్ అసెంబ్లీలో కేవలం అడ్మినిస్ట్రేషను, లాకు లిమిట్ అయివుండవుకదా, పాలిటిక్స్ కూడ వస్తాయి కదా, యిక్కడ చేసే ఉపన్యాసాలలో. గోవిందరావుగారు అట్లా చేయలేదు కాని తక్కిన స్నేహితులు చేయలేదని ఎక్కడ వుంది. గవర్నమెంటు ఏమి చేస్తోంది, ఎందుకు చేయలేదు. కౌన్సిల్ చేయాలి—ఇట్లా అట్లా అని, పవర్స్ లేవా అంటారు. అధ్యక్షా, మీకు తెలుసు గవర్నమెంటు ఫంక్షన్స్ అండర్ లా. సి.వి.కె రావు గారు ఇప్పుడు లేరు కాని, వారు కోపానికి వచ్చారు గవర్నమెంటు పవర్స్ లేకుండా ఎట్లా వుంటుందని.

There are no powers for the Government to review or revise the decision of the Board. I may just state that the only course open for the Government is to go in a writ jursidction to the court. That is what the administration has advised me. Let us be very clear about the law. ఎస్టేట్సు అబాలిషను ఆక్టు క్రింద గవర్నమెంటుకు రివిజనరీ పవర్సు. రెవ్యూ పవర్సు, అపీలు పవర్సుగాని లేవు. మహానందగారు, వేమయ్యగారూ చెప్పారు. గవర్నమెంటు భూమిని ఎవరో తీసుకొని పోతుంటే గవర్నమెంటు ఎట్లా కళ్లు మూసుకొని కూర్చుంటుంది అని అన్నారు.

So, if the Government is actually aggrieved here the Board as a judicial authority has functioned--the only course open for the Government is to go to the court of law. I am not giving an opinion

I am not making any conclusion. I have only analysed the actual points of fact and points of law which are very relevant to this and also the powers of the Government. I have made the position clear and as I assured yesterday I am going to get this matter thoroughly enquired and I am going to do it

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ఇటువంటి ఇన్సిడెంటు మనకు నౌబత్ పహాడ్ వ్యవహారంలో వచ్చింది. కలెక్టరు తాను తీసుకోవలసిన స్టాట్యూటరీ అధికారం తీసుకోకుండా వదిలేసేటప్పటికి ప్రాపర్టీ పోయింది. గవర్నమెంటు——అపీలు చేయవలసింది కలెక్టరు. కలెక్టరు అపీలు చేయకపోతే ఆస్థి పోయింది We lost the property. That was the verdict. The impression or the word uttered at that meeting

Sri V. B. Raju :—The Collector has gone now before the Director of Settlement in appeal.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—అందువల్ల గవర్నమెంటు అధికారాలు వున్నవారుకూడ తమ అధికారాలు సద్వినియోగం చేయనప్పుడు వచ్చిన ఇన్‌స్టెన్సెస్ చెబుతున్నాను. అయితే, దానిమీద ఏమి చేయాలన్నప్పుడు గవర్నమెంటు ఆలోచించి ఒక యాక్షను తీసుకున్నారు. మళ్ళా అ ప్రాపర్టీ గవర్నమెంటుకు ఎలా వస్తుందనే ఆలోచన చేశారు. అందుకు మేము అభినందిస్తున్నాము. కాని, అటువంటి అనాలజీ వున్నది కాబట్టి దీనికి కూడ అప్లయి చేయవలసిన అవసరం వున్నది.

Sri V. B. Raju :—As I assured, let me first get hold of all the relevant papers. Let the House give me an opportunity to examine it. (Interruption : Well you can again--) I do not know in which form I should come. The point is so simple.

An hon· Member :—When will you come ?

Sri V. B. Raju :—We a e going to be here for the next 4 years. In fact, as it was suggested, the Government can take action suo moto. But let me first of all get at the facts·

శ్రీ కె. గోవింద రావు :—ఫాక్ట్సుకు సంబంధించినంతవరకు పట్టా నంబరు 24 అని. వారి తాత ముత్తాతలకు యిచ్చినది 50 ఎకరాల భూమి వున్నది. తరువాత రెవిన్యూబోర్డుకు వచ్చిన తరువాత అసిస్టెంటు సెటిల్మెంటు ఆఫీసరు దగ్గర ఏమి జరిగిందో నాకు తెలియదు. అది 50 ఎకరాలా, 250 ఎకరాలా ? పట్టా నంబరు 212 అనిపెట్టి ఆ భూమి. యీ భూమి కలిపి యీ అడవి, వారికివున్న మాంగో టోపు 50 ఎకరాలది . యీ రెండూ కలిపి 250 ఎకరాలకు పట్టా యిచ్చారు. 63 క్రింద రివిజనరీ రైట్స్—అధికారాలు లేవు అంటున్నారు అసలు రెవిన్యూ బోర్డుకు పట్టా యివ్వడానికి అధికారం లేదు. వారి ఆఫీసరులు మిస్‌యూజ్ చేసిన పవర్సు అన్నీ కూడ........

Sri V. B· Raju ;—Again we are entering into argument.

శ్రీ కె. గోవిందరావు :—గవర్నమెంటుకు కొంత అ ధి కా ర ం వుంది.

If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government may do anything which appears to them necessary for the purpose of removing the difficulties--

అసలు వారికి మనసులో వుంటే చేయడానికి అవకాశం వున్నది. అది లేకపోతే ఆర్గుమెంటు చెప్పవచ్చు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—50 ఎకరాలతో కలిసి 250 ఎకరాలు ఫారెస్టు లాండు అని యిచ్చారా అప్పుడు ? లేకపోతే ఇదిగాకే ఫారెస్టు లాండ్ అని ఇచ్చారు.

శ్రీ కె. గోవిందరావు :—మాంగోటోపు ఒక్కటే మొదట 50 ఎకరాలకే పట్టా యిచ్చారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— సెటిల్మెంటు గాని, సర్వేగాని ఏమీ కాలేదు. వారు కొలిచి చూచారా ?

Sri V. B. Raju :—It is equally the responsibility of the Government as much as the responsibility of the hon. Members to go into the matter and satisfy.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీని ప్రకారం గవర్నమెంటు —ఎప్పుడైనా పొరపాటు జరిగితే వెళ్లవచ్చునని వుంది క్రిందటిసారి రామచంద్రారెడ్డిగారు యిక్కడ వుండగా గవర్నమెంటు కమ్యూనిక్ యిచ్చింది— గవర్నమెంటు అగ్రీవ్ అయినట్లు పిటిషను— పార్టీ పెట్టినా, పార్టీ పెట్టకపోయినా గవర్నమెంటు సుయోమోటో చేసే అధికారం వుందని అనౌన్సు చేశారు. ఆ విధంగా, లాప్స అయిన కేసులు కూడ బయటకు తేవడం జరిగింది రైతాంగానికి అన్యాయం జరిగినప్పుడు. ఇప్పుడు ఆబ్జక్టివ్‌గా చేస్తామన్నారు కనుక—యీ లీగల్ పాయింటు నేను చెప్పడానికి ఉద్దేశించాను.

శ్రీ ఎస్. వేమయ్య :—క్షుణ్ణంగా విచారిస్తాను అన్నారు. గవర్నమెంటు పవర్సు విషయంలో—మొట్టమొదట ఏయే సెక్షనుల క్రింద ఎట్లా పట్టా యిచ్చారనేది తెలియడంలేదు. 11-ఎ. క్రింద యిచ్చినట్లయితే దానికి ప్రొవిజో వున్నది. అపీలు వున్నప్పుడు గవర్నమెంటు ఇంటర్‌ఫియర్ కావచ్చును-గవర్నమెంటు ఇంటర్‌ఫియర్ కావచ్చునా లేదా అనేది ఒక యాస్పెక్ట్. రెండవది మనకు పవర్సు లేవు. నేరుగా హైకోర్టుకు పోయి writ వేసుకోవాలి. పోయినసారి ఇటువంటి difficulty వస్తే గవర్నమెంటుకు powers లేకుండా పోవడమేమిటి, అమెండుమెంటు తేవాలని ఆలోచించారు.

We can get rid of all these difficulties if the Government has got powers over the Board of Revenue instead of allowing the people to go to High Court.

Mr. Deputy Speaker :—The House now stands adjourned till 8-30 A. M tomorrow.

The House then adjourned till Half Past Eight of the clock on Thursday, the 18th July, 1968.